
23-11Pg1fB 1 GNT_23-11Pg1fB.qxd 22/Nov/25 10:51 PM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM


గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 292 పేజీలు: 12 వెల: 8.00



23-11pg2exHMNWJQEKT 2_23-11pg2exHMNWJQEKT.qxd 22/Nov/25 11:59 PM Page 1





శనివారం పుట్టపర్తిలోని సత్యసాయిబాబా మహాసమాధి వద్ద నివాళి అర్పిస్తున్న సీఎం చంద్రబాబు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

# శాంతి స్వరూపం సత్యసాయి

>>మంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు. 1969 నుంచే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాల్లి అని ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు.

**సత్యసాయి సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుంది : సీఎం చంద్రబాబు:** లవ్ ఆల్..సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి.. ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్యసాయిబాబా సిద్దాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్దాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్దాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్లుగా సత్యసాయి బాబా భక్తులు నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలం దిస్తున్నారు. ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. నేడు సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను సైతం ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయిబాబా ట్రస్టుకు ఉన్నాయి. సత్యసాయి సాయిబాబా సిద్దాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సిద్ధాంత సూత్రాలే నిజమైన విద్య

## పరిశోధనారంగాన్ని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు

### ఉపరాష్ట్రపతి సిపి. రాధాకృష్ణన్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా సిద్ధాంతాలు సూత్రాలే నిజమైన విద్య అని భారత ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ వ్యాఖ్యానించారు. సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ఉప రాష్ట్రపతి దర్శించుకున్నారు. అనంతరం శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పట్టభద్రులైన వారికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా బంగారు పతకాలు, పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారని కితాబు ఇచ్చారు. 2047 నాటికి భారత దేశం నెంబర్1 స్థానంలో ఉంటుందని,



విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తున్న ఉప రాష్ట్రపతి సి.పి.రాధకృష్ణన్

పట్టభద్రులుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వాములు కాబోతున్నారన్నారు. పరిశోధనా రంగాన్ని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు కలుగుతాయన్నారు. గత మూడు రోజుల్లో దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారని, దీనిని బట్టి బాబా ఎంతటి శక్తిమంతులనేది అర్థమవుతుందన్నారు. రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన కన్పించిందని, దీని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నానన్నారు. కలలో కూడా ఊహించనంతటి గొప్ప సమాజాన్ని రూపొందించగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే కలుగుతోందన్నారు. ఏ యూనివర్శిటీలోనూ కన్పించినంతటి క్రమ శిక్షణ, నిబద్ధత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తుందన్నారు. కాన్వొకేషన్ లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు నేల మీద కూర్చొవడం ఎక్కడా చూడలేదనీ, పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు, యంగ్ మైండ్స్ తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు తెలిపారు. ఉచితంగా ఇంత పెద్ద ఎత్తున విద్యను అందివ్వడం గొప్ప విషయమన్నారు. ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు, ఎంత మంది మంచి పౌరులుగా తీర్చిద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతోషాన్నిస్తోందన్నారు. పపంచం చెప్పేది భారత దేశం వింటుందనేది పాత మాట, భారత దేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట అన్నారు. దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనది. ఇన్నోవేషన్లకు కేంద్రంగా సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా భారత దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారన్నారు. నరేంద్ర మోడి ఓ దేశానికి వెళ్లినప్పుడు ఆ దేశ ప్రెసిడెంట్ మన దేశ ప్రధాని నరేంద్ర మోడి కాళ్లకు నమస్కారం పెట్టారని, 100కు పైగా దేశాలకు కోవిడ్ టీకాలను మన దేశం ఉచితంగా పంపిణీ చేయడమే కారణమని ఆ దేశ ప్రెసిడెంట్ చెప్పారన్నారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా నాలుగో స్థానంలో భారత దేశం నిలిచిందని, ఆధునిక విధానాలను పాటించాలని, సంప్రదాయాలను పాటించాలని, మన కోసం మనం బతకడంతో పాటు, ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం అన్నారు. డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారిందని, నో టూ డ్రగ్స్ అంటు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# పత్తి, మొక్కజొన్న, అరటి రైతులను ఆదుకోండి

>> రాయలసీమలో 40 వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డిసెంబరు మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేందుకు ఓ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. ఇక పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. మొక్క జొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. మొక్క జొన్న మద్దతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఈసారి 1.42 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 2.04లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మ కంగా కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. అది సత్ఫలితాలు ఇస్తే మొక్క జొన్న కొనుగోళ్లకు సమస్య ఎదురైనప్పుడు దానిని ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

**పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ:** పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజూ తనిఖీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో రాగల రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్ల వేగవంతం చేయాల్సిందిగా సీఎం అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్లాట్ బుకింగ్ సమస్యను పరిష్కరించిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తేమ శాతం లాంటి సీసీఐ నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సీఎం వారికి సూచించారు.

## శివమొగ్గ జైలు ఖైదీలకోసం

# అరటి గెలల్లో డ్రగ్స్, సిగరెట్ల సరఫరా

**శివమొగ్గ, నవంబరు 22:** కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ కేంద్ర కారాగారంలో అరటిగెలల సాయంతో జైలులో ఖైదీలకు మత్తు ఉత్పత్తులు, సిగరెట్లు అందచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే అనేక మార్లు వార్తలోకెక్కిన ఈ జైల్లో కొందరు ఖైదీలు కావాలనుకుంటే లిక్కర్, సిగరెట్లు, డ్రగ్స్ వంటి నిషేధిత వస్తువులు సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలుస్తోంది. శివమొగ్గ జైలులో ఖైదీల విలాసాలకు సంబంధించిన ఆనవాళ్లు ఇటీవల బయటపడిన నేపథ్యంలో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. నిత్యం తనిఖీలు చేస్తూ.. ఖైదీలపై ఓ కన్నేసి ఉంచింది. ఈ క్రమంలోనే శనివారం రోజు ఉదయం ఒక ఆటో డ్రైవర్ వచ్చి జైలు క్యాంటీన్ కోసమని గేటు బయట ఐదు అరటి గెలలు దించి వెళ్లగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చింది. దీంతో ఆ అరటి గెలలను క్షుణ్ణంగా పరిశీలించి చూడగా కాడలు తెరచి, తిరిగి అతికించినట్లుగా కనిపించింది. దీంతో సిబ్బంది వాటిని తెరిచారు. అందులో ఉన్న వాటిని చూసి షాకయ్యారు. ఎందుకంటే అరటి గెలెల్లో జాగ్రత్తగా గమ్ టేప్‌తో చుట్టిన సిగరెట్ల ప్యాకెట్లు, గంజాయి వంటి మత్తు పదార్థాలు బయటపడ్డాయి. ఈ వినూత్న స్మగ్లింగ్ పద్ధతి చూసి భద్రతా సిబ్బంది కూడా నివ్వెరపోయారు.

# ఆజాద్ సహా 37 మంది మావోయిస్టులు లొంగుబాటు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాత వార్త:** మావోయిస్టు పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటిరే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఎపిలలో పదుల సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోగా ఇదే క్రమంలో శనివారం నాడు తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఎదుట 37 మంది అజ్ఞాత మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. వీరిలో 25మంది మహిళలు వున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు మరో ముగ్గురు డివిజన్ క మిటీ సభ్యులు తొమ్మిది మంది ఎసిఎంలు ,22 మంది దళ సభ్యులు వున్నారు. వీరు తమ వద్ద వున్న ఒక ఎకె 47 తుపాకి, రెండు ఎస్ఎల్ఆర్ తుపాకులు, నాలుగు 303 తుపాకులు, ఒక జి2 తుపాకి, 346 తూటాలను ఈ సందర్భంగా అందజేశారు. లొంగిపోయిన వారిలో ము లుగు జి ల్లాకు చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్ (49), పెద్దపల్లి జిల్లా రామగుండంకు చెందిన అప్పాపి నా రాయణ అలియాస్ రమేష్ (70), ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా జి ల్లా జేగర్‌గుండాకు చెందిన ముచ్చకి సోమడా అలియాస్ ఎర్రా (ఇతను దక్షిణ బస్తర్ డివి జన్ కమి టీ నాయకుడు కూడా)లు కీలకమైన వారు. వీరిపై తలా 20 లక్షల రూపాయల రివార్డు వుంది. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీలో వున్న ఛ త్తీస్‌ఘడ్ దండకారణ్య కమిటీ నక్సల్స్ నూపో గంగా అలియాస్ నీలేష్ (25), మడవి సుక్మా, (25), కట్టం మోటూ (22), ఉయికే బిచ్చే, పూనెం ఉంగి (23), అబ్కా రైమోతి (20), కుడియం దేవే అ లియాస్ రోషిణి (21), బస్తర్ కమిటీ నక్సల్స్ సోడి సుక్కి (20), సోడి పైకి (20), సోడి హిడుమా (17), దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యులు మడవి సోనా (38). హేంలా అడుమే (35). ముచ్చకి ఊరా (22), కుడం లక్ష్మి (22 ). సోడి సోమిడి (24), పొడియం మసే (26). వద్దం రైను (25) కారం మంగలి (32), మడివి మాంకీ (21), కుంజల కమల (18) పొడియం జోగా (20) , మిడ్యం మల్లే (22) వెకో కోసి (22) ఊకె రణిత (22), సోడి మంగి (25), ఉయికే రత్న (20), వెట్టి జోగి (22), ఓయం లాలి (22), మోడియం రోని (21), కోర్సా లక్ష్మి (21), కులుము ఉంగి (20), హెమ్లా భీమీ (20), మడివి కోసా (27), నుపో మక్కీ (24)లు వున్నారు. లొంగిపోయిన వారిలో 20 లక్షల రూపాయల రివార్డు వున్న ముగ్గురికి చెక్కులను అందించగా మిగతా వారికి తక్షణ సహాయం కింద తలా 25 వేల రూపాయల నగదును అందించారు. లొంగిపోయిన నక్సలైట్లకు రూ. 1.41 కోట్ల నగదును త్వరలో అందజేస్తామని డిజిపి తెలిపారు.మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎపిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన దానికి తమకు ఎలాంటి సంబంధం లేదని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. హిడ్మా తమ వద్దకు లొంగిపోయేందుకు రాలేదని, ఈ విషయంలో వస్తున్న వార్తలు నిజం కావని ఆయన తెలిపారు.

# డిసెంబరు చివరికి గుంతలులేని రోడ్లు

## పనులు చేపట్టని కాంట్రాక్టర్లపై చర్యలు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో రహదారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో రాబోయే డిసెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో రహదారులన్నింటిని గుంతల రహితంగా తీర్చిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. శనివారం ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టీ కృష్ణబాబు, ఆర్ బీ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పనుల స్థితిగతులపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి మరమ్మత్తుల పనుల తీరుపై ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రి, ప్రత్యేక ముఖ్య కార్య దర్శిలను సీఎం ఆదేశించారు.. అదే సమయంలో ఇప్పటికీ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అదే సమయంలో రహదారులు మరమ్మతు పనుల నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడవద్దని, అత్యుత్తమంగా ఉండేలా చూడాలన్నారు. రహదారుల అభివృద్ధిలో అత్యున్నత సాంకేతిక విధానాలను, వినూత్న మెటీరియల్ ను ఉపయోగించే విధానాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గత ఏడాది గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మిషన్ పాత్ హోల్ ఫ్రీ లో భాగంగా రూ. 861 నిధులతో రాష్ట్రంలో రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దడం జరిగింది. అయితే గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కనీసం రెన్యువల్ కూడా చేపట్టకపోవడం, రహదారులు పూర్తిగా నిరక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల రహదారులు మరింత అధ్వాన్నంగా మారాయి. అయినప్పటికీ ఈ ఏడాది రహదారుల నిర్వహణ మరియు ఇంప్రూవ్మెంట్ కోసం రూ. 2500 కోట్లతో పనులు చేపట్టేందుకు ఇప్పటికే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా రూ. 400 కోట్లు నాబార్డ్ నిధులతో 1250 కి.మీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం 191 పనులు మంజూరు చేయడం జరిగింది. ఈ పనులన్నీ ఇప్పటికే టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించడం జరిగింది. ఇవి కాకుండా రూ. 600 కోట్లు మూలధన వ్యయం కింద 227 పనులు మంజూరు చేయడం జరిగింది. వీటితో పాటు 1450 కిలోమీటర్ల మేర రహదారులు అభివృద్ధి చేయడానికి గుత్తేదారులను గుర్తించి పనులు అప్పగించడం జరిగింది. ఇవి కాక మరో 2,104 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి కోసం 274 పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఇందుకోసం రూ. 1000 కోట్లతో ఆయా పనులకు టెండర్లు పిలవడం జరిగింది. డిసెంబర్ నెల మొదటి వారంలో ఈ పనులన్నింటినీ గుత్తేదారులు గుర్తించి పనులు మొదలు పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఇవి కాకుండా వివిధ కారణాలతో గుత్తేదారులకు అప్పగించి రద్దయిన రూ. 277కోట్లతో 607 కి.మీ రహదారుల నిర్వహణ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. రాబోయే 2 - 3 రోజుల్లో ఈ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడంతో పాటు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుంది. ఇవి కాకుండా మరో రూ. 233 కోట్ల రూపాయలతో రహదారులు అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇందుకు ఇప్పటికే ఆర్థిక శాఖ నుంచి అను మతులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం ఒక్క ఏడాది వ్యవధిలో రూ. 2500 కోట్లతో 5471 కిలోమీటర్ల రహదారులు అభివృద్ధికి పరిపాలన అనుమతులు ఇచ్చిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతోంది.ఇవి కాకుండా 9101 కిలోమీటర్లు అత్యవసర మరమ్మత్తుల కోసం రూ. 500 కోట్లతో ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుంది.. మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న దాదాపు 4794 కిలోమీటర్లు రహదారులను మరమ్మత్తు చేయడం కోసం ఈ నిధులను ఉపయోగించడం జరుగుతుంది. గుత్తేదారుల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆర్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశాలు ఇప్పటికే పలుమార్లు నిర్వహించడం జరిగింది. ఆర్ బీ శాఖ ఉన్నతాధికారులతో ఇటీవల పుట్ట పర్తి, విశాఖపట్నంలోనూ, ఎప్పటికప్పుడూ విజయవాడలోనూ మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమావేశాలు నిర్వహించడం పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతుంది. ఇప్పటికే ప్రారంభించిన పనులన్నీ డిసెంబర్ నెలాఖరు

# ఎపి బ్రాండ్‌ను నిలబెడతాం

## 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 22,పభాతవార్త ప్రతినిధి:** కొత్త లేబర్ కోడ్ స్ భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. వీటితో ఉదో ్యగుల భద్రత మరింత బలోపేతమవుతుందని,వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం,హక్కులు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపం లోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణలను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోడీకి అభినందలు తెలిపారు.అమరావతి నిర్మాణం కూడా వేగంగా చేపడుతున్నాంప్రతీ ఇంటిలో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలిఏపీ ఇక ఏఐగా మారాలి. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ వల్ల ఇతర దేశాలకు సేవలు అందుతాయి.2027 డిసెంబర్ కు పోలవరం ప్రాజెక్టుకు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.పీ4 అనుసంధానం ద్వారా పేదలకు చేయూత ఇచ్చి జీవన ప్రమాణాలను పెంచుతాం. 2047 నాటికి భారత్ ప్రపంచలో నెంబర్ వన్ గా మారుతుంది. అందులో స్వర్ణాంధ్ర కూడా అగ్రస్థానంలో ఉంటుంది. తద్వారా ప్రజల ఆర్థిక పరిస్థితి కూడా గణనీయంగా పెరుగుతుంది. ఏపీకి కావాల్సింది సుస్థిరమైన పాలనే అన్నారు.గడిచిన అయిదేళ్లలో మనం ఇటువంటి పండగలు జరుపుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. సూపర్ జీఎస్టీ పండుగ చాలా చక్కగా వ్యాపారస్తులు జరుపుకుంటున్నారు. ఒకప్పుడు నాలుగు వస్తువులు కొంటే ఇప్పుడు అదనంగా మరో నాలుగు కొంటున్నారు. దసరా అంటే ఒకప్పుడు కలకత్తా గుర్తు వచ్చేది. కానీ ఇప్పుడు విజయవాడ గుర్తొచ్చే విధంగా ఫెస్టివల్ నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పుడు పాజిటివ్ వైబ్రేషన్ వస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. వెంటిలేటర్ పై ఆర్థిక వ్యవస్థకు ప్రాణం పోసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. అమరావతి పనులు గాడిలో పడ్డాయి. ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఇస్తున్నాం. సూపర్ జీఎస్టీ ద్వారా సూపర్ సేవింగ్ జరిగాయి. ప్రతి ఒక్క కుటుంబానికీ మేలు జరిగే విధంగా జీఎస్టీ రిఫార్మ్స్ వచ్చాయి అని చెప్పారు.రాష్ట్రంలో మళ్ళీ వైకుంఠపాళి వద్దు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్రం ప్రాణం పోసింది.16 నెలల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టాం. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఉద్యోగులకు కూడా ఆర్థిక ప్రయోజనాలు కల్పించామన్నారు.ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించామన్నారు. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచి, ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నామని వెల్లడించారు. ఉచిత ఇసుకు విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టి, ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించామన్నారు. సైనిక శక్తిలోనూ మనమేంటో ఆపరేషన్ సింధూర్‌తో నిరూపించామన్నారు. శత్రుదేశాలు తూటాలు పేల్చితే మిస్సైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జై కొడదామని పిలుపునిచ్చారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించిందన్నారు. 2028 నాటికి జల జీవన్ మిషన్ కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించామని తెలిపారు.

## వారం - వర్జ్యం

23-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ రా.7.23
మూల రా.7.26.అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.6.00-7.46
దు.ము.3.59-సా.4.44
ఉ.9.00-9.45
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వివాహాది శుభకార్యా యత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని పనులు చక్కదిద్దుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధికమిస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**సింహం:** పారిశ్రామిక రాజకీయ రంగాల వారికి కొంత అనుకూలంగా ఉంటుంది. ఋణాలు తీరుస్తారు. వస్త్రలాభం ఉంది.

**కన్య :** స్తంభించిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడానికి మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**తుల :** ఆర్థిక విషయాలలో తన పర భేదం ఉండదన్న విషయాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు.పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** సహోదరీ వర్గానికి సహాయ సహకారాలను అందిస్తారు. అయితే మాట తీరు వలన స్వల్పమైన సమస్యలు ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** దీర్ఘాలోచనలు కొనసాగుతాయి. సంతాన విషయాలపైన ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తారు. వాహన సౌలభ్యం కలదు.

**మకరం:** కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు. ధనాన్ని కన్నా ఆత్మ గౌరవానికి ప్రాముఖ్యత నిస్తారు.

**కుంభం:** మీ ముందు ఒక మాట, మీ వెనుక ఒక మాట చెబుతూ వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా మెలగవలసి వస్తుంది.

**మీనం:** ఋణ యత్నాలు ఫలిస్తాయి. తాత్కాలికంగా చేసే నూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డ్రగ్స్, ఉగ్రలింక్‌లు ఛేదించాలి

## జోహాన్స్‌బర్గ్ సదస్సులోన ప్రధాని మోడీ కీలక ప్రసంగం

**జోహాన్స్‌బర్గ్, నవంబరు 22:** దక్షిణాఫ్రికాలోజరుగుతున్న జి20 దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోడీ నాలుగుప్రధాన కార్యాచరణలను ప్రతిపాదించారు. ఈ నాలుగు కీలక కార్యాచరణల్లో గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జి రిపాజిటరీ, ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనీషియేటివ్, గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటుచేయడంతోపాటు అంతర్జాతీయంగాను జి20 దేశాలమధ్య డ్రగ్స్, ఉగ్రవాదుల లింకులను ఛేదించి ధ్వంసంచేయాలని పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధికి ఎంతో ఆటంకం అడ్డంకి గా మారిన ఈ సంబంధాలను ఆదిలోనే తుంచివేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ నాలుగు కార్యాచరణలతో అన్నిరంగాల్లో సమిష్టి వృద్ధిని సాధించగలుగుతామని అన్నారు. జి20 తొలిరోజు సదస్సు సమ్మిళిత, సుస్థిర అభివృద్ధిపై జరిగింది. భావితరాల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ సాంప్రదాయ విజ్ఞాన రిపాజిటరీవల్ల ఎంతో మేలుచేస్తుందని, సుస్థిర జీవనశైలి అలవడుతుందని, విజ్ఞాన సముపార్జనకు దోహదంచేస్తుందని అన్నారు.

ఇలాంటి సాంప్రదాయ విజ్ఞానం పరంగా భారత్‌కు ఎంతో చరిత్ర ఉందని వీటిని వ్యాప్తిలోకి తీసుకురావడంద్వారా మంచి ఆరోగ్యం, ఉత్తమజీవనశైలికి అలవరిచినట్లవుతుందని అన్నారు. జి20 దేశాల సదస్సుకు హాజరైన మోడీ తొలిరోజు ప్రసంగంలో మాట్లాడుతూ ఆఫ్రికా ఖండం అభివృద్ధి ప్రపంచ ప్రగతికి కీలకమవుతుందని, ఈ ఆఫ్రికా ఖండంపట్ల భారత్ నిరంతరం సంఘీభావంతోనే నడిచిందని చెప్పారు. ఆఫ్రికా నైపుణ్యాల కార్యాచరణతో శిక్షకులకు మరింత శిక్షణ ఇచ్చే వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. దీనివల్ల మిలియన్లకొద్దీ సర్టిఫైడ్ శిక్షకులు తయారవుతారని, ఆఫ్రికాలో వచ్చే దశాబ్దంలోనే పదిలక్షలమంది శిక్షకులను రూపొందించగలమని అన్నారు.

వీరంతా మళ్లీ యువతకు శిక్షణ ఇస్తారని, ఇలా రెట్టింపుస్థాయికి చేరుతూ ఖండం మొత్తం ఉద్యోగార్హత నైపుణ్యాలను కలిగిఉండే యువతను తీర్చిదిద్దుతుందన్నారు. స్థానిక సామర్థ్యం పెంచడంతోపాటు ఆఫ్రికా సుదీర్ఘ అభివృద్ధిని కూడా మరింత శక్తివంతంచేస్తుందని అన్నారు. అలాగే జి20 గ్లోబల్ హెల్త్‌కేర్ స్పందన బృందాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. అత్యవసర వైద్యసమయాల్లో ఈ గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్‌టీమ్ సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.

సాహులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

epaper.vaartha.com WWW.VAARTHA.COM

fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 292 పేజీలు: 12 వెల: 8.00



కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం




శనివారం పుట్టపర్తిలోని సత్యసాయిబాబా మహాసమాధి వద్ద అంజలి ఘటిస్తున్న రాష్ట్రపతి ముర్ము

### లోక కల్యాణానికే ఆయన ఆవిర్భవించారు..

### బాబా శతజయంతి ఉత్సవాలలో రాష్ట్రపతి ముర్ము

### మహాసమాధిని దర్శించి నివాళులర్పించిన రాష్ట్రపతి

### సత్యసాయి సిద్ధాంతాలకు భక్తులు బ్రాండ్ అంబాసిడర్లు కావాలి: సిఎం చంద్రబాబు

# శాంతి స్వరూపం సత్యసాయి

**పుట్టపర్తి, నవంబరు 22 ప్రభాతవార్త:** సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమ వంటిని పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారని, లోక కళ్యాణం కోసం బాబా పనిచేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని తెలిపారు. పుట్టపర్తిలో జరుగుతోన్న సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు ఆమె హాజరయ్యారు. అంతకు ముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా మహాద్భాగ్యం. మానవ సేవే మాధవసేవ అని బాబాభావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్యసాయిబాబా అగ్రభాగాన ఉన్నారు. చాలా >>2



జోహాన్స్‌బర్గ్ సదస్సులో మాట్లాడుతున్న పిఎం మోడీ

### డ్రగ్స్, ఉగ్రలింక్‌లు

# ఛేదించాలి

2లో

### జి-20 దేశాలు మరింత సమన్వయంతో సాగాలి

### పత్తి, మొక్కజొన్న, అరటి

# రైతులను ఆదుకోండి

### కేంద్రానికి సిఎం చంద్రబాబు లేఖ

**సత్యసాయి జిల్లా,(పుట్టపర్తి), నవంబరు 22 ప్రభాతవార్త:** రాయలసీమలో పండిన అరటిని ముంబై లాంటి మార్కెట్ లకు తరలించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ముంబై, కలకత్తా లాంటి ప్రాంతాలకు తరలించి అక్కడి మార్కెట్లలో విక్రయించాలని సూచించారు. అరటి ధరలు, పత్తి,మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతీ రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర లాంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం >>2








# పరీక్షల భయంతోనే విద్యార్థుల ఆత్మహత్యలు

నాగమణీంద్ర పల్లాపు

మరికొద్ది రోజుల్లో పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పోటీ పరీక్షలతోపాటు, వార్షిక పరీక్షలు మొదలు కానున్నాయి. పరీక్షలంటేనే ఇటు విద్యార్థులతోపాటు.. అటు తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ పెరుగుతుంది. వార్షిక పరీక్షల కంటే పోటీ పరీక్షలైతే ఇదే మరీ ఎక్కువగా ఉంటుంది. పరీక్షల భయంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ప్రతి ఏడాది చూస్తూనే ఉంటాము. విద్యార్థుల ఆత్మహత్యలకు పరీక్షల భయం ఒక్కటే కాకుండా.. ఇంకా అనేక కారణాలు ఉంటున్నాయి. స్కూల్‌లో ఉపాధ్యాయులు అవమానించారని. తోటి విద్యార్థులు ఎగతాళి చేశారని, తక్కువ మార్కులు వచ్చాయని ఇలా ఇతర కారణాలు కూడా ఉంటున్నాయి. మరికొన్ని సంఘటనల్లో అయితే కార్పొరేట్ కాలేజీల్లో చేరిన విద్యార్థులు అక్కడి వాతావరణానికి తట్టుకోలేక, చదువుపై ఒత్తిడిని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో తీవ్ర వేధింపుల మూలంగా తనువు చాలిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. సాధారణంగా విద్యార్థులు వార్షిక పరీక్షలంటే భయపడతారు. ఆ పరీక్షల్లో ఫెయిల్ అవుతామోమోనని భయంతో కొందరు విద్యార్థులు పరీక్షలకి ముందే చనిపోతుంటే.. మరికొందరు పరీక్షలు రాసిన తరువాత మంచి మార్కులు రావని, పరీక్షల్లో ఫెయిల్ అవుతామనే భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వార్షిక పరీక్షల భయం కాకుండా పోటీ పరీక్షల భయం మూలంగా మరికొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మెడిసిన్‌లో సీట్ల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షల్లో తాము మంచి మార్కులు సాధించలేమని ముందుగానే ఊహించుకుని పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భాల్లోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటీల్లో ఇంజనీరింగ్ సీట్ల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామన(జేఈఈ)లో ర్యాంక్ సాధించలేమని భావించే విద్యార్థులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు విద్యార్థులు హాస్టల్స్‌లో ఉంటూ ఆ భోజనాన్ని తినలేక, హాస్టల్స్‌లో ఉండలేక తల్లిదండ్రులకు చెప్పినా ఫలితం ఉండదని భావించి చనిపోతున్నారు. ఇలా కర్ణుడి చావుకి సవాలక్ష కారణాల మాదిరిగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి పలు కారణాలు ఉంటున్నాయి. విద్యార్థులు ఆత్మహత్యలకు ప్రధానంగా కారణాలు రెండు. మొదటిది వార్షిక పరీక్షల్లో ఫెయిల్ కావడమైతే రెండోది పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులను సాధించేమనే భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ రెండుకారణాలతో మరణిస్తున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇది ఏఒక్క రాష్ట్రంలోనూ జరగడం లేదు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా జరుగుతోంది. విద్యార్థుల ఆత్మహత్యలు పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లోనూ జరుగుతోంది. ఏడాదంతా చదివి ఎగ్జామ్స్ రాసే పిల్లలకు ఎంత టెన్షన్ ఉంటుందో దానికి పదింతలు పేరెంట్స్ టెన్షన్ పడతారు. పిల్లలకు ఎగ్జామ్‌లో మార్కుల రాకపోతే పేరెంట్స్ తిడతారనే భయం, ఫెయిల్ అయితే కొడతారనే భయంతో ఒత్తిడికి గురై విద్యార్థులు సూసైడ్‌కి పాల్పడుతున్నారు. చదువులో ఫెయిల్ అయినందుకు స్టూడెంట్ సూసైడ్ చేసుకుంటున్నారనుకుంటే అందుకు కారణం. ఇంట్లో అమ్మానాన్న ఏమంటారోసొసైటీ ఎలా చూస్తుందో అనే భావనతోనే సగానికి పైగా స్టూడెంట్స్ చనిపోతున్నారు. పిల్లాడు లేదా పిల్ల చనిపోయిన తర్వాత మేము ఏమంటాము బతికుంటే ఇంకేదైనా పని చేసుకునేవాడివి అని ఏడుస్తారు కానీ ఉన్నప్పుడు మేమున్నామనే భరోసా ఇచ్చే తల్లిదండ్రులు చాలా తక్కువ మంది ఉంటారు. చదువు కాకుండా వారికి దేనిమీద ఇంట్రస్ట్ ఉందో తెలుసుకుని అటువైపుగా వారు రాణించేలా చూసుకోవాలి. అలాచేస్తే విద్యార్థుల ఆత్మహత్యలు చాలావరకు తగ్గే అవకాశం ఉంటుంది. మంచి మార్కులు తీసుకుచ్చి స్టేట్ లెవెల్‌లో టాప్ టెన్‌లో నిలవాలని విద్యార్థులపై తల్లిదండ్రుల ఒత్తిడి ఓ వైపు కాలేజీకి మంచి పేరు తీసుకుచ్చి మార్కెటింగ్ చేసుకోవాలన్న తపనతో కాలేజీ యాజమాన్యం ఒత్తిడి మరోవైపు వెరసి విద్యార్థుల ప్రాణాలకే ప్రమాదంగా మారుతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు టెన్త్, ఇంటర్‌లో ఫెయిలైన సందర్భాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇంటర్ ఫలితాలు వచ్చినపుడు, ఎస్ఎస్‌సి ఫలితాలు వచ్చినప్పటి నుంచి రెండు,మూడు రోజులవరకు విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు జరుగుతున్నాయి. విద్యార్థులు పరీక్షలను బాగా రాశామని భావించినప్పటికీ ఒక్కో సందర్భంలో వారు ఫెయిలైతే దానిని తట్టుకోలేక చనిపోతున్నారు. పరీక్షల ఫలితాలు వెలువడే దానికంటే ముందుగానే విద్యార్థులు తాము పరీక్షల్లో ఫెయిలవుతామనే భయంతో కూడా కొందరు విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారు. అయితే ఈమధ్య కాలంలో ఇలాంటి భయంతో ఆత్మహత్యలకు పాల్పడి వారు పరీక్షల్లో మంచి మార్కులను తెచ్చుకున్న సంఘటనలుకూడా జరిగాయి. ఇలా టెన్త్,ఇంటర్‌పరీక్షల భయంతో చనిపోతున్న వారి సంఖ్య పదుల సంఖ్యలో ఉంటుంది. ఇది కాకుండా నీట్, జేఈఈ, సీఏ వంటి పోటీ పరీక్షల్లో తాము మంచి ర్యాంకులను సాధించలేమని భయంతో ఒత్తిడికి గురై చనిపోతున్న వారి సంఖ్య గత నాలుగైదేళ్లుగా పెరుగుతూ వస్తోంది. ప్రధానంగా నీట్‌లో ర్యాంక్‌రాదనే భయంతో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. గత మూడు, నాలుగేళ్లుగా ఏడాదిలో కనీసం 20కి తగ్గకుండా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నీట్‌కి కోచింగ్ ఇస్తున్న కోటా నగరంలోనే ఎక్కువమంది విద్యార్థులు చనిపోతున్నారు. 2023లో 22 మంది చనిపోగా, 2024లో 25 మంది చనిపోయారు. ఈ ఏడాది కూడా ఇప్పటికే సుమారు 18 మంది చనిపోయినట్టు పోలీసుల లెక్కలు చెబుతున్నాయి. నీట్‌కి కోచింగ్ ఇస్తున్న సంస్థలు రాజస్థాన్‌లోని కోటాలోఎక్కువగా ఉండటం ఇందుకు కారణం. గత మూడు, నాలుగేళ్లుగా కోటాలో జరుగుతున్న ఆత్మహత్యలను సీరియస్‌గా తీసుకున్న అక్కడి రాష్ట్ర ప్రభుత్వం స్టూడెంట్స్ సూసైడ్‌ల నివారణకు మార్గాలను అన్వేషిస్తూ ఆత్మహత్యల నివారణకు తగిన మార్గాలను చెప్పాలని విద్యారంగ నిపుణులకి సూచించడమే కాకుండా కోటింగ్ సెంటర్లకి సీరియస్‌గా వార్నింగ్ కూడా ఇచ్చింది. ఇవేకాకుండా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులుఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారిలో ఎక్కువశాతం అప్పటివరకు అంటే 10వ తరగతి వరకు తల్లిదండ్రుల దగ్గర ఉండి చదువుకున్న విద్యార్థులు ఒక్కసారిగా హాస్టల్‌లో ఉండిచదువుకోవల్సి రావడం అదీ కూడా 24 గంటలకు ఒకటే చదువు, చదువు అని ఒత్తిడి చేయడంతో మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఈ మధ్యకాలంలో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లోఉండి చదువుతూ ఆత్మహత్యలకు పాల్పడుతూవిద్యార్థులు సూసైడ్ నోట్లను రాస్తున్నారు. వాటిలో ప్రధానంగా ఒత్తిడిని తట్టుకోలేక తమకు ఇష్టంలేకున్నా హాస్టల్‌చేర్పించడంతోపాటు.. తాము వేరేకోర్సులో చేరాలనుకుంటే బలవంతంగా తల్లిదండ్రులు తమకు నచ్చిన కోర్సులో చేర్పించడంతో ఇదే విషయాన్ని సూసైడ్‌లో నోట్‌లో రాస్తూ తమ్ముడు, చెల్లి విషయంలో ఇటువంటి నిర్ణయం తీసుకోవద్దని చెబుతూ ఆత్మహత్య చేసుకున్న ఘటనలు జరుగుతున్నాయి.ఉన్నత విద్యాసంస్థలైన ఐఐటీలు, యూనివర్సిటీల్లోనూ కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారు సైతం ఒత్తిడిని తట్టుకోలేక చనిపోతున్నట్టు లేఖలు రాసిన మరణిస్తున్నారు. •



ఇక సాధారణంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థుల్లోనూ కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. హాస్టల్స్‌లో తోటి విద్యార్థుల వేధింపులతోపాటు, ఉద్యోగుల వేధింపుల కారణం కూడా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో లైంగిక వేధింపుల మూలంగా కూడా విద్యార్థిని, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.సాధారణంగా హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో చదివే విద్యార్థులే కాకుండా .. ఇంటర్, డిగ్రీ,యూనివర్సిటీ, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో చేరిన వారు కూడా ఆర్థిక వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో కాలేజీలు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్, మెడిసిన్‌లో ఫీజులుఎక్కువగా ఉన్నచోట ఫీజులను సరైన సమయానికి చెల్లించకపోతే.. యాజమాన్యాల వేధింపుల మూలంగా ఆత్మహత్యలు చేసుకుం



టున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. ఏమైనా విద్యార్థులు ఆత్మహత్యలకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు, యాజమాన్యాలు, పాఠాలు బోధించే టీచర్లు, లెక్చరర్లు కూడా కారణంగా ఉంటున్నారు. మొత్తంగా విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, లెక్చరర్ల తీరులో మార్పురావల్సి ఉంది. విద్యార్థులు ఫెయిలైనప్పటికీ వారిని మందలించకుండా తదుపరి ఏమిచేయాలో ఆలోచించేలా తల్లిదండ్రులు వ్యవహరించడంతోపాటు విద్యార్థులపై వేధింపులు లేకుండా పాఠాలుబోధించే టీచర్లు, లెక్చరర్లు,తోటి విద్యార్థులు వ్యవహరించాల్సిన అవసరం ఉంటుందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సుఖాంతమేనా!

కర్ణాటక

ఎ.వి.వి ప్రసాద్

నిప్పు లేనిదే పొగ రాదంటారు. అది నిజమే. కానీ వ్యాపించిన దట్టమైన పొగ వెనుక ఎలాంటి నిప్పు లేదంటున్నారుముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్. అయితే అంత దట్టమైన పొగ వారం రోజులుగా వ్యాపించినా,దానివెనుక ఎలాంటి నిప్పులేదనడం విడ్డూరమే. రెండున్నరేళ్ల క్రితం భారీ మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆ ఇద్దరు అధినాయకుల మధ్య గట్టి పోటీయే తలెత్తింది. ఏదో మొత్తానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతోందని అభిమానులు సంతోషిస్తుంటే,ఈ బెడద ఏమిటని పార్టీఅధిష్ఠానం తలపట్టుకొంది.కర్ణాటకలో కాంగ్రెస్ కనుమరుగవుతున్న దశలో తిరిగి పార్టీలో జవసత్వాలు నింపింది తానేననీ, పార్టీ తిరిగి అధికారంలోకి రావడంలో తనవంతు సింహభాగమనీ సింహంలా గర్జించారు డికె. ఆయన అప్పటికే పిసిసి చీఫ్‌గా ఉన్నారు. అధిష్ఠానం ఏదోవిధంగా నచ్చజెప్పి, చివరికి సిద్ధరామయ్యకే సింహాసనం అప్పగించింది. ముఖ్యమంత్రిగా ఆయనకు గల గత అనుభవం,సామాజిక కారణాలు అందుకు కొంత పనిచేశాయి. రెండున్నరేళ్ల సిద్ధరామయ్యకు,తర్వాత రెండున్నరేళ్ల డికెకు అధికార పంపిణీ జరిగేట్లుగా అధిష్ఠానం నచ్చజెప్పిందనీ,అందుకే అప్పటికిసమస్య పరిష్కారమైందనీ ప్రచారం జరిగింది. అటువంటి 'పంపకం' రాజకీయాలలో కొత్త కాదు కనుక, 'కాబోలు' అనే అంతా అనుకొన్నారు. ఈలోగా రెండున్నరేళ్ల గిర్రున తిరిగాయి. అప్పటి 'ఒప్పందం' ప్రకారం ఇప్పుడు డికె వంతు వచ్చిందనే అంతా భావించారు. ఆయన కూడా అందుకు తగినట్లుగానే రెండు మూడు వారాలుగా కొన్ని ప్రకటనలు చేస్తూ వచ్చారు.'అయిదేళ్ల నేనే ముఖ్యమంత్రిని' అంటూ సిద్ధరామయ్య గంభీరంగానే చెబుతున్నా మధ్యమధ్యలో డికె ' భగవంతుడు ఏమనుకొంటున్నాడో, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకొంటుందో 'అంటూ సొంత రాగం వినిపిస్తుండడంతో ఆయన అభిమానులంతా ఖుషీ అయిపోయారు. 'మా డికె నే ఇక సిఎం 'అంటూ అభిమానులు తయారు చేసిన హోర్డింగులు కూడా ఇటీవల బెంగళూరులో దర్శనమిస్తుండడంతో తెరవెనుక జరుగుతున్న కథ ఏమిటో అందరికీ అర్థమైపోయింది. ముఖ్యంగా గత వారం రోజులుగా ఇటు బెంగళూరు, అటుఢిల్లీలో కూడా ఇద్దరు నాయకుల అనుచరులు చేసిన హడావుడి చూసి ఏదో జరగబోతోందనే అంతా భావించారు. నవంబరు 20తేదీతో రెండున్నరేళ్ల పూర్తవుతుంది కనుక 21 నుంచి డికె ప్రభుత్వం ఏర్పాటవుతుందనే ప్రచారం జోరుగా సాగిపోయింది. సిద్ధరామయ్యతో తనకు ఎలాంటి విభేదాలు లేవంటూనే 'ఎమ్మెల్యేలంతా నా వాళ్లే'అని డికె చేసిన ప్రకటనలతో మరింత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దాదాపు 15 మంది ఎమ్మెల్యేలు, డజను మంది ఎమ్మెల్సీలు వారం రోజులుగా ఢిల్లీలోనే ఉండి డికెకు మద్దతుగా పావులు కదిపారనీ, అధిష్ఠానంపై ఎంతో ఒత్తిడి తెచ్చారనీ ప్రచారమైంది. వారు అక్కడ ఏం చేశారన్నదానిపై భిన్న కథనాలు వచ్చినా,ఓ పాతిక మంది డికె మద్దతుదారులైన ప్రజాప్రతినిధులు ఢిల్లీలో తమ వంతు ప్రయత్నాలు చేశారన్నది మాత్రం నిజం. ఓ నాలుగు రోజులు డికె, సిద్ధరామయ్య కూడా ఢిల్లీలోనే ఉన్నారు.వారిద్దరూ అధిష్ఠానంతో వేర్వేరుగా చర్చలు జరిపారు. ఇటీవల బీహార్లో కంగుతిన్న కాంగ్రెస్ కర్ణాటక సమస్యలో తలదూర్చలేక 'మీ తిప్పలు మీరు పడండి' అని వారికి చెప్పి పంపినట్లుగా వినిపించింది. మంత్రివర్గ విస్తరణ జరిపితే సమస్య పరిష్కారం కావచ్చని సిద్ధరామయ్య చెప్పగా చివరికి ఖర్గే అంగీకరించారనీ, ఈ విషయంలో డికెకూడా తనకు అభ్యంతరంలేదని అన్నారనీ తెలిసింది. విస్తరణలో డికె ముఖ్య అనుచరులకు మంత్రిపదవి లభిస్తే మిగిలిన రెండున్నరేళ్ల ఎటువంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం నడుస్తుందనే రాజీసూత్రం ఫలించినట్లే కనిపిస్తోంది. మూడు నాలుగు రోజులు ఢిల్లీలో ఈ విషయంపై తీవ్ర స్థాయి చర్చలు జరిగిన తర్వాత సిద్ధరామయ్య శుక్రవారం ఒక ప్రకటన చేస్తూ 'పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిని' అనడం,ఆతర్వాత కొద్దిసేపటికి డికె కూడా'ఆయనకు మా శుభాకాంక్షలు' అనడంతో సమస్య పరిష్కారమైనట్లు కనిపించింది. మామూలు పరిస్థితిలోనైతే అధికారమార్పిడి జరిగి డికెముఖ్యమంత్రి అయ్యేవారనీ,కానీ బీహార్‌లో తిన్నదెబ్బతో కర్ణాటకలో ప్రయోగం చేయడానికి పార్టీ అధిష్ఠానం సాహసించలేదనీ తెలుస్తోంది. డా. రంగనాథ్, బాలకృష్ణ,ఇక్బాల్ హుస్సేన్ వంటి డికె మద్దతుదారులు రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి అధికార మార్పిడి గురించి ప్రస్తావించగా,'కొత్త తలనొప్పిని సృష్టిస్తారా!'అని ఆయన వారిని వారించినట్లుగా చెబుతున్నారు.తర్వాత వారంతా ఖర్గేను కలుసుకొని మంత్రివర్గ విస్తరణ జరిపించాలని పట్టుపట్టడం, సిద్ధరామ య్య కూడా అదే అభిప్రాయంతో ఉండడంతో ఖర్గేదానిని ఆమోదించడంజరిగినట్లుగా తెలుస్తోంది. ఎంపి అయిన డికె సోదరుడు సురేష్ రాహుల్‌తో గల సాన్నిహిత్యంతో చక్రం తిప్పడానికి ప్రయత్నించారనీ, అయితే ఆయనకు కూడా రాహుల్ తొందరపడొద్దని సూచించారనీ తెలిసింది.2028లో జరిగే ఎన్నికలు చాలా కీలకం గనుక మళ్లీ పార్టీని అధికారంలోకి తేవడంపై మాత్రమే అందరూ దృష్టి పెట్టాలనీ,కొత్త తలనొప్పులు సృష్టించరాదనీ రాహుల్ వారిని హెచ్చరించినట్లు కూడా తెలిసింది.డికెను ముఖ్యమంత్రిని చేయకపోతే రాజీనామా చేస్తామంటూ పది మంది ఎమ్మెల్యేలు,ముగ్గురు ఎంపీలు సిద్ధపడినట్లు కూడా పొగవ్యాపించింది. అయితే వారం దరినీ అధిష్ఠానం బుజ్జగించి, సిద్ధరామయ్యను మార్చితే ఎదురుకాగల పరిస్థితిని వివరించిందనీ, ప్రస్తుతానికి అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించిందనీ తెలుస్తోంది.ఈ 'మార్పిడి' సమస్యతో పాలన మందగించిందనే అభిప్రాయం కూడా ఉంది. ప్రస్తుతం అధికార మార్పిడి సమస్య కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది గనుక పాలన ఇక మెరుగుపడవచ్చనే భావించాలి. పొగ వెనుక నిప్పు ప్రస్తుతానికి చల్లారినట్లే అనుకోవాలి. •


సిద్ధరామయ్య

# ట్రంప్ 'శాంతి' మెలిక!

ఉక్రెయిన్

గన్ని మోహన్


ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రను కట్టడిచేసి ఇరువైపులా శాంతిస్థాపనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న కార్యాచరణ ఎప్పటికీ కొలిక్కివచ్చేదిగా కనిపించడంలేదు. తాజాగా 28 అంశాలతో రూపొందించిన ఒప్పంద ముసాయిదాలో మూడొంతులు రష్యాకు మేలు చేసేవిగానే ఉన్నాయి.ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ అమెరికా చెప్పినట్లు నడుచుకోవాల్సిన పరిస్థితులకు ట్రంప్ రూపకల్పన చేసారనిపిస్తోంది. సుదీర్ఘ సైనిక పోరాటంలో అలిసిపోయిన ఉక్రెయిన్ దేశానికి అంతోఇంతో సాయంచేసి యుద్ధాన్ని నివారించాల్సిన పెద్దన్నఏకపక్షంగా రష్యాకు అనుకూలంగా ఒప్పంద పత్రాన్ని రూపొందించడంపైగా తన ప్రతినిధులతో ఉక్రెయిన్ అధ్యక్షుడికి అందచేయడం చూస్తుంటే రష్యాకు సంపూర్ణ మద్దతిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇక అజెండా అంశాలను చూస్తే నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు, నాటో దళాలు ఉక్రెయిన్‌లో బసచేయకూడదు.ఉక్రెయిన్ సైన్యాన్ని 8.80 లక్షల నుంచి 6లక్షలకు తగ్గించుకోవాలి. ఇప్పటికే రష్యా ఆక్రమణలో ఉన్న లుహాన్స్,డోనెట్స్క్, ఖెర్సన్ ప్రాంతాలు రష్యాకు వదిలివేయాలి వీటితోపాటే 2014లో రష్యాదండయాత్రచేసి ఆక్రమించుకున్న క్రిమియా ప్రాంతం కూడా రష్యాదే అవుతుందని వీటిలో కీలకఅంశాలుగా పొందుపరిచారు. అంతేకాదు రష్యా భూభాగంపైకి ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ఆయుధప్రయోగం చేయకూడదు. ప్రస్తుతం ఉక్రెయిన్‌లో ఉన్న ఝపోరిజియా అణుకేంద్రంవిద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి వచ్చే ఉత్పాదకతను రష్యా ఉక్రెయిన్‌కు సమాన పంపిణీ చేయడం వంటివి ఉన్నాయి.ఉక్రెయిన్‌కు అమెరికా సైనిక ఆర్థికసాయం తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఉక్రెయిన్ భూభాగంలో విదేశీ బలగాలను అనుమతించకూడదు. రష్యాపైకి దాడి చేసే సామర్థ్యం ఉన్న ఆయుధాలను ఉక్రెయిన్‌కు మరే ఇతర దేశం కూడా అందించకూడదు అన్న కీలక నిబంధనలు విధించారు. వీటితోపాటుగానే రష్యాపై ఉన్న ఆంక్షలు పూర్తిగా ఎత్తివేయడం, స్తంభింపచేసిన ఆస్తులనుంచి వచ్చే మొత్తం ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి 50 శాతం వెచ్చించడం, 50శాతం అమెరికా లాగేసుకోవడం వంటివి ఉన్నాయి.ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న యూరోపియన్ దేశాల యుద్ధవిమానాలు పోలండ్‌లో ఉంటాయి. రష్యా తిరిగి ఉక్రెయిన్‌పై దండయాత్రలు చేస్తే అంతర్జాతీయంగాఉన్న ఆంక్షలు అలాగే కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన ప్రాదేశికప్రాంతాన్ని గుర్తించకపోవడం,అన్ని ప్రయో జనాలనున రద్దుచేయడం వంటివి చేస్తుంది. ఐరోపాలో ఉక్రెయిన్ సభ్యత్వం పొందవచ్చు. ఉక్రెయిన్ డెవలప్‌మెంట్‌ఫండ్ ఏర్పాటుచేసి పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, టెక్నాలజీ, డేటాసెంటర్లు, ఎఐ వినియోగం వంటి వాటిని అమెరికా చూస్తుంది. అమెరికా దీర్ఘకాలిక ప్రాతిపదకన ఉక్రెయిన్‌లో సహజవనరులు, విద్యుత్, మౌలికవనరులు, ఎఐ,డేటా సెంటర్స్, రేర్ ఎర్త్‌మెటల్ అన్వేషణ ప్రాజెక్టులు పర్యవేక్షిస్తుంది. పరస్పరప్రయోజనాల ఆధారంగా వీటిపై పనిచేస్తుంది. అన్నింటికంటే ముందు రష్యాను జి8 కూటమిలోకి తిరిగి ఆహ్వానిస్తుంది. మొత్తం 28 పాయింట్లతో కూడిన ఈ ఒప్పంద పత్రం చూస్తుంటే ట్రంప్ ఆదేశాల మేరకు రష్యాకు మొత్తం అనుకూలంగా రూపొందించినట్లు కనిపిస్తోంది. ఇదే కనుక అమలులోకి వస్తే జెలెన్‌స్కీకి అయినా ఉక్రెయిన్ ప్రజలకు అయినా ఆత్మహత్యా సదృశ్యమేనని చెప్పక తప్పదు. ఎందుకంటే ఇన్నాళ్లుగా ఇంచుమించు 2022నుంచి పోరాడుతూ వస్తూఎక్కడా మడమతిప్పకుండా ప్రపంచదేశాల మద్దతును పొందుతున్న ఉక్రెయిన్ హఠాత్తుగా ట్రంప్ రూపొందించిన ప్రణాళికకు తలొగ్గితే ఇక భవిష్యత్తు మొత్తంఅమెరికాకు బానిస బతుకుగా కొనసాగాల్సిందేనన్న వాదన కూడా ఉక్రెయిన్ ప్రజల్లో పెరిగింది. అందులోనూ ట్రంప్ మొదటి నుంచి కూడా రష్యా ఆక్రమించిన ప్రాంతాలు రష్యాకే ఇచ్చేయాలని పట్టుబడుతున్నారు.ఒకదశ లో జెలెన్‌స్కీని బెదిరించే ప్రయత్నాలు కూడా చేసిన సంగతి తెలిసిందే. మీడియా ముందే జెలెన్‌స్కీని అవమానించిన ట్రంప్ తాజాగా మళ్లీ ఈ శాంతి ఒప్పందానికి కేవలం రష్యాను బుజ్జగించడం కోసమే చేస్తున్నారనిపిస్తోంది. ఉక్రెయిన్‌ను ఏకాకిని చేసి ఈ శాంతి ఒప్పందంపై సంతకాలు చేయిస్తోందని ఇప్పటికే యూరోపియన్ దేశాలు ధ్వజమెత్తుతున్నాయి. అందుకు తగ్గినట్లుగానే ఈ 28పాయింట్ల అజెండా కూడా ఉందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇకపై ఎలాంటి చర్చలు జరిగినా ఐరోపా కూటమి నిర్ణయించిన ప్రతినిధుల సమక్షంలోనే జరగాలని యూరోపియన్ కమిషన్ కూడా పట్టుబట్టడంతో ట్రంప్ కొంత వెనక్కి తగ్గే పరిస్థితి వచ్చింది. రష్యాకోసం ఇంత పరితపించిపోతున్న ట్రంప్ ప్రతిపాదనలకు కేవలం రష్యా ప్రతినిధి స్పందించారేకానీ ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌నుంచి ఒక్కమాటకూడా వెలువడకపోవడం గమనార్హం. మొత్తంగా చూస్తుంటే ఉక్రెయిన్‌ను క్రమేపీ తమరష్యన్ ఫెడరేషన్‌లోనే విలీనం చేసేసుకోవాలన్న లక్ష్యంతోనే ఉన్నట్లు కనిపిస్తోంది. అందుకు తగినట్లుగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కూడా తాను ఎన్నికైనప్పటినుంచి పుతిన్‌కు మద్దతుగానే వ్యాఖ్యలు చేస్తుండటం చూస్తుంటే జెలెన్‌స్కీపై ఒత్తిడి తెచ్చి శాంతి ఒప్పందంపేరిట ఈ డీల్‌పై సంతకం చేయించాలని చూస్తున్నారు. అమెరికాకు అంత అభిమానం హఠాత్తుగా రావడానికి కారణం కూడా లేకపోలేదు. ఉక్రెయిన్‌లో ఉన్న అత్యంత అరుదైన ఖనిజ వనరులు అపారంగా ఉన్నాయి. వాటిని తవ్వితీసే ప్రాజెక్టును తామే తీసుకోవాలన్న లక్ష్యంతో శాంతి శాంతి అంటూ ఉక్రెయిన్‌పై కపటప్రేమ ప్రదర్శిస్తోంది. ఈ అజెండాపై జలెన్‌స్కీ కూడా ఆచితూచి వ్యవహరిస్తున్నారు.ఒక మంచి మిత్రుడినికోల్పోవాలా, ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టాలా అన్న మీమాంసలో ఉన్న జెలెన్‌స్కీ ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని మాత్రం ఇతరులచేతికి అందించబోమన్న ధృఢనిర్ణయం ఆయనలో కనిపిస్తోంది. •


జెలెన్‌స్కీ

# ప్రపంచాన్ని శాసిస్తున్న శాస్త్ర,సాంకేతిక రంగాలు


సుంకవల్లి సత్తిరాజు

అక్షరాలు దిద్ది, పుస్తకాలను చదివి, అహరహం శ్రమించి అనుభవాలను పాఠాలుగా నేర్చుకుని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా జీవిత సాగరాన్ని నెట్టుకొచ్చే ఓర్పు, నేర్పు గతించిన తరాలకు పుష్కలంగా ఉండేది. ఈ ఆధునిక డిజిటల్ యుగంలో డబ్బుంటే చాలు సౌకర్యవంతమైన జీవితం మన సొంతమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జీవితాలను, భారంగా, అసౌకర్యంగా నెట్టుకొచ్చే కాలం గతించింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం, సైన్స్ ఫలితాలు అరచేతిలో ప్రపంచాన్ని మనముందు సాక్షాత్కరింప చేస్తున్నాయి. నేటి ప్రపంచాన్ని సైన్స్ టెక్నాలజీ శాసిస్తున్నాయి. సైన్స్‌ను టెక్నాలజీని విభజించి చూడలేం.సైన్స్ అనే మహావృక్షానికి చెందిన ఫలమే టెక్నాలజీ. నేడు ప్రపంచం ఇంతగా అభివృద్ధి చెందడానికి పెరిగిన సాంకేతిక పరిజ్ఞానమే కారణం. అనేక రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు వ్యవస్థలన్నీ టెక్నాలజీ సాయంతో నడుస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీ అనేక అద్భుతమైన ఫలితాలకు ఆలవాలంగా మారింది. విద్య వైద్య, ఇంజనీరింగ్, కళా సాంస్కృతిక రంగాలు టెక్నాలజీ వలన వినూత్నమైన రూపం సంతరించుకున్నాయి. అనేక వ్యాధులకు చికిత్స నందించడంలోను, శస్త్రచికిత్సల్లోను సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతున్నది. విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు అందుబాటులోకి రావడంతో నేర్చుకునే ప్రక్రియ సులభతరంగా మారింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో సరికొత్త మార్పులొచ్చాయి. నేర పరిశోధనలో టెక్నాలజీ పాత్ర కీలకంగా మారింది. సమాచార వ్యవస్థ స్వరూప స్వభావాలు మారిపోయాయి. ఇంటర్నెట్‌లో సకల సమాచారం లభ్యమవుతున్నది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యంత వేగంగా విస్తరించే అవకాశముంది.ఇప్పటికే ఏఐ ప్రకంపనలు మొదలయ్యాయి. గూగూల్ సెర్చ్ ఇంజన్ కూడా అదృశ్యమయ్యే అవకాశముంది. 'సైన్స్ అండ్ టెక్నాలజీ' మానవ జీవితాలను శాసిస్తున్నది. ప్రయోజనాలతో పాటు అనేక విపరీత పరిణామాలకు కూడా విజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞానం దోహదం చేయడం బాధాకరం. ఇది కేవలం మానవ తప్పిదం. సైన్స్‌ను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో మంచి చెడుల విచక్షణ అవసరం. ఇప్పటికే సాంఘిక మాధ్యమాలు హోరెత్తిపోతున్నాయి. విద్యార్థులు, యువతతో పాటు విద్యాధికులు, పెద్దలు సైతం సోషల్ మీడియా కబంధ హస్తాల్లో చిక్కుకుని, వాటికి దాసోహమై మానవ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. వేగవంతమైన ఇంటర్నెట్ వలన అనేక యూట్యూబ్ ఛానళ్లను ప్రజలు యధేచ్ఛగా చూడగలుగుతున్నారు. మెయిన్ స్ట్రీమ్ ఛానళ్ల కంటే యూట్యూబ్ ఛానళ్ల ప్రభావమే అధికంగా కనిపిస్తున్నది.అసభ్యకరమైన కంటెంట్ యువత జీవితాలను నాశనం చేస్తున్నది. అనేక పోర్న్‌సైట్లు అందుబాటులోకి వచ్చాయి. ధనార్జనే ధ్యేయంగా భావించి విలువలకు తిలోదకాలిస్తూ, నగ్న సంస్కృతిని ప్రోత్సహిస్తూ, బ్లాక్‌మెయిలింగ్ పద్ధతులకు పాల్పడడం వలన సమాజంలో ఆటవిక ప్రవర్తన పెరిగిపోయే అవకాశాలు ఏర్పడ్డాయి.మహిళలను, బాలికలను బెదిరిస్తూ, బాధిస్తూ,మానసిక, లైంగిక హింసలకు గురిచేస్తున్న వారిని శిక్షించడం కష్టసాధ్యంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో సాగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే మోసాలే మానవ నైజంగా మారి, హింసా ప్రవృత్తి పెరిగేపోయే అవకాశముంది. ఆన్‌లైన్ గేమింగ్ ప్రక్రియలు వ్యసనంగా మారిపోతున్నాయి. కల్పితాలతో కూడిన కంటెంట్‌తో మానవ జీవితాలు అల్లకల్లోలమయ్యే పరిస్థితులకు సైన్స్ అండ్ టెక్నాలజీ కారణం కారాదు. ఎన్ని విజయాలు సాధించినా, ప్రపంచం వైజ్ఞానికంగా ఎంతగా ముందుకు దూసుకుపోతున్నా, శాస్త్రవేత్తల పరిశోధనలు ఆగలేదు.అనేక విషయాలపై నేటికీ విస్తృతంగా పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో మనిషి మృత్యువును కూడా జయించగలడేమో అనే నమ్మకం కలుగుతున్నది. ప్రస్తుతం శాస్త్ర



సాంకేతిక రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు ఈ నిజానికి బలం చేకూర్చుతున్నాయి. మనిషి ఆయుస్సును పెంచడానికి పరిశోధనలు జరుగుతున్నాయి.'ఏజ్ రివర్సింగ్ ప్రాసెస్' ఎలాంటి సత్ఫలితాలనిస్తుందో వేచిచూడాలి. మానవ కణాలను,శరీర అవయవాలను మార్చి,ఎలాంటి రోగాలు లేకుండా మనిషి వందలాది సంవత్సరాలు జీవించడం కోసం పరిశోధనలు జరుగుతున్నాయి. మనిషి మెదడులో మైక్రోచిప్ అమర్చడానికి జరుగుతున్న ట్రయల్స్‌గురించి, చిప్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియ గురించి వింటుంటే మానవ జీవితాలు భవిష్యత్తుల్లో ఎలాంటి మార్పులు సంతరించుకుంటాయో ఊహించుకోవడానికే భయం కలుగుతుంది. మానవ మేథస్సుకు కృత్రిమ మేథస్సు తోడుకావడం భవిష్య పరిణామాలపై ఆసక్తితో పాటు, భయోత్పాతం కలగడం సహజం. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలు కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. శాస్త్ర పరిశోధనలకు ఉపక్రమించే ముందు వాటి వలన ఏర్పడే విపత్కర పరిణామాల గురించి ముందే ఆలోచించాలి. ఇప్పటికే పెరిగిన శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం వలన మానవ జీవితం అనేక మలుపులు తిరిగింది. కొన్ని ఊహించని పరిణామాలు కూడా సంభవించాయి. భూగోళంపై కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. భూ ఉపరితలం వేడెక్కిపోతున్నది. నదులు, ఇతర జలరాశులు అంతరించే ప్రమాదం పొంచి ఉంది. శీతల దేశాల్లో కూడా అధికఉష్ణోగ్రతల వలన తీవ్రమైన పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంది. రసాయనాలతో నిండిన ఆహారాన్ని భుజిస్తూ, కృత్రిమమైన జీవన శైలితో, అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, నిరంతరం ఔషధాలను ఉపయోగిస్తూ, జీవచ్ఛవాల్లా బ్రతుకీడ్చే పరిస్థితులకు కారణం ఏమిటి? విజ్ఞానం పెరిగి,వినాశనానికి దారితీస్తే, మానవ మనుగడ అసాధ్యం. మానవ అవసరాలకు కావలసిన సహజ వనరులు తరిగిపోతున్నాయి. భూగర్భ సంపదను విచక్షణారహితంగా వాడేస్తున్నాం. సముద్రాలను కలుషితం చేస్తున్నాం. ప్రయోగాల పేరుతో అంతరిక్షాన్ని ఒక డంపింగ్ యార్డ్‌లా మార్చేస్తున్నాం. ప్రకృతిని విధ్వంసం చేసి, భూగోళాన్ని మృతగోళంగా మార్చే విధంగా మన ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రోబోల శకం రాబోతున్నది. మానవ ప్రమేయం లేని 'మర మనుషుల లోకం' ఆవిర్భవించబోతున్నది. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలే. కాలచక్ర పరిభ్రమణ ప్రక్రియలో భాగంగా ఈ ప్రపంచం అనేక మలుపులు తిరిగింది. అనేక మార్పులకు లోనై, నిరంతరం ఏదో ఒక కొత్తదనాన్ని తనలో ఇముడ్చుకుని, ముందుకు సాగుతున్నది. 'కొత్తొక వింత పాతొక రోత అన్న చందంగా ఈ భూతలంపై నివసిస్తున్న జనబాహుళ్యం కొంగ్రొత్త జీవన విధానాలను తమ నిత్య జీవితాలకు అన్వయించుకుంటున్నది. అయితే మనతో పాటు ఈభూగ్రహంపై నివసిస్తున్న ఇతరజీవరాశులుమాత్రం కేవలం ఆహారంకోసం మాత్రమే అన్వేషిస్తూ, యథావిధిగా జీవిస్తూ, గతిస్తున్నాయి.భూమండలంపై ఏర్పడుతున్న అనేక పరిణామాలను తట్టుకుని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన మార్పులుచేసుకుంటూ,అనేక అంటువ్యాధులను ఎదుర్కొంటూ,ప్రకృతి విపత్తులను సైతం తట్టుకుంటూ జీవిస్తున్న కారణంగానే మానవజాతి ఈ భూగ్రహంపై తన అస్థిత్వాన్ని కొనసాగిస్తున్నది.'సైన్స్ అండ్ టెక్నాలజీ' ప్రభావంతో నేడు మనమంతా ఎంతో సౌకర్యవంతంగా జీవిస్తున్నాం.ఇలాంటి అనుకూల పరిస్థితులను కాదనుకుని, జంతువుల్లా జీవించాలనుకోవడం జంతు ప్రవృత్తిని అలవరచుకుని,మానవ నాగరికతకు,మానవ జీవన విధానంలోని విశిష్టతకు దూరంగా జరగాలనుకోవడం,కేవలం ఏదోలా జీవించడానికే మార్గాలను అన్వేషించడం దేనికి సంకేతం?కేవలం బ్రతకడానికే ప్రాధాన్యత నిచ్చే విపరీతమైన ధోరణులను అలవరచుకోవడం మానవ అస్థిత్వాన్నిప్రశ్నిస్తున్నాయి. వైజ్ఞానిక, సాంకేతిక ప్రగతిని స్వార్థం కోసం వినియోగించడం, నేరపూరిత ప్రవర్తనతో ఇతరులను వంచించి,హింసించి, చంపడం, కేవలం తినడానికే బ్రతకడం, బ్రతకడానికి మోసాలు చేయడం జంతు ప్రవృత్తికి నిదర్శనం. ఇకనైనా ఈ ధోరణి మారాలి. పెరిగిన విజ్ఞానం మెరుగైన జీవితాలకు సోపానం కావాలి.'సైన్స్ అండ్ టెక్నాలజీ' వినియోగం మనతోపాటు మనతో మమేకమై జీవిస్తున్న ఇతర జీవరాశుల మనుగడకు ప్రమాదకరంగా పరిణమించకూడదు.ప్రస్తుత వైజ్ఞానిక ఆవిష్కరణలు మనిషిని మృత్యుంజయుడిగా మారుస్తాయో,మృత్యువుకు ఎరగా వేస్తాయో కాలమే సమాధానం చెప్పాలి. •

# గుంటూరు వార్త

## ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి ..
## ప్లాన్ అనుమతుల ప్రకారమే భవన నిర్మాణాలు చేపట్టాలి
### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 22 ( ప్రభాతవార్త ) : గుంటూరు నగరంలో ఆస్తి పన్ను, వాణిజ్య సముదాయాల పన్నుల మొండి బకాయిల వసూళ్లపై రెవిన్యూ విభాగం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదేవిధంగా నగరంలో టౌన్ ప్లానింగ్ అనుమతుల ప్రకారం ప్లాన్ తీసుకున్న భవన యజమానులు నిబంధనల ప్రకారం భవనాలను నిర్మించాలని సూచించారు. నగర కార్పొరేషన్ లోని కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం రెవిన్యూ విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగర పర్యటనలో భాగంగా మార్ట్ గేజ్ రిలీజ్ దరఖాస్తులను పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ విభాగం అధికారుల సమావేశంలో డివిజన్ల వారీగా ఉన్న సచివాలయాలకు సంబంధించి ఎన్ని అసెస్మెంట్ లు ఉన్నాయి,



పన్ను బకాయిల వివరాలు, రోజువారి చేపట్టాల్సిన వసూళ్లకు సంబంధించిన వివరాలను రెవిన్యూ ఆఫీసర్ల వారీగా ఆరాలు, సచివాలయాల రెవిన్యూ రెవిన్యూ సెక్రటరీల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజువారి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆస్తి పన్ను బకాయిల వసూళ్లకు నిర్దేశించిన గడువు లోగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లలో పురోగతి చూపించని



అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికే రెండో అర్ధ సంవత్సరం మొదలైన నేపథ్యంలో ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, కమర్షియల్ భవనాలకు నీటి మీటర్ల పన్ను వసూళ్లలో అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయి దారులకు పన్ను వసూళ్లకు సంబంధించిన నోటీసులను జారీ చేయాలని సూచించారు. నోటీసులు ఇచ్చిన స్పందించకపోతే సీజ్ చేసేందుకు వెనకాల వద్దని ఆదేశాలు జారీ చేశారు. అలానే నగర పర్యటనలో భాగంగా రాజేంద్రనగర్, ఉద్యోగ నగర్, సాయిబాబా రోడ్డు, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. మార్ట్ గేజ్ రిలీజ్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన యజమానికి సంబంధించిన దరఖాస్తులను తనిఖీ చేశారు. నిర్దేశిత అనుమతులు పాటించకుండా ప్లాను విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన ఒక భవనానికి సంబంధించి అధికారుల పర్యవేక్షణ కొరవడం వల్ల సంబంధిత డిపిసి,ఏపిఓ, టిపిబిఓ,బిల్డింగ్ ఇన్స్పెక్టర్లకు షో కాజ్ నోటీ జారీ చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం భవనాలు నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్లక్ష్యం చూపి ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్ ఒబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్వోలు మదన గోపాల్, రవి కిరణ్ రెడ్డి, రెహమాన్, శాదిక్ భాష, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్, నవంబర్ 22, ప్రభాతవార్త: గుంటూరు 32వ డివిజన్‌లోని బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన సర్వీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై, యువతను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువజనోత్సవాలను పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ




సాంస్కృతిక కార్యక్రమాలు యువత ప్రతిభను అగ్రస్థాయికి తీసుకెళ్లే అత్యుత్తమ వేదిక అని, ఇలాంటి అవకాశాలను ఒకసారి కోల్పోతే తిరిగి రావని, అందుకే ప్రతి విద్యార్థి ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. సక్సెస్ అంటే కేవలం డాక్టర్, ఇంజనీర్ లేదా పొలిటికల్ లీడర్ అవ్వడం కాదని, సంతోషంగా ఉండే రంగంలో రాణించడమే నిజమైన విజయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. నేటి సమాజం ఓపెన్ ప్లాట్ ఫారమ్‌లా మారి సమాన అవకాశాలు అందిస్తున్నందున, తమ లక్ష్యాల సాధనలో దృఢంగా ముందుకు సాగాలని యువతకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.ఆడమగ సమాన అవకాశాలు సాధారణం కావాలని, దాన్ని గొప్పగా చెప్పుకోవాల్సిన అవసరం కూడా లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యాక్టర్ ఒక ఐడల్ కావొచ్చు కానీ నిజమైన హీరోలు అంబేద్కర్, భగత్ సింగ్, వివేకానందలాంటి మహనీయులు. వారి త్యాగాలు, వారి విలువలు మనకు జీవన మార్గం“ అని వివరించారు.ఒక కల - దానికి జోడించిన నాలెడ్జ్ - దాన్ని సాధించేందుకు పెట్టిన డెడికేషన్ అనే మూడు సూత్రాలే విజయ రహస్యం అని యువతకు స్పష్టం చేశారు. ఈ మూడు పాటిస్తే ప్రతి ఒక్కరూ సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం పొందగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డిజిఅరివు విద్య కార్యక్రమం ప్రారంభం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యూఎన్ జీసీఎన్ఐ) భాగస్వామ్యంతో, తమిళనాడులో డిజిటల్, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం విద్యను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న విద్యా కార్యక్రమం“డిజిఅరివు మెంటల్ స్టూడెంట్స్ త్రూ టెక్”ను ప్రారంభించింది. ఈ చొరవ ద్వారా, తమిళనాడులోని కాంచీపురం, రాణిపేట జిల్లాల్లోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేస్తుంది. స్టెమ్, డిజిటల్ అభ్యాసాన్ని ప్రారంభిస్తుంది. ఉపాధ్యాయులకు శిక్షణనిస్తూ, సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. దీని ద్వారా 3,000 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది.

## కియా, ఇన్ఫోసిస్ సంస్థలలో వివిఐటియు విద్యార్థులకు కొలువులు

గుంటూరు విద్య, ప్రభాతవార్త : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీకి చెందిన 131 మంది విద్యార్థులు ప్రముఖ బహుళజాతీయ సంస్థలు కియా మరియు ఇన్ఫోసిస్ లలో ఉద్యోగ నియామకాలు పొందారని వివిఐటియు ప్రొఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ అకాడమీ (అపేట) ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ నిర్వహించిన మహిళా ఉద్యోగ




మేళాలో ఇన్ఫోసిస్ సంస్థకు 69 మంది విద్యార్థులు, నేషనల్ అప్రెంటిస్ ప్ ప్రమోషన్ స్కీమ్ ( న్యాప్స్ )ద్వారా కియా సంస్థకు 62 మంది విద్యార్థులు ఉద్యోగ నియామకాలకు ఎంపిక కాబడ్డారని వివరించారు. మెకానికల్, ఈసీఈ, ఈఈఈ ఇంజనీరింగ్ కోర్ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా 64 మంది కియా, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ సంస్థలలో నియామకాలు సాంధించడం సంతోషకరమని అన్నారు. ఇన్ఫోసిస్ నియామకాలు పొందిన విద్యార్థులు 3.6 లక్షల నుండి 9.5 లక్షల వార్షిక వేతనం, కియా నియామకాలు పొందిన విద్యార్థులకు శిక్షణా సమయంలో 2.5 లక్షల వార్షిక వేతనంతో నియామకాలు పొందారని తెలిపారు. 20252026 విద్యా సంవత్సరంకు చెందిన ప్రతి విద్యార్థిని పరిగణలోనికి తీసుకుని పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ఆధునిక సాంకేతికతపై శిక్షణా, విశ్వవిద్యాలయంలో నిర్వహించు స్టార్టప్ వర్క్ షాప్, హ్యాకథాన్, మెంటర్ షిప్ లలో విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా నైపుణ్యాల పెంపకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం నియామకాలు పొందిన విద్యార్థులను చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డా వై. మల్లికార్జునరెడ్డి. ప్లేస్మెంట్ డైరెక్టర్ ఏ. వెంకటేష్ మరియు ప్లేస్మెంట్ బృందం అభినందించారు

## కుంచవరంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు ఏర్పాటుకు
# చర్యలు తీసుకుంటాం
### -కేంద్ర మంత్రి పెమ్మసాని

కొల్లిపర,నవంబరు 22,ప్రభాతవార్త:దుష్ట శక్తులను నాశనం చేసి తనను ఆరాధించే భక్తులకు రక్షణ,శక్తి,ధైర్యాన్ని ప్రసాదించే మహాశక్తి గల వారాహి అమ్మవారి దేవాలయాన్ని నిర్మించటం శుభపరిణామమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.శనివారం మండలంలోని కుంచవరంలో శ్రీ వారాహి అమ్మవారి కళ్యాణ మండపాన్ని మంత్రి చంద్రశేఖర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు పూర్ణ కుంభంతో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం పలికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీ వారాహి అమ్మవారి దేవాలయంతో పాటు కళ్యాణ



మండపం,వృద్ధాశ్రమ నిర్మాణాలు పూర్తి చేయటం అభినందనీయమని అందుకు కారకులను కొనియాడారు.శ్రీ వారాహి అమ్మవారి దేవాలయానికి కళ్యాణ మండపానికి వచ్చే అదాయాన్ని కుంచవరం ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేస్తామని పేర్కొనటం సంతోషించదగిన విషయమని మంత్రి చంద్రశేఖర్ సంతృప్తి వ్యక్తం చేశారు.దేవాలయం,వృద్ధాశ్రమం,ఇంజనీరింగ్ విభాగపు బిల్డింగ్



నిర్మాణాలకు కారకులైన వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ప్రజల సంక్షేమమే పరమావధిగా భావిస్తూ అభివృదికి కారకులైన వారి ఇద్దరు పిల్లలు అమెరికాలో ఉంటూ ఎటువంటి స్వప్రయోజనాన్ని ఆశించకుండా సమాజానికి ఉపయోగపడటం గర్వకారణమన్నారు.జన్మభూమి అభివృద్ధికి పాటుపడుతున్న వీరికి కూడా మంచి జరగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ స్పష్టం చేశారు.అదే విధంగా కుంచవరంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు కోరుతున్నందున ఎలా కో ఆర్డినేట్ చేయాలో పరిశీలించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ వారాహి అమ్మవారి దేవాలయం ఛైర్మన్ తన్నీరు శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటి రెడ్డి,దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కొండా సాంబిరెడ్డి,దాసరి నరసయ్య,స్థానికులు పాల్గొన్నారు.

## సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్ నవంబర్ 22 ప్రభాతవార్త : క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలను చేరువ చేసే సచివాలయ వ్యవస్థలో అలసత్వం, నిరక్ష్యం ప్రజలకు శాపం కాకూడదని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 44,46,47 సచివాలయాలను శనివారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో లేకపోవడం, రిజిస్టర్ల నిర్వహణాలోపాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఒక్కో రిజిస్టర్ ను పరిశీలించి సిబ్బంది సంఖ్య,



విధులు, ఎంత మంది అందుబాటులో ఉన్నారు ? ఎలాంటి విధులకు వెళ్లారు ? ప్రతి రోజూ ఎన్ని సర్వీసులు వస్తున్నాయి ? వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయాల సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను నిర్దిష్ట ప్రణాళికలు లేకుండా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు సచివాలయాలు వారధిగా పని చేయాలని సూచించారు. సమస్యలపై వచ్చే ప్రజలకు సరైన సమాచారం అందిస్తూ సేవలందించాలన్నారు. సచివాలయాలను దాటి సమస్యలు ఉన్నతాధికారుల గ్రీవెన్స్ కు వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాన స్థాయిలో అమలు చేస్తున్నామని వెల్లడించారు. వీటిని ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు సచివాలయ సిబ్బంది నిబద్ధత, చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. ప్రజలకు అందించే సేవల్లో నిరక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు.

## చిప్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: నగరంలోని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విద్యాధర తెలియజేశారు ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జె సుబ్బారావు ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుంచి దత్తత తీసుకున్నటువంటి గ్రామమైన దాసరిపాలెం లో నిర్వహించటం జరుగుతుంది అని తెలియజేశారు ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వాక్సినేషన్ మీద యాంటీబయాటిక్ యూసేజ్ మీద స్వచ్ఛత మరియు పరిశుభ్రత కార్యక్రమాల పైన ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వారికి ఏ ఏ విధంగా పద్ధతులను పాటించాలో తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు ఈ ప్రత్యేక శిబిరాన్ని ముందుకు కొనసాగిస్తూ ఉన్నారని తెలియజేశారు ఆరవ రోజు ప్రత్యేక శిబిరానికి ప్రొఫెసర్ వి దివ్యతేజోమూర్తి గారు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు సందర్శించడం జరిగింది. ఈ ప్రత్యేక శివరానికి హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు తేజ మూర్తి గారు ఎంతో విలువైన సందేశాన్ని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడుతున్న కళాశాలకు కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు

## ఆరు నెలల్లో రాజధాని రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

తుళ్ళూరు,నవంబర్ 22,ప్రభాతవార్త : రాజధాని రైతుల సమస్యలను 6నెలల్లోగా పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.గత అక్టోబర్ 13న అమరావతిలో నూతన సిఆర్డీఏ కార్యాలయ ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యతను ముగ్గురికి అప్పజెప్పారు.కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ,ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ కు



అప్పగిస్తున్నట్లు చెప్పారు.ఈ నేపథ్యంలో పెమ్మసాని,నారాయణ,శ్రావణ్‌కుమార్ లతోపాటు సిఆర్డీఏ కమీషనర్ కన్నబాబు,అడిషనల్ కమీషనర్ భార్గవ్ తేజ,కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు అమరావతిలోని సిఆర్డీఏ భవనంలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ ..స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పేమాటలు ఎవరూ నమ్మవద్దని, ప్రతి రెండు వారాలకోసారి సమావేశమై రైతుల సమ్యలను పరిష్కరించేలా ముందుకెళ్తాని చెప్పారు.వైసీపి ప్రభుత్వ విధానాలతో రైతులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేసారని గుర్తుచేశారు.రైతుల పోరాటాలు,త్యాగాలు ఎవరూ మర్చిపోలేదన్నారు.రైతుల ప్లాట్లకు సంబంధించి ఇంకా కేవలం 700ఎకరాల్లో కొన్ని సమస్యలున్నాయన్నారు.ఇప్పటికే 98శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తయిపోయిందన్నారు.జరీబు,మెట్టభూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత పరిష్కరిస్తామన్నారు.గ్రామ కంఠాల విషయంలో సిఆర్డీఏ నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు.గ్రామ కంఠాలకు సంబంధించి 370మంది రైతులకు ఇబ్బంది ఉందన్నారు.మరోవైపు లంక అసైన్డ్‌భూములకు సంబంధించి ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ లో కేసు పెండింగ్ లో ఉందని మంత్రి అన్నారు.ఫిబ్రవరిలో తీర్పు వచ్చే అవకాశం ఉందని,లంక భూముల్లో ఎలాంటి అభివృద్ధి చేయడానికి వీల్లేదనప్పటికీ రైతులకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో ఉన్నామన్నారు.దీంతో పాటు అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ అంశంపై కేబినెట్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.90రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.జనవరి నుంచి 25గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీలు,వీధి దీపాలు వంటి మౌళిక వసతుల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## మహిళలకు సర్టిఫికెట్లు అందజేత

తుళ్ళూరు,నవంబర్ 22,ప్రభాతవార్త : రాజధాని అమరావతిలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి,సాధికారత పెంపొందించడం కోసం 26రోజులపాటు 5గ్రామాల్లోత మైక్రో స్కిల్‌ప్రెన్యూరిషిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను గత నెలలో ప్రారంభించి విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమాన్ని గైడ్ ఫౌండేషన్ ఫర్ డెవలప్‌మెంట్ సంస్థ,ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా(అహ్మదాబాద్) యాక్సెంచర్ సంస్థలతో కలసి అమరావతిలో నిర్వహించారు.బ్యాచ్‌కు 55మంది మహిళలు చొప్పున ఉండవల్లిలో2, మందడంలో 1, అనంతవరంలో 1, శాఖమూరు లో 1,బ్యాచ్‌కు మిల్లెట్స్‌తో తినుబండారాలు,జావ,వివిధ రకాల పొడులు,ఇతర పౌష్టికాహారం తయారు చేసేలా శిక్షణ అందజేయడం జరిగింది. సీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమలో శిక్షణ పూర్తిచేసుకున్న రాజధాని అమరావతి ప్రాంత మహిళలకు సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమం శనివారం సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగింది.కార్యక్రమంలో మున్సిపల్ శాఖమంత్రి నారాయణ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లు అందజేశారు.మంత్రి నారాయణతో పాటు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్,సిఆర్డీఏ కమీషనర్ కె.కన్నబాబు,అడిషనల్ కమీషనర్ ఎ.భార్గవతేజ స్టాల్‌ను సందర్శించి మహిళలు సిద్దంచేసిన తినుబండారాలను స్వీకరించి,రుచి బాగుందని అభినందించారు.

## ఎస్బీఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ విజిలెన్స్ అవేర్‌నెస్ వర్క్‌షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, నక్కా ఆనంద్ బాబు


గుంటూరు వెస్ట్ నవంబర్ 22, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విజిలెన్స్ అవగాహన సదస్సు వర్క్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ముఖ్య అతిథులుగా




హాజరయ్యి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని ప్రేమగా“బాబా” అని పిలుచుకుంటానని, ఒక ఆడపిల్లగా చదువుకునే అవకాశం, హక్కులు, రాజ్యాంగం ఇచ్చిన రక్షణ అంతా ఆయన వంటి మహనీయుల పోరాట ఫలితమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. కమ్యూనిటీ గౌరవం పుట్టుకతో కాక వ్యక్తిత్వం, ప్రతిభ, కృషి ద్వారా వస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఎస్బీఐ సేవలు దేశవ్యాప్తంగా విశ్వసనీయమైనవని, బ్యాంకులో మహిళా సిబ్బంది సంఖ్య తక్కువగా ఉండడం బాధాకరమని, వారికి మరింత అవకాశాలు కల్పించాలని కోరుతూ, బ్యాంక్ కు వచ్చే మహిళలకు సపోర్ట్ ఇవ్వాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.అంబేద్కర్ కోరుకున్న సమానత్వం వేదికలపై కూడా ప్రతి ఫలించాలని, పురుషులతోపాటు మహిళలు సమానంగా ప్రాతినిధ్యం వహించాలన్నారు.అసోసియేషన్ ఏర్పాటు చేసిన లక్ష్యాలు, అజెండాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, నిష్పక్షపాత అజెండాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే తన దగ్గరకు వ్యక్తిగతంగా రావచ్చుని, సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చి, కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రధాని మోదీ హయాంలోనే ఓబీసీ రిజర్వేషన్లు అమలు సాధ్యం

గుంటూరు విద్య, ప్రభాతవార్త: దేశంలో రామజన్మ భూమి, త్రిబుల్ తలాక్, కాశ్మీర్ లాంటి సంక్లిష్ట సమస్యల ను పరిష్కారం కోసం కృషి చేసిన ప్రధాని,ఓబీసీ బిడ్డ మాన్య శ్రీ నరేంద్ర మోదీ హయాంలోనే ఓబీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాజ్య సభ సభ్యులు, భారత దేశ ఓబీసీ ల దళపతి ఆర్ కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో ఓబీసీ లు మిలిటెంట్ తరహా ఉద్యమాలకు సిద్ధం కావాలని అ



ఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పిలుపు నిచ్చారు.తెలుగు రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికలలో , చట్ట సభలలో ఓబీసీ లకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 8,9 వ తేదీ లలో ఛలో ఢిల్లీ కి బీసీ కులాల ప్రజలు , స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు వేలాది గా తరలి రావాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పిలుపు నిచ్చారు.శనివారం గుంటూరు నల్లచెరువు లో జరిగిన గుంటూరు జిల్లా ఓబీసీ మహిళా సంఘం విస్తృత స్థాయి సమావేశంలో వరప్రసాద్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రిజర్వేషన్లను సాధించు కునేందుకు ఓ బీసీ లు మిలిటెంట్ తరహా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశానికి జిల్లా ఓబీసీ మహిళా సంఘం నాయకురాలు మన్నెం అంకమ్మ అధ్యక్షత వహించారు.వరప్రసాద్ యాదవ్ ప్రసంగిస్తూ దేశంలో 52 జనాభా కలిగి ఉన్న ఓబీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్లు బిల్లు , దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో బీసీ జనాభా లెక్కల ఆధారంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు బిల్లులను శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 77 ఏళ్ల పైగా ఓబీసీ లకు ప్రత్యే క మంత్రిత్వ శాఖ లేకపోవడం దురదృష్టకరమని, ఈ దేశంలో జంతువులకు సైతం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉందని, ఓబిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు పై దేశం లో అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై నిర్లక్ష్యం చేయడం సరికాదని వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజా యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ లను భరత మాత బిడ్డలు గా భావించి ఓబీసీ ల ఆకాంక్ష లను నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో బీసీ మహిళల పై, బీసీ ఉద్యోగులపై దాడులు హత్యలు,అత్యా చారాలు పెరిగి పోయాయని వీటిని అరికట్టేందుకు ఏపీ రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా వార్త



## మార్కెట్ సెంటర్‌లో ఫిష్ మార్కెట్ భవనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మార్కెట్ సెంటర్ లోని నూతనంగా నిర్మాణం అవుతున్న ఫిష్ మార్కెట్ రూజ కోటి 20లక్షలతో అధునాతన వసతులు తో ఫిష్ మార్కెట్ నిర్మాణం కాబోతోంది. ఇంతకు ముందు రోడ్డు పైనే మటన్, చికెన్, ఫిష్ వ్యాపార దుకాణాలు ఉండేవని,వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడేవారని, వారి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని చిలకలూరిపేట పట్టణంలో ఫిష్ మార్కెట్ నిర్మాణం చేస్తున్నామని పట్టణ ప్రజలకు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్ఫాని అనంతరం ఫిష్ మార్కెట్ గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ కంప్లీట్ అయ్యి ఫస్ట్ ఫ్లోర్ స్లాప్ నిర్మాణం కొరకు కొబ్బరికాయలు కొట్టిన మున్సిపల్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ లక్ష్మి తిరుమల. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ డిఈ రహీం ఏఈ ఆన్సర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి ఉత్సవం

చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: జాతీయ రహదారి చిన్న పసుమర్రు దక్షిణాన ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల మహోత్సవంలో భాగంగా నవరోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను వాహనాలపై అలంకరింప జేశారు. భాజా భజంతరిలతో ప్రారంభమైన నగరోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ వె ల్లంపల్లి రవిశంకర్ ప్రారంభించారు. ఈ నగర ఉత్సవ కార్యక్రమం పండరీపురం గాంధీపేట, మెయిన్ రోడ్డు మీదుగా సాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రాఫాని,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ కరిముల్లా, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రాజా రమేష్, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, ఎస్ సుబ్బారెడ్డి గుర్రం సాంబశివరావు, పసుమర్తి రామ్మూర్తి, తవ్వ చలపతిరావు, తవ్వ నాగమల్లేశ్వరరావు, నాగభైరు జగన్మోహన్రావు పెన్నా సాంబశివరావు, సత్యనారాయణ సుబ్బారావు, కరణం అనిల్, శనగవరపు కిరణ్ సాయి లక్ష్మీనారాయణ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## అన్నా క్యాంటీన్‌ను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్



చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని పురుషోత్తపట్నం అడ్డరోడ్ సెంటర్‌లో అన్న క్యాంటీన్‌ను శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు పరిశీలించారు. క్యాంటీన్ పరిశుభ్రత, భోజన నాణ్యత, లబ్ధిదారులకు అందించే సేవలపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి సేవను మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రజలకు చౌకగా, శుభ్రంగా భోజనం అందించాలని కమిషనర్ తెలిపారు.

## వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్య మోషన్ రాజు కుమారుని వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక తాడేపల్లి పట్టణంలోని కన్వెన్షన్‌లో వేడుకకు హాజరై నూతన వధూవరులు చిట్టి రాజు తేజ రిషిత లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తదితరులు.



## సాయివికాస్ విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు



చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: స్థానిక సుబ్బయ్య తోటలోని సాయి వికాస్ విద్యా సంస్థలలో విద్యార్థినీ విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ప్రముఖ మానసిక నిపుణులు , మరియు బహుముఖ ప్రజ్ఞాశాలి అభిషేక్ సింగంశెట్టి గారు అవగాహన కల్పించడం జరిగినది. సాయి వికాస్ స్కూల్ నందు జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి వీరా స్వామి, ప్రిన్సిపల్ శ్రీకాంత్, తి వీ సుభాని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## బడి బయట విద్యార్థులను బడిలో చేర్చాలి : ఎంఇఒ

చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని ఆర్ వి ఎస్ సి ఎస్ హై స్కూల్ క్లస్టర్ సమావేశంలో చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి బి సత్యనారాయణ సింగ్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యలో బడి మానేసిన విద్యార్థిని విద్యార్థులను తిరిగి మరల బడిలో చేర్పించాలని తెలిపారు. పాఠశాల నిర్వహణలో భాగంగా తరగతి వారీగా మోడల్ లెసన్ చెప్పించడం జరుగుతుంది ఉపాధ్యాయుల అభిప్రాయాలు సేకరించటం బోధనోపకరణాలు వినియోగించడం లో మెళకువలు, కృత్యాధార బోధన, జాదు పితారా మోడల్స్ వినియోగించడం వంటి అంశాలన్నీ ఈ క్లస్టర్ సమావేశంలో క్షుణ్ణంగా నేర్చుకోవాలని బినీలివి గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి శిక్షణలో భాగంగా డిసెంబర్ 5 నుంచి జరిగే 100 రోజుల కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి విద్యార్థులకు మినిమం లెవెల్స్ వచ్చేలా చేసి అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దేల కృషి చేయాలని తెలిపారు, నీలివి మరియు టరల్ శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ తగు శిక్షణా అంశాలను సూచించడం జరిగింది. ఈ క్లస్టర్ సమావేశంలో శిక్షణ పొందిన అంశాలను పాఠశాల స్థాయిలో అమలు చేయాలని తెలిపారు.క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ షేక్ జమీర్ బాషా.హైస్కూల్ క్లస్టర్ సెక్రటరీ ఉసా సుబ్బారావు క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చిలకలూరిపేట నియోజకవర్గ నూతన బిజెపి కార్యాలయం ప్రారంభం

చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ ఆధ్వర్యంలో నూతన బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి మేకల హనుమంతరావు విచ్చేసి చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఇంకా ఇలాంటి పెద్ద పెద్ద కార్యక్రమాలు గొప్పగా చేయాలని ఇదే దృఢ సంకల్పంతో పార్టీని ముందుకు నడిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్, పల్నాడు జిల్లా ఇంచార్జ్ కొక్కెర శ్రీనివాసరావు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడు కోటా పవన్ కుమార్ గాంధీ,పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా సెక్రెటరీ గట్టా హేమ కుమార్, పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పరంకుశం శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు, పల్నాడు జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు అలోకం సుధాకర్ బాబు, ఒంగోలు జిల్లా ఇన్చార్జి రవిశంకర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ వల్లెపు కృపారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్,హనుమాన్ సింగ్,మీడియా ఇన్చార్జి రావిక్రింది రామకృష్ణ,బండారు నాగరాజు,బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు నరవయ్య హనుమాన్ సింగ్ బిజెపి సీనియర్ నాయకులు , బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బాస్కెట్ బాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎన్నికైన వేద విద్యార్థి



చిలకలూరిపేట, నవంబర్ 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట స్థానిక వేద పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల అనగా అక్టోబర్21 2025 న జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలు అండర్ 14 ,17 విభాగాలలో పోటీలు నిర్వహించగా గుంటూరు జిల్లా జట్టులో వేద విద్యార్థి కె ప్రభాకర్ అండర్ 17 క్యాటగిరిలో ఎంపికై ,తదుపరి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు. ఈ పోటీలు ఈనెల అనగా నవంబర్ 21 ,22, 23 తేదీలలో నూజివీడులోని బి ఐ ఎస్ సి బి ఎస్ ఈ పాఠశాలలో జరిగే పోటీలకు సిద్ధమవుతున్న ప్రభాకర్ ను పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఒకవైపు విద్యలో రాణిస్తూ క్రీడల పట్ల ఆసక్తితో రాష్ట్ర స్థాయి వరకు వెళ్లినటువంటి ప్రభాకర్ ను వారి తల్లిదండ్రులను అభినందించారు .అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి క్రీడలు అనేవి మానసిక ఆరోగ్యాన్ని శారీరిక ఆరోగ్యాన్ని కలుగచేస్తాయి కె ప్రభాకర్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## 'పుడా' చైర్మన్‌గా చిరుమామిళ్ల



నరసరావుపేట,నవంబర్ 22 ప్రభాతవార్త :పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా మాచర్ల నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబును కూటమి ప్రభుత్వం నియమించింది. మధుబాబు మాచర్ల నియోజకవర్గంలో కీలక టిడిపి నాయకునిగా ఉన్నారు. తన మీద నమ్మకంతో కూడా చైర్మన్ గా అవకాశం కల్పించిన నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. పుడా చైర్మన్ గా నియమితులైన మధుబాబును పల్నాడు జిల్లాకు చెందిన పలువురు కూటమి నాయకులు అభినందనలు తెలిపారు.

## సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నరసరావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త : నరసరావుపేటలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. సత్యసాయి బాబా ఆదర్శాలను అనుసరించి సేవా భావాన్ని ప్రజల్లోకి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సత్యసాయి భక్తులు, శ్రీ సత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో 150 మందికి పైగా ఉచిత భోజనం అందజేశారు. భక్తులు, స్వయంసేవకులు, స్థానిక పౌరులు భారీ సంఖ్యలో పాల్గొని, సత్యసాయి బాబా జీవిత చరిత్ర, ఆయన సేవా ఆదర్శాల గురించి ఎమ్మెల్యే వివరించి. కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు మనకు ఒక వరం. ఆయన బోధనల్లో అన్నదానం ప్రధానమైనది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెంచుతాయన్నారు. పేదలకు, అవసరమైనవారికి భోజనం అందించడం ద్వారా మనమూ ఆయన మార్గంలో నడవాలని అన్నారు. ఆయన అన్నదానం కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, దీనిని రోజువారీ ప్రవాసంగా మార్చాలని డాక్టర్ అరవింద బాబు సూచించారు



## సమాచార హక్కు చట్టం 2005 అవగాహన ర్యాలీ

నకరికల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త ::నరసరావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం సమాచార హక్కు చట్టం అమలులోనికి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిడిపిఓ కాంత కుమారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంత కుమారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి అధికార యంత్రాంగంతో పారదర్శకత మరియు జవాబుదారితనం ప్రతి ఉద్యోగి తన పరిధిలో ఉన్న సమాచారాన్ని అభ్యర్థించిన వారికి అందజేయాలని, బాధ్యతగా ఉండాలన్నారు. వ్యక్తిగత వివరాలు వెల్లడించకుండా సున్నిత అంశాలను వెల్లడించకుండా అవసరమైన సమాచారాన్ని మాత్రమే ఈ చట్టం ద్వారా అందించాలని సూచించారు. చట్టంలో ఉన్న ప్రాథమిక సమాచారం మరియు సెక్షన్ల గురించి వివరించారు. అనంతరం జొన్నలగడ్డ మరియు ములకలూరు సెక్టార్ కార్యకర్తలచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సాయి సిబ్బందిగా పనిచేస్తున్న పి. జ్యోష్ణ మేరి గోల్డ్, ఎం. వాణి, జి. పార్వతి, ఎం. జోజమ్మ, మరియ కుమారి, ఎస్కె గౌస్య, ఎస్.కె. షమ్మీ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.




## హత్య కేసులో నిందితుల అరెస్టు

నరసరావుపేట క్రైమ్, నవంబర్ 22 ప్రభాతవార్త : స్వల్ప వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తిని కాళ్లు, చేతులతో దాడి చేసి హతమార్చిన కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు నరసరావుపేట డిఎస్పి ఎం. హనుమంతరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతుడు ఈపూరు మండలం అంగులూరు గ్రామానికి చెందిన అచ్చు కట్లరాంబాబు ఈనెల 10వ తేదీ సాయంత్రం వినుకొండ పట్టణంలో నిందితులు ఓ మద్యం షాపు వద్ద ఉండగా, దారిన పోతూ ఉమ్మి వేశాడని దాంతో తమను చూసే ఉమ్మి వేసినట్లు నిందితులు భావించి వాగ్వాదానికి దిగారన్నారు. ఈ నేపథ్యంలో మృతుడు రాంబాబు నిందితులలో ఒకరిపై ఓ దెబ్బ వేయడంతో నిందితులు నలుగురు రాంబాబుపై విచక్షరహితంగా కాళ్లు చేతులతో దాడి చేశారన్నారు. తీవ్ర గాయాలు పాలైన రాంబాబు చికిత్స నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా, చికిత్స పొందుతూ ఈనెల 13వ తేదీన మృతి చెందాడని తెలిపారు. నిందితులు కొట్టిన దెబ్బలు గుండె, లివర్ లపై తగలడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. ఈ ఘటన సంబంధించి సిసి ఫుటేజ్ సహాయంతో నిందితులను శనివారం ఉదయం అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులలో ఇద్దరు మైనర్లు కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో వినుకొండ పట్టణ సీఐ బలగాని ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



## 25 నుంచి కృష్ణవేణి కళాశాలలో వాలీబాల్ పోటీలు

నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త ::ఈ నెల 25, 26, 27 తేదీలలో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆచార్య నాగర్జున యూనివర్సిటీ అంతరకళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు మరియు యూనివర్సిటీ సెలెక్షన్స్ నిర్వహించనున్నట్లు కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన ఇన్విటేషన్ ను ఆవిష్కరించారు. ఈ వాలీబాల్ పోటీలను చిలకలూరిపేట నియోజక వర్గ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఏ.ఎన్.యూ. రెక్టార్ ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ టోర్నమెంట్ కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి అన్ని అనుబంధ కళాశాలలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు పాల్గొన్నారు.



## ఎస్ ఎస్ అండ్ ఎన్ కళాశాలలో ఘనంగా ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు

నరసరావుపేట,నవంబర్ 22 ప్రభాతవార్త : ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో శనివారం ఘనంగా 77 వ ఎన్ సి సి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎమ్మెస్ సుధీర్ అధ్యక్షత వహించారు. ఎన్. సి. సి ఆఫీసర్ మేజర్ బి ఎస్ ఆర్ కె రాజు కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. లెఫ్ట్ నెంట్ కన్నల్ పరయర్, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్



నాగసరపు సుబ్బరాయ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరించి, ఎన్సిసి క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. వారు మాట్లాడుతూ యువతీ యువకులు ఎన్సీసీలో చేరి దేశ సేవలో తమ వంతు పాత్ర పోషించాలని వారు పిలుపునిచ్చారు. శారీరక,[illegible] ఆరోగ్యంతో పాటు మానసిక పరిపక్వత,ఐక్యత,సేవాభావం అలవాటు అవుతుందన్నారు. కళాశాలలో ఎన్సిసి క్యాడేట్స్ కోసం ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస సాయి సుబేదార్ రమేష్ పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ

వినుకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త: పట్టణంలోని ఏబిఎం కాంపౌండ్‌కు చెందిన లగడపాటి వెంకట్రావు కుమారుడు లగడపాటి అంజయ్య గృహం నందు ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసిన స్వామివారి ఆశీస్సులు,తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవాలని కోరుకున్నారు.



## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ,ఉపాధి కల్పన

వినుకొండ,నవంబర్22,ప్రభాతవార్త: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న ఉచిత శిక్షణ,ఉపాధి కల్పనను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఈ మేరకు ఉచిత శిక్షణ,ఉపాధి కల్పనకు సంబంధించిన బ్రోచర్‌ను పట్టణంలోని కొత్తపేట నందు గల చీఫ్‌విప్ కార్యాలయం నందు జీ.వీ శనివారం ఆవిష్కరించారు. నూజెండ్ల రోడ్డు నందు గల ప్రభుత్వ డిగ్రీ కాలేజి నందు డొమెస్టిక్ డేటా ఆపరేటర్,జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులకు పది,ఇంటర్ విద్యార్హత కలిగిన యువతకు శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తమ్మాజీరావు,అడిషన్ జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్ని విచ్చలవిడిగా దోపిడి చేసిన వైకాపా: జీ.వీ,మక్కెన

వినుకొండ,నవంబర్22,ప్రభాతవార్త: ప్రజల్ని విచ్చలవిడిగా దోపిడి చేసిన వైకాపా అధికారంలో ఉన్నప్పుడు కనీసం రోడ్లపై ఉన్న గుంతలను కూడా పూడ్చలేదని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని కారంపూడి ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను పూడ్చే మరమ్మత్తు పనులను డీసీసీబీ ఛైర్మన్ మక్కెనతో కలసి జీ.వీ శనివారం ప్రారంభించారు. జీ.వీ మాట్లాడుతూ ఐదేళ్ళ వైకాపా పాలనలో రాష్ట్రంలో ఒక్క కొత్త రోడ్డు కూడా వేయలేదన్నారు. కనీసం పాత రోడ్లకు మరమ్మతులు కూడా చేయలేదన్నారు. దీంతో అధ్వానంగా ఉన్న రోడ్లపై ప్రజలు ప్రయాణం చేయలేక నానా ఇబ్బందులకు గురయ్యారని విమర్శించారు. ప్రజలకు మంచి పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చెప్పారు. ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు విడుదల చేసి రహదారుల అధ్వాన స్థితి పూర్తిగా మార్చామన్నారు. గుంతలు లేని రహదారులు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,కూటమి నాయకులు,ఆర్అండ్‌బి,పంచాయితీరాజ్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నెస్పీ కెనాల్‌పై వంతెన ప్రారంభించిన జీ.వీ

వినుకొండ,నవంబర్22,ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్నెస్పీ పెరుమాళ్లపల్లి మేజర్ కెనాల్‌పై నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు డీసీసీబీ ఛైర్మన్ మక్కెనతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ 20 ఏళ్ళకుపైగా నిర్మించిన కాలువపై వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదాన్ని పొంచి ఉందని,ప్రజలు,వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే రూ.20లక్షలు నిధులు కేటాయించి నూతన వంతెన నిర్మించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన పనిచేస్తుందని పట్టణంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని జీ.వీ పేర్కొన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా ప్రజాదర్బార్ కార్యక్రమంలో తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన,మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 30న ఉచిత నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్

వినుకొండ,నవంబర్22,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ నందు ఈ నెల 30వ తేదిన ఉచిత నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు శ్రీ సాయి మధుర ఎడ్యుకేషనల్ సొసైటీ కావూరి సాయికుమార్ తెలిపారు. ఆసక్తి గల 3 నుంచి 8వ తరగతికి చెందిన విద్యార్థులు ఎలాంటి ఫీజు చెల్లించకుండా పరీక్షకు హాజరు కావచ్చన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని పూర్తి వివరాలకు సెల్: 9966655617,9490035486 సంప్రదించాలని తెలిపారు.



## పేదలకు ఆర్థిక సహాయం

సత్తెనపల్లి టౌన్ నవంబర్ 22ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలోని ఫణిదం సొసైటీ పక్కన సాయిబాబా మందిర్ వద్ద కార్తీకమాసం సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు .ప్రతి సంవత్సరం జరుగుతుందని గంజి వీరాస్వామి తెలిపారు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమం ప్రముఖ పోలీస్ శాఖ, న్యాయవాదులు, వ్యాపారవేత్తులు, వ్యక్తులు సహాయ సహకారంతో పేదలకు సేవలందిస్తున్నామని తెలిపారు కబ్బయ్య గంజి వీరాస్వామి ఆధ్వర్యంలో కార్తిక మాసం సేవా కార్యక్రమంలో పలువురికి ఆర్థిక మరియు ఇతర వస్తువులు సహాయాన్ని అందించారు. దీనికి సభా అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు వ్యవహరించారు. చేనేత కుటుంబంలో జన్మించిన గంజి వీరాస్వామి సేవలు వెలకట్టలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిన్నమనేని పాములయ్య, బగ్గి నరసింహారావు,గద్దె చలమయ్య,ధరణికోట విమల,మారెళ్ళ మల్లేశ్వరరావు,వంగర శ్రీనివాసరావు, చట్టు శ్రీనివాసరావు,ఫణిదరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



## బాలల హక్కులను కాపాడుదాం...

పెదకూరపాడు నవంబర్ 22 ప్రభాతవార్త: మండల పరిషత్ ఆఫీసులో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో బాలల హక్కులు మరియు పిల్లలు యువతపై జరుగుతున్న హింసపై జిఓ,ఎన్జీవో ప్రతినిధులతో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత తందు లక్ష్మణ్ వహించారు. ముఖ్యఅతిథిగా గుడ్ షెఫర్డ్ సంస్థ మిషన్ డెవలప్మెంట్ ఆఫీసు మేనేజరు సంజయ్ విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే బాలల హక్కులు కాపాడు వచ్చును అన్నారు. మా సంస్థ 74 దేశాల్లో బాలల హక్కుల పై మహిళల హక్కులపై పనిచేస్తుందన్నారు.పెదకూరపాడు తహసిల్దారూ ధనలక్ష్మి విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రభుత్వం ,స్వచ్ఛంద సంస్థలతో పాటు తల్లిదండ్రులకు కూడా పిల్లలపై బాధ్యత ఉండాలన్నారు. మండల పరిషత్ అధికారి సాయి లీల మాట్లాడుతూ పిల్లలు ఇంటర్నెట్ దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు . ఐక్యరాజ్యసమితి పిల్లలకు కొన్ని ప్రత్యేకమైన హక్కులు కల్పించిందన్నారు. రిసోర్స్ పర్సన్ గా బచ్పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతి రావు మాట్లాడుతూ ఈ సమాజంలో పిల్లలు ముఖ్యంగా నాలుగు విధాల సమస్యలకు గురవుతున్నారు. చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటరమణ , సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటోధ జన చైతన్య సమితి నుండి దాసరి బెన్ని బాబు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వీఆర్వోలు,వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, సమస్త సిబ్బంది సిస్టర్ స్మిత, దిలీప్ ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## లెప్రసీ అనుమానితుల సర్వే ప్రక్రియను పరిశీలించిన స్టేట్ టీమ్ సభ్యులు

యడ్లపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో లెప్రసీ వ్యాధి అనుమానితుల సర్వే ప్రక్రియను స్టేట్ టీమ్ సభ్యులైన సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ జె ఉషారాణి, జూనియర్ మెడికల్ అధికారి డాక్టర్ ఎన్ జయరామ కృష్ణ శనివారం క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసీ వ్యాధి అనుమానితుల సర్వే అమలును ప్రాధమిక వైద్యాధికారి పి భరద్వాజ మరియు డాక్టర్ ఎమ్ ప్రభాకరరావులను అడిగి తెల్సుకున్నారు. తదుపరి కారుచోల, యడ్లపాడు ఆరోగ్య ఉప కేంద్ర ఒకటిలో జరుగుతున్న ఇంటింటి సర్వే పురోగతిని పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలు అందించారు. అట్లే గ్రామ ప్రజలకు సర్వే గురించిన అవశ్యకత గురించి వివరించారు. ప్రతి రోజు సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు పరీక్షలుచేసి వ్యాధి నిర్ధారించాలని, ఆన్‌లైన్ నప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ విభాగము నుండి బి ప్రభాకరరెడ్డి, డిపిఎమ్‌వో జెవి రమణారావు, అధికారులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి పటిష్ట కార్యాచరణ
### --గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

తాడేపల్లి,నవంబర్ 22,ప్రభాతవార్త : జిల్లాలో మత్స్య సంపదను వృద్ధిచేసి మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు.శుక్రవారం తాడేపల్లి పట్టణంలోని సీతానగరం పడవల రేవు వద్ద ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా,జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రకాశం బ్యారేజ్ జలాశయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి చేపపిల్లలను విడుదల చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్లో వ్యవసాయ,ఉద్యాన,పశు సంవర్ధక,మత్స్యరంగాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా విత్తనం నుంచి మార్కెటింగ్



వరకు డిమాండ్ ఉన్న ఉత్పత్తులు వృద్ధి చేయడానికి మత్స్యకారులకు అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ప్రకాశం బ్యారేజ్ జలాశయంలో 23లక్షల 50వేల చేప పిల్లలను విడుదల చేశారు.జిల్లాలోని 202గ్రామాల మంచినీటి చెరువుల్లోనూ,మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు,రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు అభివృద్ధి చెందాలన్నారు.కలెక్టర్ తమీమ్ అన్సారియా,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ జిల్లాలో 6మత్స్యకారుల సహకార సంఘాలకు నూరుశాతం రాయితీతో మంజూరు చేసిన రూ.10,11,978ల చెక్కును అందించారు.పలువురు మహిళా మత్స్యకారులు గుంటూరు వెన్‌లాక్ మార్కెట్‌లోని చేపల మార్కెట్లో కనీస సౌకర్యాలు లేక చేపలు విక్రయించే దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు తెలియజేయగా,పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్,జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు భూశంకర్,ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరీ,ఎంపిటిసీ శివకుమారి,ఎంపిపి కృష్ణ,తహశీల్ధార్ సీతారామయ్య,టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు,రూరల్ మండల అధ్యక్షులు దాసరి కృష్ణ,మత్స్యకారులు పాల్గొన్నారు.

## సబ్‌జైలును తనిఖీచేసిన సీనియర్ సివిల్ జడ్జి

రేపల్లె, నవంబరు 22,ప్రభాతవార్త:పట్టణంలోని సబ్ జైలును శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు,సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌పిడి వెన్నెల తనిఖీ చేశారు. ఖైదీల గదులను,ఖైదీలకు



అందజేసే ఆహార పదార్థాలను పరిశీలించారు. పరిసరాలను గమనించారు.ఖైదీల కేసుల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సౌకర్యాల గురించి ఖైదీలకు ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జైలు,పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు పెంచాలి

రేపల్లె,నవంబరు 22,ప్రభాతవార్త:రైస్ మిల్లుల ముఠా కార్మికుల కూలి రేట్లు పెంచాలని సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు.శనివారం రేపల్లె సిఐటియు కార్యాలయంలో జరిగిన రైస్ మిల్లు ముఠా వర్కర్స్,డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధిగా కార్మికులకు పిఎఫ్,గ్రాడ్యూటీ,బోనస్,ఇఎస్ఐ అమలు చేయాలన్నారు.దేశ వ్యాప్తంగా కార్మికుల కొనుగోలు శక్తి సన్నగిల్లుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల వేతనాలు,కూలి రేట్ల కంటే రోజు వారీ నిత్యావసర వస్తువుల ధరలు 100 శాతం పెరుగుతున్నాయన్నారు.అసంఘటిత రంగంలో పనుల వలన కార్మికులు అనారోగ్యంపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వైద్యశాలల ఖర్చులు పెరుగుతున్నాయన్నారు. రేపల్లె డివిజన్ పరిధిలో సమస్యలు




ఎదుర్కొంటున్న కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని మణిలాల్ కోరారు.కార్మికులకు సరిపడా ఆహారం,ఆరోగ్యం,గృహ అవసరాలకు అవసరమైన వేతనాలు సమకూరినప్పుడే సంక్షోభాలు తలెత్తవని ఆయన అభిప్రాయపడ్డారు.రైస్ మిల్లు కార్మికులకు అండగా సిఐటియు ఉంటుందని ఆయన చెప్పారు. రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాకా సుబ్బారావు,కార్యదర్శి యు.రామకృష్ణ ప్రసాద్,కోశాధికారి నాగమల్లేశ్వరరావు,నాయకులు ఎం.శ్రీను,మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## 24 నుంచి నైపుణ్యంపై శిక్షణా తరగతులు

రేపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త:పట్టణంలోని అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుకు అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి ఎం.మాధవి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్,ఆ పైన చదివి 18-35 సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులను అర్హులుగా నిర్ణయించామన్నారు. సోమవారం నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని ఆమె పేర్కొన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు కో ఆర్డినేటర్ సిహెచ్.రవికుమార్‌ను (9032384374) సంప్రదించాలని మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవిచంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఆవాస్ ప్లస్ సర్వే చేయించుకోవాలి

నిజాంపట్నం,నవంబరు 22,ప్రభాతవార్త:ప్రతి లబ్ధిదారుడు ఆవాస్ ప్లస్‌కు సంబంధించి ఈ నెల 30వ తేదీ లోపు సర్వే చేయించుకోవాలని నిజాంపట్నం ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని బావాజీపాలెంలో ఆవాస్ ప్లస్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో ఎవరైతే ఇల్లు నిర్మించుకోవాలనుకుంటున్నారో అటువంటి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు అందుతాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న పూరిళ్ళు లేదా రేకుల షెడ్డు లేదా పెంకుటిల్లు లేదా ఖాళీ స్థలాలు ఉన్న వారిని ఈ సర్వేలో నమోదు చేస్తామని ఆమె చెప్పారు.మండలంలో 19 మంది సర్వేయర్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీచేశామని నాగలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ లక్ష్మీనారాయణ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవికిషోర్,నిజాంపట్నం మండల బిసి సెల్ అధ్యక్షుడు గాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి బలమైన స్థంభాలుగా ఎదగాలి
### -సెషన్స్ జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి

పొన్నూరు, నవంబరు 22,ప్రభాతవార్త: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని, దేశానికి బలమైన స్థంభాలుగా ఎదగాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్-కమ్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. సంవిధాన దివాస్ సందర్భంగా కాన్స్టిట్యూషన్ వీక్ సెలబ్రేషన్స్-2025లో భాగంగా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా, గుంటూరులోని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఏఎల్ఎస్ఏ నూతన మాడ్యూల్-అవగాహన శిబిరంను శనివారం గనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసంఘిటత రంగ కార్మికుల హక్కులు, డ్రగ్ దుర్వినియోగం నివారణ, మోటార్ వాహనాల చట్టం-1988, యాంటీ



ర్యాగింగ్ వంటి సామాజిక, నాయయ సంబంధిత కీలక అంశాలపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి బి.సాయి కళ్యాన్ చక్రవర్తి మాట్లాడుతూ చట్టాల మీద ప్రతి పౌరుడికి అవగాహన ఉండడం అత్యంత ముఖ్యమన్నారు. చట్టాలను తెలుసుకోవడం వల్లే తమ హక్కులు, బాధ్యతలు ఏమిటో ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకోగలరన్నారు. ప్రతి భారతీయుడికి భారత రాజ్యాంగం మన హక్కులు, స్వేచ్ఛలు, విలువలను కాపాడే జీవనశైలిని నేర్పుతుందన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు. ఆ బాధ్యతను గుర్తించి కష్టపడి చదవాలన్నారు. అదేవిధంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కష్టపడితేనే మంచి గుర్తింపు, మంచి ఐడెంటిఫికేషన్ లభిస్తుందన్నారు. ప్రజలకు సహాయం చేసే మనసు ఉన్నవారే నిజమైన న్యాయవాదులు, నిజమైన సేవకులు అవుతారన్నారు.శ్రద్ధతో పనిచేసే, సేవా భావం ఉన్న కష్టపడే విద్యార్థులు లీగల్ ప్రొఫెషన్‌లో వెలుగులు నింపగలరని ఆయన హితవు పలికారు. మరో ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కమ్ సివిల్ జడ్జి సయ్యద్ జియౌద్దీన్ మాట్లాడుతూ జనసామాన్యానికి ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, మహిళల-పిల్లల రక్షణ పథకాలపై సమగ్రంగా వివరించారు. మొదటి అడిషనల్ సివిల్ జడ్జి వై.గోపాలకృష్ణ , జిల్లా కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## వచ్చే నెల 6న ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు

పొన్నూరు, నవంబరు 22,ప్రభాతవార్త: ఏపిఎన్జీవో అసోసియేషన్, పొన్నూరు తాలూకా యూనిట్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎన్నికల అధికారి బి.కృష్ణకిషోర్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం పొన్నూరు, పెదనందిపాడు, కాకుమాను మండలాలకు కలిపి పొన్నూరు తాలూకా యూనిట్‌కు ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా 26వ తేదీన సాయంత్రం 5గంటల వరకు



ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. 29న మధ్యాహ్నం 2గంటలకు నామినేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. డిసెంబర్ 6వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 3గంటలకు వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ పోలింగ్‌ను అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయం ఆవరణలో జరుగుతుందన్నారు. ఎన్నికల కాపీ షెడ్యూల్‌ను పొన్నూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి గారపాటి శ్రీనివాసరావు, అగ్రికల్చర్ కార్యాలయం నోటీస్ బోర్డులో ఉంచామన్నారు. అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా ఎస్‌పిఎస్ సూరి, అబ్జర్వర్‌గా షేక్ జానీబాషాలను జిల్లా కార్యవర్గం నియామకం చేసినట్లు చెప్పారు.

## ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా ఎండి ఫారుక్ షుబ్లి

పొన్నూరు, నవంబరు 22,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఛైర్మన్గఆ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ఫారుక్ షుబ్లిని నియమించడం పట్ల మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పొన్నూరుకు సంబంధించిన మైనార్టీ నాయకులు పలువురు షుబ్లీని



కలిసి అభినందనలు తెలిపారు. ఉర్దూ అకాడమీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎంపిడి ఫారుక్ షుబ్లి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఛైర్మన్‌గా నియమించారని, తన పదవికి వన్నె తెచ్చేవిధంగా పనిచేస్తానని చెప్పారు. షుబ్లిని కలిసినవారిలో మైనార్టీ నాయకులు పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ సుల్తాన్ తదితరులున్నారు.

## ఉన్నత పాఠశాలల సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాలు

కాకుమాను, నవంబర్22 ,ప్రభాతవార్త: మండల కేంద్రం కాకుమాను ఉన్నత పాఠశాల లో జరుగుతున్న ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాలల సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాలను మాండల



విద్యాశాఖ అధికారి కె యఫ్ కెన్నడి శనివారం సందర్శించడం జరిగినది. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అజెండా అంశాలను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చర్చించుకొని (యస్ ఏ 1) పరీక్షా ఫలితాలను సమీక్షించుకొని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా విద్యా బోధన జరగాలని, పదో తరగతి విద్యార్థులను రాబోయే పరీక్షల కోసం వందరోజుల యాక్షన్ ప్లాన్ ఏ విధంగా అమలు చేయాలో మరియు సి ,డి గ్రేడ్ పిల్లలను మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే విధంగా చదివించాలని, అంశాలను గురించి చర్చించుకొని ఒక యాక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అశోక పాఠశాల సిబ్బంది సేవలు ప్రశంసనీయం

పెదనందిపాడు, నవంబర్ 22, (ప్రభాతవార్త) ప్రతి వ్యక్తి పరోపకార మనసు కలిగి ఉంటే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని. బడుగు బలహీన వర్గాల వారికి పెదనందిపాడు రోటరీ క్లబ్ వారు. అశోక పాఠశాల సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పెదనందిపాడు ఎస్ఐ. అద్దంకి మధు పవన్ అన్నారు. పెదనందిపాడు రోటరీ క్లబ్ వారు పెదకాకానిశంకర్ కంటి ఆసుపత్రి. జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లు



చేయించుకున్న వారికి శనివారం కళ్ళు పరీక్షలు కళ్ళజోళ్ళు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా స్థానిక అశోక హైస్కూల్లో ఏర్పాటు చేసిన సభలో ఎస్ ఐ మధు పవన్ పాల్గొని కళ్ళజోళ్ళు అందజేశారు. శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్ రమ్య. డాక్టర్ ప్రియాంకలు మాట్లాడుతూ. ప్రతి వ్యక్తి తమ కళ్ల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. నేత్రదానం చేయటం వల్ల వారి జన్మ ధన్యమవుతుందన్నారు. నేత్రదానం చేసిన వారికి కంటిలో చిన్న పొర మాత్రమే తీసుకెళ్లిన డాక్టర్లు అవసరమైన వారికి దాన్ని అమర్చడం వలన వారికి కంటి చూపు రావడానికి దోహదం చేసిన వారు అవుతారని .మరణించిన వారి కళ్ళు మరొకరి కి చూపు రావటానికి కారణం అవటం నేత్రదానం చేసిన వారికి వారి బంధువులకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. రోటరీ క్లబ్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పోపూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత నెలలో క్యాంపు నిర్వహించినప్పుడు తుఫాన్ కారణంగా కొంతమంది కంటి బాధితులు శిబిరానికి రాలేకపోయారని అందువల్ల రోటరీ క్లబ్ వారు 29వ ఉచిత వైద్య కంటి శిబిరంగా ఈరోజు కూడా శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో వందమందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి 40 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేశారు అన్నారు. గత 18 సంవత్సరాలుగా పెదనందిపాడు రోటరీ క్లబ్ ద్వారా ఇప్పటివరకు 29 ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 12 వేలమంది పేద వారికి కంటి పరీక్షలు నిర్వహించి అందులో ఇప్పటివరకు 6 800 మందికి శంకర్ కంటి ఆసుపత్రి ద్వారా కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఫాస్ట్ అధ్యక్షులు గూదూరు వీరయ్య చౌదరి. శంకర్ కంటి ఆసుపత్రి క్యాంప్ ఇన్చార్జి నాగబాబు. ఆసుపత్రి సిబ్బంది. అశోక పాఠశాల డైరెక్టర్ నాగేశ్వరమ్మ. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అశోక పాఠశాలకు చెందిన పలువురు స్కౌట్ విద్యార్థులు పేషెంట్లకు సేవలందించారు.

## శ్రీరామనామ క్షేత్రంలో బాలబాలికలకు పోటీలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 22,ప్రభాతవార్త : స్థానిక శ్రీరామనామ క్షేత్రంలో 99వ శ్రీరామకోటి మహోత్సవ బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 8నుంచి 12వ తేది వరకు నిర్వహించనున్న క్రమంలో నవంబర్ 30 ఆదివారం ఆలయ ట్రస్టీలు రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్ రావు దంపతుల పర్యవేక్షణలో చిన్నారి బాలబాలికలకు భగవద్గీత,దాశరథి శతకం,హనుమాన్ చాలీసా,కంఠస్థ పాటల పోటీలు,భక్తిపాటలు,చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించున్నట్లు నగరంలోని అన్ని పాఠశాలలకు కరపత్రాలు పంపామని పాల్గొని 24-11-2025లోపు సంప్రదించాలని ఇతర వివరాలకు 98857 90942నందు సంప్రదించగలరని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

గుంటూరు విద్య, ప్రభాతవార్త : హిందూ ఫార్మసీ కళాశాలలో 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి నాగభూషణం మాట్లాడుతూ




టీకాలకు మద్దతుదారులుగా ఫార్మసిస్టులు అనే నేపథ్యంతో ఫార్మసీ వారోత్సవాలు నవంబర్ 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరిగాయని తెలిపారు. వారోత్సవాల్లో తొలి రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పరియోజన నోడల్ ఆఫీసర్ ఏ. హరికృష్ణ , ఇండియన్ ఫార్మ సూటికల్ అసోసియేషన్ అమరావతి బ్రాంచి సెక్రటరీ డాక్టర్ పి నాగరాజు తదితరులు హాజరయ్యారు. విద్యార్థులకు ఆయా అంశాలు పట్ల అవగాహన కల్పించారు. కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన్ రావు మాట్లాడుతూ ఫార్మాసిస్టులు ప్రజలకు అవగాహన కల్పించడంలో సందేహాలను నివృత్తి చేయడంలో సకాలంలో టీకాల వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో విద్యార్థులు ఎంతో చురుకుగా పాల్గొన్నారు. చివరి రోజు శ్రేష్ఠ హాస్పిటల్ కార్పొరేట్ హెడ్ ఫార్మసీ విభాగాధిపతి బత్తుల ప్రణీత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు టీకాలు వాటి ఆవశ్యకత గురించి వివరించారు .కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రత్యూష, ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి .సీతారామయ్య వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన నిందితుడిని గుర్తించిన పోలీసులు

తెనాలి మున్సిపాలిటీ, నవంబర్22(ప్రభాతవార్త): పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యానాది కాలనీ కి చెందిన కందుకూరి ఉష(38)పై గత గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువతిని స్థానికులు మెరుగైన వైద్య నిమిత్తం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారి విచారణలో



గాయపడిన కందుకూరి ఉష పై కత్తితో దాడికి దిగిన వ్యక్తి ఆమెతో సహజీవనం చేస్తున్న విజయ్ గా గుర్తించినట్లు వన్ టౌన్ సిఐ మల్లికార్జున రావు పేర్కొన్నారు. నిందితుడు విజయ్ గతంలో నందిగామలో కూడా ఓ వ్యక్తిని హతమార్చాడని, ఇప్పుడు కూడా మరో వ్యక్తితో ఉంటుందన్న కోపంతో ఆమెపై కత్తితో దాడి చేశాడని తెలిపారు. మహిళపై హత్యాయత్నం కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు ఘటన జరిగిన ఇంటిని డిఎస్పి బి జనార్దన్ రావు సిఐ మల్లికార్జునరావు పరిశీలించి స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆమెతో సహజీవనం చేస్తున్న విజయ్ ఈ దాడికి పాల్పడినట్లు తెలిసిందని,డిఎస్పి తెలిపారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి బి జనార్దన్ రావు మాట్లాడుతూ దాడికి గురైన మహిళ తన భర్త నుండి విడిపోయి విడిగా జీవిస్తూ విజయ్తో కలిసి సహజీవనం చేస్తుందని మా విచారణలో తెలిసిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటాలు చేయాలి

కొల్లిపర,నవంబరు 22 ప్రభాతవార్త: కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకొస్తోందని వాటిని రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటాలు చేయాలని ఏపి రైతు




సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపరలో పంచాయతీ కార్మికులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కుల వ్యతిరేక విధానాలపై సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు.కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జయప్రద,కో కన్వీనర్ మల్లోల రమేష్,సీఐటీయూ నాయకులు ఏసుపాదం ,కుమారి,కె.సీతమ్మ,రమణ,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను వినియోగించుకోండి..ఆర్థిక పరిస్తితిని మెరుగు పర్చుకోండి: డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి

కొల్లిపర,నవంబరు 22 ప్రభాతవార్త: బ్యాంకు రుణాలను సక్రమంగా వినియోగించుకుని తమ ఆర్థిక పరిస్థితి మెరుగు పర్చుకోవాలని డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి అన్నారు.శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో యానిమేటర్లు,పొదుపు సంఘాల సభ్యులకు ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి బ్యాంకు



రుణాలపై తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా 729 గ్రూపులకు 42 కోట్ల 64 లక్షల రూపాయలు రుణాలుగా ఇవ్వటం జరిగిందన్నారు.స్త్రీనిధి ద్వారా కూడా 266 గ్రూపులకు 5 కోట్ల 14 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు.డ్వాక్రా గ్రూపు సభ్యులు స్త్రీనిధిలో కూడా పొదుపు చేసుకోవాలన్నారు.సమావేశంలో సీసీలు విజయకుమార్,మధు,పూర్ణయ్య,ఎస్ఎంఏ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య

వేమూరు నవంబరు 22 (ప్రభాతవార్త) : రేపటి కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అమృతవాణి తెలియజేశారు. ఈసీసీఇ డే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చావలి 5 అంగన్‌వాడీ కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరంలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా వారికి ఆటపాటలు విలువలతో కూడిన విద్యార్థించడం జరుగుతుందన్నారు. అదే విధంగా విద్యార్థులు అర్థం చేసుకునే విధానంలో విద్యను అందించడంతో పాటు మంచి పౌష్టికాహారాన్ని



కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' పనులను గుర్తించాలి: ఎంపీడీవో రవికుమార్

వేమూరు నవంబరు 22 (ప్రభాతవార్త) : ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు ముందుగానే ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించాలని ఎంపీడీవో రవికుమార్




తెలియజేశారు. శనివారం స్థానిక గ్రామ పంచాయితీ వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో భాగంగా చేపట్టాల్సిన పనులను ముందుగానే గుర్తించి గ్రామసభ తీర్మానం చేయాలని వివరించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది గుర్తించిన పనుల వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సజ్జ శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, ఎనర్జీ ఎస్ ఏపీవో సత్యకిషోర్, పంచాయితీ జేఏ గౌతం, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అమ్ముకునే రైతులు ఇబ్బందులకు గురికాకండి

పెదనందిపాడు నవంబర్ 22 (ప్రభాతవార్త) ఆరుగాలం కష్టపడే మాగాణి రైతులు అనేక ఇబ్బందులు పడి. పండించుకునే తమ పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి రైతులు వేచి ఉండాల్సిన అవసరం లేదు అని శనివారం పెదనందిపాడు తహసీల్దార్ హేనప్రియ అన్నారు. ఈ సందర్భంగా రైతులకు వారు పలు సూచనలు చేశారు. రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని, కొనుగోలు కేంద్రాన్ని కూడా ఎంచుకుని... ఆ టైమ్ కి అక్కడికి వెళ్లి ఏ సమస్యా లేకుండా ధాన్యం అమ్ముకోవచ్చు అని ఇందుకోసం ప్రభుత్వం వాట్సాప్ లో 73373 59375 నెంబర్ను కేటాయించింది అని పేర్కొన్నారు. కావున ధాన్యం అమ్ముకొనే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.



## కొనుగోలు ధాన్యం తేమ పరిశీలన



కాకుమాను, నవంబరు 22 (ప్రభాతవార్త ) మండల కేంద్రం కాకుమాను గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రక్రియ ప్రారంభించిన్నట్లు మండల తాసీల్దార్ బి. వెంకటస్వామి శనివారం తెలిపారు. కాకుమాను గ్రామంలో ఒక రైతు ది కొనుగోలు కేంద్రం వారు తేమ శాతం పరిశీలించిన తరువాత షెడ్యూల్ జనరేట్ చేసి తర్వాత ట్రక్ షీట్ జనరేట్ చేసి 95 బస్తాలు ధాన్యాన్ని పొన్నూరు రైస్ మిల్ కు పంపించడం జరిగింది అన్నారు. సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఫ్లేవర్‌పుల్ కబాబ్స్

చికెన్ రెసిపీలు ఫ్లేవర్‌పుల్ కబాబ్స్ క క కబాబ్ బాగుందీ.. అని పాడుకోవాలి, ఇలా కానీ ట్రై చేశారంటే సరిగ్గా వండాలే కానీ కబాబ్ టేస్ట్ ఎవరికి నచ్చదు చెప్పండి? అందుకే ఈ ఫ్లేవర్‌పుల్ కబాబ్స్‌ను మీరూ చేసి చూడడండి.

## తంగ్డీ చికెన్ కబాబ్ .

**కావాల్సినవి:** చికెన్ లెగ్ పీసులు 6, గరంమసాలా చెంచా, మైదాపిండి- చెంచా, కార్న్‌ఫ్లోర్-2 కారం 2, ఉప్పు, నూనె-సరిపడా. నిమ్మరసం, మిరియల పొడి - చెంచా



పచ్చిమిర్చి పేస్ట్-2 చెంచాలు, గుడ్లు-2, పసుపు-పావుచెంచా, అల్లంవెల్లుల్లి ముద్ద -2 చెంచాలు.

**తయారీ:** చికెన్ లెగ్ పీసులని శుభ్రంగా కడిగి చిన్నగా గాట్లు పెట్టుకోవాలి. తర్వాత ఒక పానరతలో గుల్లను పగలకొట్టి కలిపి పక్కన పెట్టాలి. మరో పానరతలో నిమ్మరసం, ఉప్పు, మసాలా, కార్న్‌ఫ్లోర్, మైదా, పచ్చిమర్చి ముద్ద, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, ఉప్పు, కారం, మిరియాల పొడి, పక్కకు పెట్టిన గుడ్ల మిశ్రమాన్ని వేసి బాగా కలిపి లెగ్ పీసులను కూడా మేసి మొత్తం కలిసేలా పట్టించి 10 నిమిషాలు పక్కకు పెట్టాలి. ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక ఒక్కక్కటిగా లెగ్ పీసులను వేసి రెండు వైపులా ఎర్రగా కాల్చుకోవాలి. తే తంగి చికెన్ కబాబ్ రెడీ.

## వెజ్ షమీ కబాబ్ ..



**కావాల్సినవి :** ఉల్లిపాయలు-2 (చిన్నవి), శనగలు కప్పు, పచినచమర్చి-3, కొత్తిమీర, పుదీనా, కరివేపాకు-పావుకప్పు, ఉప్పు, కారం, నూనె‌సరిపడా, ధనియాలపొడి- చెంచా, గరంమసాలా-చెంచా, పసుపు-చిటికెడు, శనగపిండి-2 చెంచాలు, బియ్యంపిండి- చెంచా.

**తయారీ :** శనగలను ముందురోజు రాత్రి నానటెట్టాలి. నీళ్ల వడకట్టి కుక్కర్‌లో ఒక విజిల్ వచ్చేవరకు ఉడకనిచ్చి తీశాక కచ్చా పచ్చాగా మిక్సీ పట్టాలి. ఒక పాత్రలో శనగల మిశ్రమం, ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, శనగపిండి, బియ్యంపిండి, ఉప్పు, కారం, కొత్తిమీర, పుదీనా, మసాలా, ధనియాల పొడి.. అన్నీ వేసి కొద్దిగా నీళ్ల పోసి కబాబ్స్ చేయడానికి వీలుగా కలపాలి. చిన్న చిన్న గారెలుగా రౌండ్‌గా చేసుకొని పక్కకు పెట్టాలి. ఒక కడాయిలో నూనె పోసి కబాబ్స్‌ని రెండు వైపులా బంగారురంగు వచ్చేవరకు కాల్చుకోవాలి.

1. నల్ల శనగలు అయితే ఇంకాసనత రుచిగా ఉంటుంది.
2. ఈ కబాబ్స్‌ని టమాటా, పుదీనా చట్నీతో తింటే కాంబినేషన్ అదిరిపోతుంది.

**చెఫ్ టెక్నిక్ ..** మాంసం వండేటప్పుడు నీరు మరిగే దశ్కఉ వచ్చాక మంట తగ్గిస్తాం కదా.. ఇలా చేయడం వల్ల అందులోని ఫ్యాట్, ప్రొటీన్లు విడుదలై కూరకు చక్కని రుచి వస్తుంది. దీన్ని సిమ్మరింగ్ అంటారు. ఈ టెక్కిక్ సూప్స్, గ్రేవీలు, దుంప జాతి కూరగాయలు, కొన్ని రకాల ధాన్యాలు వండటంలో మెరుగ్గా పనికొస్తుంది. ▫

# ఆమెకు సేవే ఆనంద మార్గం ..

**ఇరవైల్లో ఉన్న యువత ఎవరికైనా సరదా, సంతోషాలే ప్రపంచం. కానీ, తమిళనాడుకి 22 ఏళ్ల షాలిని మాత్రం తనకు సేవే ఆనంద మార్గం అంటూ మరికొంతమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.**



అప్పటికి షాలిని వయసు పందొమ్మిదేళ్ల. తండ్రితో కలిసి ఓ పనిమీద కారులో బరులుదేరారు.. గమ్యం చేరకుండానే ఓ పెద్ద ప్రమాదం. తీవ్రగాయాల పాలైన తండ్రి ప్రాణాలను కాపాడమని... ఆమె చుట్టూ ఉన్నవారిని అర్థించారట. ఏ ఒక్కరూ స్పందించలేదు సరికదా! మానవత్వం మరిచి ఫొటోలూ, వీడియోలు తీశారు. ఆ సంఘటననూ షాలిని పై చెరగని ముద్రవేసింవి. దాంతో నాన్న చనిపోయిన బాధనే కాదు. ఆది మరిచిపోలేకపోయారు. ఆపై ఒంటరితనం ఆమెకు ఎన్నో పాఠాలనూ నేర్పింది. దాంతో తనలా కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన ఆడపిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు షాలిని. ప్రమాదం జరిగే నాటికి తను ఓ డిజిటల్ మార్కెటింగ్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆ సమయంలోనే సామాజిక మాధ్యమాల ద్వారా బ్రాండింగ్ చేయడం, ఆదాయం పొందడం చూశారట. ఇక, వాటిని తాను ప్రజోపయోగం కోసం ఉపయోగించాలనుకున్నారు.

**చదువుల సాయం...**

సోషల్‌మీడియా హడావుడి లేనప్పుడే షాలిని అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో సేవలందించేవారు. వారాంతాల్లో వారితో గడిపి వచ్చేవారు. తండ్రి మరణం తర్వాత అలాంటి వారిపై మరింత సానుభూతి పెరిగిందామెకు అలాంటివారికి చేయూత అందించేందుకు 'ది రాబర్ట్స్ ట్రస్ట్'ని ఏర్పాటు చేశారు. కష్టాల్లో కుటుంబాలు, యువతుల కథలను ఇన్‌స్టావేదికగా పంచుకోవడం మొదులుపెట్టారు. ఈ పోస్టులకు పెద్ద ఎత్తున ఆదరణ లభించడమే కాక వారి జీవితాలు



బాగుపడేందుకు అవసరమైన సాయమూ దాతల నుంచి అందుతోంది. సేవ చేయాలంటే డబ్బు కావాలనికుంటారు. చాలమంది. కానీ కాస్త సమయం కేటాయించి.. ఓదార్పునిచ్చినా చాలు. అలా నేను కలిసిన వారిలో ఓ అమ్మాయి తనకి కేవలం పాఠ్య పుస్తకాలు ఇస్తే చాలంది. ఇంకో యువతి నా అనుకునే ఓదార్పు కావాలనుకుంది. ఇవన్నీ పెద్ద సమస్యలేం కాదు. కానీ, వాటిని తీర్చడం ద్వారా వాళ్లల్లో ఆత్మవశ్వాసాన్ని నింపొచ్చు. ఎమోషనల్ హీలింగ్ చేయొచ్చు అని చెబుతారామె. ప్రస్తుతం షాలిని ఆధ్వర్యంలో నడిచే ఈ సంస్థ తమిళనాడులో 100 మంది అమ్మాయిల చదువులకు సాయం చేస్తు న్నారు. మహిళలు, దివ్యాంగులు చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించడంలో చేయూతగా ఉంటున్నారు. అన్నట్లు చెప్పనేలేదు కదూ.. టెడెక్స్ స్పీకర్ కూడా అయిన షాలినీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకి రెండు లక్షల మందికిపైగా ఫాలోవర్లు ఉన్నారు. ▫

# ప్రభువు ప్రేమను చాటుదాం..



'అందుకు పేతురును యోహానును వారిని చూచి-దేవుని మాట వినుటకంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి, మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి' (అపొస్తలు 4: 19,20). నిజమే దేవుడి ప్రేమను రుచిచూసిన వారు ఎవరైనా ఇతరులకు ఆయన ప్రేమను గురించి చెప్పకుండా ఉండలేరు. కానీ యేసుక్రీస్తు శిష్యులైన పేతురు, యోహానులకు ఉన్న ధైర్యం గొప్పది. వారు యూదుల అధికారులను, రాజ్యాధినేతల్ని కూడా లెక్కచేయకుండా సువార్తను ప్రకటించారు. వీరి సువార్త వల్ల వేలాదిమంది ప్రజలు రక్షించబడ్డారు. యోరుషలేంలో గొప్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రజలు తండోపతండాలుగా ప్రభువు శిష్యులను వెంబడిస్తూ, యేసుక్రీస్తుని సేవించేవారు. దీన్ని ఆ పాలకులు అడ్డుకునేందుకు పేతురు, యోహానులకు యేసుక్రీస్తు గురించి బోధించవద్దని ఆజ్ఞాపించారు. అయినా వారు ప్రభువు చేసిన కార్యాల యూను చెప్పకుండా ఉండలేమని ఖరా ఖండిగా చెప్పారు. చివరికి సువార్త నిమిత్తం హతసాక్షిగా మారారు. నిజమే యేసుక్రీస్తు ప్రేమను మనం అనుభవిస్తే ఇతరులకు చెప్పకుండా ఉండలేం. హింసలకు సైతం వెనుదీయరు. ఇలాంటి ప్రేమ, త్యాగం మనకు ఉందా? ఇప్పటికైనా ఆయన ప్రేమను చాటుదాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# చిమ్నీలు వాడుతున్నారా?

చిమ్నీలు వాడుతున్నారా? వంటగదిలో జిడ్డు పేరుకుపోవడమే కాదు.. ఘాటైన వాసనలూ ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. అలాకాకుండా ఉండటానికి ఈ మధ్య అందరూ చిమ్నీలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో వాల్‌మౌంటెడ్, ఇన్‌బిల్ట్, టెలిస్కోపిక్, డక్టెడ్, డక్ట్‌లెస్.. ఇలా ఎన్నో రకాలు దొరుకుతున్నాయి. వేలకు వేలు పోసి కొనడమే కాదు.. దాన్ని ఎలా వాడాలో, శుభ్రం చేయాలో కూడా తెలుసుండాలి. అప్పుడే అది ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా చిమ్నీ ఫిల్టర్స్‌నీ, గ్రీజ్ ట్రాప్‌లనూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. వేణ్నీళ్లు, వంటసోడాతో రుద్ది కడిగితే జిడ్డు త్వరగా వదలడమే కాదు మన్నికగానూ ఉంటుంది. ఇక, డక్టెడ్ చిమ్నీల్లో ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలి. బయటకి తెరుచుకున్న వాటిల్లో ఏవీ దూరకుండా చూసుకోవాలి. కార్బన్ ఫిల్టర్స్ వాడితే వాటిని నిర్ణీత కాలంలో మార్చాలి. అంతేకాదు, బాగా మరిగిన నీళ్లల్లో కాసనత వినెగర్, వంటసోడా కలిపి అందులో చమ్నీప్లేట్స్ నానబెట్టాలి. తర్వాత ఓ పాత టూత్ బ్రష్‌తో శుభం చేస్తే సరి. ▫

# మెరిసే జుట్టు కోసం



నిగనిగలాడే నల్లటి వాలు కురులకు ఇష్టం ఉండదు చెప్పండి. అయితే ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతోప మారుతోన్న జీవనశైలి ప్రభావం కురరఊఆ పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగిం ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులరం చేసుకునే ఈహెయిర్ప్యాక్కు ప్తఆన చూడండి అంటున్నారు నిపుణులు. కావాల్సినవి: .. కోడిగుడ్డు సొన .. తేనె ఒక చెంచా .. ఆలివ్ ఆయిల్ ఒక చెంచా .. ఆముదం నూనె ఒక చెంచా .. ఆర్గన్ ఆయిల్ ఒక చెంచా

తయారీ : ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగాకలపాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టు శుభ్రపరుచుకుంటే సరి.. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి అంటున్నారు నిపుణులు. చేయడం. ▫

# ఆఫర్లతో జాగ్రత్త

పండగల వేళ ఎక్కడ చూడూ ఆఫర్ల జాతరే! దుకాణాలే కాదు ఆన్‌లైన్ వేదికలూ తగ్గింపు ధరలతో ఆకర్షిం చేస్తాయి. దీంతో ఆఫర్లూ సరేసరి. తగ్గింపు ధర అని బోల్తా పడట్లేదు కదా? ... గుండుపిన్నుకీ ఆన్‌లైన్ వేదికలపరనే రోజులివి.



'ఫలానా సంస్థ ప్రారంభించి వందో ఏడా సందర్భంగా... ప్రముఖ నగల సంస్థ ఆఫర్... లక్కీ విన్నర్... చెప్పుకొంటూ వెళ్లాలేకానీ వాట్సాప్, ఈమెయిల్స్‌లో వచ్చే లింకులకు కొదవే ఉండదు. అయినవాళ్లు పంపారనో... ప్రముఖ సంస్థ నుంచి వచ్చింది కదా అనో లింకు తెరిచామో మోసపోయే ఆస్కారమే ఎక్కువ. 'నిజమేనేమో' అని నమ్మేంతలా వాటిని తీర్చిదిద్దుతున్నారు. కాబట్టి, తెరిచేముందు వచ్చిన తీర్చిదిద్దుతున్నారు. కాబట్టి, తెరిచేముందు వచ్చిన లింకులో 'హెచ్‌టిటిపిఎస్' ఉందో లేదో చూసుకోండి. చేతులను రుద్ది కడిగితే యాంటీసెప్టిక్ పనిచేసి మంటను తగ్గిస్తాయి. ▫

# అఖండ 2: తాండవం అద్భుతం



అఖండ 2: తాండవం ఖచ్చితంగా అందరినీ అలరిస్తుంది: కన్నడ సూపర్ స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం' రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఈరోజు మేకర్స్ కర్నాటకలో జరిగిన భారీ ఈవెంట్ లో ట్రైలర్ లాంచ్ చేశారు. కన్నడ సూపర్ స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన ట్రైలర్ ని లాంచ్ చేశారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. ఇది శివతత్వంతో ఉన్న అద్భుతమైన సినిమా. శివన్న చేతుల మీదగా ఈ ట్రైలర్ ని లాంచ్ చేయడం మేము చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాం. ఆది పినిశెట్టి మాట్లాడుతూ.. ట్రైలర్ ని లాంచ్ చేసి మమ్మల్ని ఆశీర్వదించిన శివన్న గారికి థాంక్యూ. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను. బోయపాటి సినిమాలో చేయడం నా అదృష్టం. బాలయ్య గారితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

# 28న థియేటర్‌లోకి జనతాబార్'

నవంబరు 28న థియేటర్‌లోకి రానున్న 'జనతాబార్' ప్రముఖ కథానాయిక రాయ్ లక్ష్మీ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న లేడి ఓరియెంటెడ్ చిత్రం 'జనతాబార్' రోచి మూవీస్ పతాకంపై రమణ మొగిలి స్వీయ దర్శకత్వంలో అశ్వర్థ నారాయణ సమర్పణలో నిర్మాణం జరుపుకుంటోన్న ఈ చిత్రం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ నెల 28న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత రమణ మొగిలి మాట్లాడుతూ స్పోర్ట్స్‌ను కెరీర్‌గా ఎంచుకున్నమహిళలపై ఆ స్పోర్ట్స్ విభాగంలో ఉన్న ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న సెక్సువల్ హరాస్‌మెంట్‌కు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ ఇది. ఈ చిత్రంలో రాయ్‌లక్ష్మీ పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో పాటు సమాజానికి మంచి సందేశంతో పాటు మహిళల్లో చైతన్యం నింపే సినిమా ఇది. బాలీవుడ్ నటుడు శక్తికపూర్ ఈ చిత్రంలో ఎంతో శక్తివంతమైన పాత్రను పోషించాడు. తప్పకుండా ఈ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. అమన్ ప్రీతిసింగ్, దీక్షపంత్, శక్తికపూర్, అనూప్‌సోని, ప్రదీప్‌రావత్, సురేష్ భూపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి పాటలు: రాంబాబు గోసాల, కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాస్‌తేజ, ఫోటోగ్రఫి: చిట్టిబాబు, సంగీతం: వినోద్ యజమాన్య, రచయిత: రాజేంద్ర భరద్వాజ్.



తెర

# 'మోహన రాగ' మ్యూజిక్ లేబుల్



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ తన కొత్త మ్యూజిక్ లేబుల్ "మోహన రాగ" ప్రారంభించారు. లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్ అనే క్యాప్షన్ తో మన సంగీతాన్ని వరల్డ్ వైడ్ రీచ్ చేసేందుకు మోహన రాగ మ్యూజిక్ లేబుల్ తో తనదైన ప్రయత్నం చేయబోతున్నారు మంచు మనోజ్. ఈ రోజు సోషల్ మీడియా ద్వారా మంచు మనోజ్ ఈ ప్రకటన చేశారు. సంగీతం మీద తనకున్న ప్రేమే మోహన రాగ మ్యూజిక్ లేబుల్ స్థాపించేలా స్ఫూర్తినిచ్చిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫ్రెష్ సౌండ్స్, బోల్డ్ టాలెంట్, ఫియర్ లెస్ క్రియేటివిటీ తమ మ్యూజిక్ లేబుల్ ద్వారా సంగీత ప్రపంచానికి పరిచయం చేస్తామని మంచు మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ ను అభినందిస్తూ సోషల్ మీడియాలో ఆయన అభిమానులు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# 'పాంచ్ మినార్' మిస్ అవ్వొద్దు



'పాంచ్ మినార్' చూసిన ఆడియన్స్ అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాని థియేటర్స్‌లో మిస్ అవ్వొద్దు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ కలసి ఎంజాయ్ చేసే సినిమా ఇది: సక్సెస్ మీట్‌లో హీరో రాజ్ తరుణ్‌యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరో ఫన్ టాస్టిక్ బ్లాక్ బస్టర్ 'పాంచ్ మినార్' రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్‌లో రాశి సింగ్ హీరోయిన్ గా నటించింది. గోవింద రాజు ప్రజెంట్ చేసిన ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ లిలిశి బ్యానర్ పై మాధవి, MSM రెడ్డి నిర్మించారు. నవంబర్ 21న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. సక్సెస్ మీట్ లో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకి మీడియా వారు ఇస్తున్న సపోర్ట్‌కి థాంక్యూ. శ్రీనివాస్ రెడ్డి గారికి నేను ఫ్యాన్ బాయ్. ఆయనతో కలిసి పనిచేసిన అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన వెంకీ సినిమాకి ఇప్పటికీ ఒకేలా ఉన్నారు.

# లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ప్రేమంటే'



'ప్రేమంటే' కి సూపర్ హిట్ రెస్పాన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్యూ వెరీ మచ్. ఈ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ ని మీరందరూ తప్పకుండా థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను: ప్రెస్ మీట్ లో హీరో ప్రియదర్శి ప్రియదర్శి లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ప్రేమంటే. ఆనంది హీరోయిన్ గా నటించింది. సుమ కనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేశారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నరంగ్ నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ (శీజుదిలిలిశి) బ్యానర్‌పై నిర్మించిన చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేసింది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ గారికి ట్రిబ్యుట్ గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. నవంబర్ 21న విడుదలైన ఈ సినిమా అద్భుతమైన రెస్పాన్స్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇంత మంచి సూపర్ హిట్ సినిమా ఇచ్చినందుకు ప్రేక్షకులకు థాంక్యూ వెరీ మచ్. డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ మాట్లాడుతూ.. సినిమాకి ఆడియన్స్ ఇచ్చిన రెస్పాన్స్ అదిరిపోయింది. ప్రతి చోట ఎంజాయ్ చేస్తున్నారు. ఆనంది మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమా థియేటర్లో అద్భుతమైన పాజిటివ్ వైబ్ ఉంది. సినిమా అయిన తర్వాత అందరూ క్లాప్స్ కొట్టారు. అందరూ కూడా చిరునవ్వుతో బయటకు వస్తున్నారు. ప్రొడ్యూసర్ జాన్వి నారంగ్ మాట్లాడుతూ. అందరికి నమస్కారం. ప్రేక్షకులం దరూ కూడా సినిమాని చాలా ఎంజాయ్ చేస్తూ నవ్వుకుంటూ వెళ్లారు. ఎంతో ప్రేమని ఇచ్చారు. అందరూ కూడా సూపర్ మూవీ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు.

# 'త్రీ రోజెస్' సీజన్ 2 టీజర్ రిలీజ్

"త్రీ రోజెస్" సీజన్ 1 ను మించిన ఎంటర్ టైన్ మెంట్ "త్రీ రోజెస్" సీజన్ 2లో చూస్తారు టీజర్ లాంఛ్ ఈవెంట్ లో ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్..ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 డిసెంబర్ 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తు న్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో "త్రీ రోజెస్" సీజన్ 2 టీజర్ రిలీజ్ చేశారు. ఆహా కమర్షియల్ హెడ్ రాజేశ్ వాసిరెడ్డి మాట్లాడుతూ "త్రీ రోజెస్" ఫస్ట్ సీజన్ ఎన్నో రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సీజన్ సక్సెస్ అయినప్పటి నుంచి సెకండ్ సీజన్ పై డిమాండ్ ఏర్పడింది. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ "త్రీ రోజెస్" కాన్సెప్ట్ తో ఎన్ని సిరీస్ లు అయినా చేయొచ్చు. అలాంటి యూనిక్ కాన్సెప్ట్ మారుతి గారు ఇచ్చారు. ఆయన రాజా సాబ్ సాంగ్ రిలీజ్ పనుల్లో ఉండి రాలేకపోయారు.



23-11Pg5 9 GNT FIN_23-11Pg5.qxd 22/Nov/25 11:49 PM Page 1



# క'ర్నాటకం'లో కొత్త సమీకరణాలు!

## దళిత సీనియర్ నేతకు సీఎం పదవి?

## మరోసారి ఢిల్లీకి డికెవర్గం



**బెంగళూరు, నవంబరు 22:** కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం జరుగుతున్న అంతర్గత పోరు మరింత ముదిరింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎవరికివారు మంకుపట్టుతో ఉంటే సీనియర్ దళిత ఎమ్మెల్యేను సీఎం చేయాలని ప్రతిపాదించారు. ఈరేసులో మొట్టమొదటగా వచ్చేది కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర రేసులో ముందుంటారు. తాజాగా డీకే శివకుమార్ వర్గం ఢిల్లీలో పాగా వేయగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వర్గం బెంగళూరులో ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది. సీఎం పదవి మార్పు కోసం ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా, డీకే శివకుమార్ మద్దతుదారులుగా ఉన్న 10 మందికి పైగా ఎమ్మెల్యేలు గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. త్వరలోనే మరో ఎమ్మెల్యేల బృందం కూడా ఢిల్లీకి బయలుదేరనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో అప్రమత్తమైన సిద్ధరామయ్య వర్గం, డీకే దూకుడుకు కళ్లెం వేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయిన సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌కు చెక్ పెట్టేందుకు రాష్ట్రంలో మరో ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఇది డీకే శివకుమార్ ప్రాబల్యాన్ని తగ్గించే ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, బెంగళూరులో సిద్ధరామయ్యకు విధేయులైన సీనియర్ మంత్రులు కేఎన్ రాజన్న, వెంకటేశ్, డాక్టర్ జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప తదితరులు మంత్రి సతీశ్ జార్కిహోళి నివాసంలో విందు సమావేశం నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశమైంది. డీకే వర్గం ఢిల్లీలో చేస్తున్న ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని, ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. ఒకవేళ అధిష్ఠానం అధికార మార్పిడి వైపు మొగ్గుచూపితే, ముఖ్యమంత్రి పదవి డీకే శివకుమార్‌కు కాకుండా దళిత నేతకు ఇవ్వాలని వారు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో దళిత నేతలు కూడా ప్రత్యేకంగా సమావేశం కావడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. మొత్తం మీద, విందు రాజకీయాలు, వర్గ సమీకరణాలతో కర్ణాటక కాంగ్రెస్‌లో పోరు తీవ్రస్థాయికి చేరింది. ప్రస్తుతం రెండు వర్గాలు అధిష్ఠానం నిర్ణయం కోసం వేచిచూస్తున్నాయి. రాబోయే కొన్ని రోజులు కర్ణాటక రాజకీయాలకు అత్యంత కీలకం కానున్నాయి.



## దుబాయ్ ఎయిర్‌షోలో వింగ్‌కమాండర్ మృతి

### ఘటన చూస్తూ హతాశుడైన అతని తండ్రి!

**న్యూఢిల్లీ, నవంబరు 22:** భారత వైమానిక దళానికి చెందిన తేజస్ యుద్ధవిమానం దుబాయ్ ఎయిర్‌షోలో కూలిపోవడంతో వింగ్‌కమాండర్ నమాంశ్ స్యాల్ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుమారుడు పాల్గొన్న ఎయిర్‌షో వీడియోలను నమాంశ్ తండ్రి ఆసక్తిగా చూస్తోన్న సమయంలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. ఆ దృశ్యాల ద్వారానే కుమారుడి మరణవార్తను తెలుసుకుని ఆ తండ్రి హతాశులయ్యారు. నమాంశ్ తండ్రి జగన్నాథ్ స్యాల్ హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. నమాంశ్ దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ యుద్ధవిమానాన్ని నడుపుతుండటంతో ఆ దృశ్యాలను యూట్యూబ్‌లో చూస్తున్నారు. అప్పుడే విమానం కుప్పకూలిపోవడం ఆయన కంటపడింది. దాంతో వెంటనే తన కోడలికి ఫోన్ చేశారు. ఆమె కూడా వైమానిక దళంలో వింగ్ కమాం డర్‌గా ఉన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే కొందరు అధికారులు జగన్నాథ్ ఇంటికి వచ్చారు. దాంతో తన కుమారుడికి ఏదో చెడు జరిగిందని ఆయన మనసు కీడు శంకించింది. కానీ అప్పటికే అంతా జరిగిపోయిందని ఆయన కన్నీరుమున్నీరయ్యారు. కుమారుడి మృతదేహం భారత్‌కు ఎప్పుడు తీసుకువస్తారనే దానిపై ఆ అధికారులు స్పష్టత ఇవ్వలేదని, అక్కడ అధికారిక ప్రక్రియలు పూర్తిచేసేందుకు రెండు రోజుల సమయం పట్టవచ్చని ఆయన విలపించారు. ఎయిర్‌షోలో తన విన్యాసాలను టివి, యూట్యూబ్‌లో చూడమని వెళ్లేముందు నమాంశ్ చెప్పాడని గుర్తుచేసుకున్నారు. నమాంశ్ తెలివైనవాడు. తన ఆలోచనలు ఎప్పుడూ గొప్పగా ఉండేవి. హిమాచల్ ప్రదేశ్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, సైనిక్ స్కూల్‌లో చదువుకున్నాడు. 2009లో ఎన్‌డిఎ పరీక్షలను క్లియర్‌చేసి విధుల్లో చేరాడు. నమాంశ్ భార్య ప్రస్తుతం కోల్‌కతాలో శిక్షణ పొందుతున్నారు. దుబాయ్ ఎయిర్‌షోలో నేల నుంచి తక్కువ ఎత్తులో విన్యాసాలు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

## హిందూ సమాజం లేకుంటే ప్రపంచమే ఉనికి కోల్పోతుంది..

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

**ఇంఫాల్, నవంబరు 22:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకపాత్ర పోషిస్తోందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని,



యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా ముఖ్యమనిమోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదన్నారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రంసహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు.

# 'ఓట్ చోరీ'పై కాంగ్రెస్ భారీ ర్యాలీ

## వచ్చే 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో నిర్వహణ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఎన్నికలు ఏవైనా ఓట్ల చోరీతోనే బిజెపి అధికారంలోకి వస్తోందని, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిహసిస్తోందని కొద్దికాలంగా ఎడతెగని విమర్శలు కురిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ తన వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు పట్టుదలగా ఉంది. ఇందులో భాగంగా 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబరు 14న భారీ ర్యాలీ నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణను ఈ సభలో హైలైట్ చేయనుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఈ ర్యాలీలో పాల్గొంటారు. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారతదేశ ప్రజాస్వామ్యాన్ని విడిపించేందుకు జరుపుతున్న పోరాటానికి ఇది ఆరంభమని కాంగ్రెస్ చెబుతోంది. కాంగ్రెస్ 'మహా ర్యాలీ' వివరాలను పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వివరిస్తూ, వచ్చే నెల 14వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రస్తుత తరుణంలో ప్రజాస్వామ్యాన్ని కమ్మేస్తున్న అతిపెద్ద ప్రమాదం ఓట్ చోరీ అని, దేశ రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా రామ్‌లీలా నుంచి గట్టి సందేశాన్ని ప్రజల్లోకి పంపుతామని తెలిపారు.

'బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, పెద్ద ఎత్తున ఎన్నికల జాబితాల్లో అవకతవకలకు పాల్పడటం వంటి దుష్ట పన్నాగాలకు బిజెపి-ఇసిఐ పాల్పడుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కోట్లాది మంది సంతకాలు మాకు అందాయి. నిబంధనలను ఇసిఐ ఏ విధంగా తుంగలో తొక్కుతోందో, ఎంసిసి ఉల్లంఘనలను బేఖాతరు చేస్తోందో, పట్టపగలే డబ్బులు పంచుతూ బిజెపి రిగ్గింగ్‌కు పాల్పడుతుంటే ఏవిధంగా సహకరిస్తోందో ప్రజలందరికీ తెలుసు' అని కెసి వేణుగోపాల్ విమర్శించారు.

నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ ఇప్పుడు వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ ఎన్నికల వ్యవస్థను కళ్ల ముందే ధ్వంసం చేస్తుంటే తాము చూస్తూ ఊరుకోలేమని చెప్పారు. బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత జరిపిన సమీక్షా సమావేశంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించాలనే నిర్ణయం కాంగ్రెస్ పార్టీ తీసుకుందన్నారు. బీహార్ ఫలితాలకు ఓట్ చోరీనే కారణమన్నారు. ఇందుకు ప్రధాని, హోం మంత్రి, ఎన్నికల కమిషన్ కలిసి భారీ వ్యూహం పన్నాయని ఆరోపించారు.

కాగా, ఓట్ చోరీపై రాహుల్‌గాంధీ గత ఆగస్టులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానంతరం కాంగ్రెస్ పార్టీ సెప్టెంబరు నుంచి సంతకాల ఉద్యమం ప్రారంభించింది. కర్ణాటక కాంగ్రెస్ 1.12 కోట్ల సంతకాలు సేకరించగా, పంజాబ్ యూనిట్ 27 లక్షల సంతకాలను సేకరించి పార్టీ అధిష్ఠానానికి అందజేసింది. ఇతర రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్ విభాగాలు సంతకాల సేకరణ జరిపాయి.

# పాక్‌లో మనీలాండరింగ్ అవినీతి ఎక్కువే..


## ఐఎంఎఫ్ సంచలన నివేదిక విడుదల



**కరాచి, నవంబరు 22:** పాకిస్థాన్‌లో అవినీతి సంబంధిత మనీ లాండరింగ్ ప్రమాదం అత్యంత తీవ్ర స్థాయిలో ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) హెచ్చరించింది. దేశంలో జవాబుదారీతనం బలహీనంగా ఉండటం, దర్యాప్తు సంస్థల పనిలో తరచూ రాజకీయ జోక్యం జరగడమే ఈ దుస్థితికి ప్రధాన కారణాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ నవంబర్ 19న విడుదల చేసిన గవర్నెన్స్ అండ్ కరప్షన్ డయాగ్నస్టిక్ నివేదికలో ఐఎంఎఫ్ వెల్లడించింది. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ కొనుగోళ్లు వంటివి మనీ లాండరింగ్‌కు అత్యంత ప్రమాదకర రంగాలుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులతో ముడిపడిన కార్యకలాపాల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని తెలిపింది. డొల్ల కంపెనీలు, కార్పొరేట్ వ్యవస్థల దుర్వినియోగం, అనధికారిక నగదు బదిలీ మార్గాల ద్వారా అవినీతి సొమ్మును దాస్తున్నారని వివరించింది. న్యాయవ్యవస్థలో జాప్యం, సుదీర్ఘ విచారణలు, తక్కువ శిక్షల రేటు వల్ల మనీ లాండరింగ్ నిరోధక చట్టాల అమలు నీరుగారిపోతోందని అభిప్రాయపడింది. అయితే, దేశంలో మారుతున్న పరిస్థితులను కూడా ఐఎంఎఫ్ ప్రస్తావించింది. పాక్ జనాభాలో 60 శాతానికి పైగా 30 ఏళ్లలోపు యువతే ఉండటం, వారు అవినీతిని ఏమాత్రం సహించకపోవడంతో జవాబుదారీతనం కోసం డిమాండ్ పెరుగుతోందని పేర్కొంది. ఈ ఒత్తిడి కారణంగా రాజకీయ నాయకులు కూడా అవినీతిని అరికట్టాల్సిన అవసరాన్ని గుర్తిస్తున్నారని తెలిపింది. పాకిస్థాన్‌లోని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో వంటి దర్యాప్తు సంస్థల పనితీరులో తీవ్ర లోపాలు ఉన్నాయని ఐఎంఎఫ్ ఎత్తిచూపింది. అవినీతి ఫిర్యాదులపై అధికారిక విచారణ ప్రారంభించడానికే సుమారు నాలుగు నెలల సమయం పడుతోందని, చాలా ఫిర్యాదులు మధ్యలోనే ఆగిపోతున్నాయని తెలిపింది. 2023-24లో 17 బ్యాంకులపై రూ.944 మిలియన్ల జరిమానాలు విధించినప్పటికీ, రాజకీయ సంబంధాలున్న కేసుల్లో దర్యాప్తు పక్షపాతంగా జరుగుతోందనే ఆందోళనలు ఉన్నాయని ఐఎంఎఫ్ స్పష్టం చేసింది. దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయ లోపం, పారదర్శకత లేకపోవడం వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొంది.

# కాలేయ మార్పిడిలో ప్రపంచానికి భారత్ మార్గదర్శి

## కాలేయమార్పిడి సొసైటీ వార్షిక సదస్సులో వైద్యనిపుణులు



**న్యూఢిల్లీ, నవంబరు 22:** కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్) శస్త్రచికిత్సల్లో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని వైద్య నిపుణులు ప్రశంసించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యంత నైపుణ్యం కలిగిన సర్జన్లు, పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థల వల్లే ఇది సాధ్యమైందని వారు స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలో ప్రారంభమైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సులో నిపుణులు ఈ అభిప్రాయాలను పంచుకున్నారు. గ్లోబల్ అబ్జర్వేటరీ ఆన్ ఆర్గాన్ డొనేషన్ అండ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ , నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ గణాంకాల ప్రకారం 2024లో భారతదేశంలో సుమారు 5,000 కాలేయ మార్పిడి ఆపరేషన్లు జరిగాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 200కు పైగా క్రియాశీల లివర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ సందర్భంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా కాబోయే అధ్యక్షుడు డాక్టర్ అభిదీప్ చౌదరి మాట్లాడుతూ భారత్‌లో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ వ్యవస్థ అనేది విజ్ఞానం, నైతికత, మానవత్వం మధ్య సంపూర్ణ సమన్వయాన్ని సూచిస్తుంది. ఇక్కడి ప్రతి విజయం వెనుక కఠినమైన ప్రోటోకాల్స్, పారదర్శక దాతల ఎంపిక విధానం, వైద్యుల నిబద్ధత ఉన్నాయి. కేవలం సంఖ్యలోనే కాకుండా కరుణ, జవాబుదారీతనం వంటి విలువలతో కూడిన ప్రక్రియ భారత్‌ను ప్రత్యేకంగా నిలుపుతోందని వివరించారు. ప్రపంచంలోనే జీవించి ఉన్న దాతల నుంచి కాలేయ మార్పిడి సర్జరీలు అత్యధికంగా చేసే దేశం భారత్ అని నిపుణులు తెలిపారు. ఇక్కడ దాత, గ్రహీత ఇద్దరి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, పారదర్శకమైన, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరిస్తున్నారు. దాతలు సాధారణంగా దగ్గరి బంధువులే ఉంటారు. ప్రతి కేసును వైద్య, మానసిక, నైతిక కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతి ఇస్తారు. ఈ కఠిన నిబంధనల వల్లే అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా, కొన్నిసార్లు వారికంటే మెరుగైన సక్సెస్ రేటును భారత్ సాధిస్తోంది. ఇంటర్నేషనల్ లివింగ్ డోనర్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ మొహమ్మద్ రెలా మాట్లాడుతూ భారత ఎల్‌డీఎల్‌టీ నమూనా ప్రపంచానికే ఒక బంగారు ప్రమాణంగా నిలిచింది. మా అనుభవాలను పంచుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను అందరికీ సురక్షితంగా, అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. రేపటి వరకు జరగనున్న ఈ సదస్సుకు 20కి పైగా దేశాల నుంచి వెయ్యి మందికి పైగా నిపుణులు, పరిశోధకులు హాజరయ్యారు.

# అయ్యప్ప దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

## టికెట్ల జారీలో ఆంక్షలపై భక్తుల్లో నిరసన వెల్లువ



**పతనంతిట్ట(కేరళ), నవంబరు 22:** మండల మకరు విళక్కు పూజల కోసం తెరిచిన శబరిమల అయ్యప్ప స్వామి దర్శనాల కోసం భక్తులు పోటెత్తారు. దీంతో సన్నిధానం నుంచి పంబ వరకూ క్యూలైన్ నిలిచిపోయింది. సౌకర్యాలు కూడా అంతంతమాత్రంగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై కేరళ హైకోర్టు జోక్యం చేసుకోవడంతో అధికారులు చర్యలు చేపట్టి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. స్పాట్ బుకింగ్ టిక్కెట్ల కోటాను 5 వేలకు తగ్గించడం సహా పలు ఆంక్షలు విధించారు. అలాగే, నిలక్కల్, వండిపెరియార్ వద్ద మాత్రమే స్పాట్ బుకింగ్ టిక్కెట్లను జారీచేస్తున్నారు. పంపా, ఎరుమేలి, చెంగనూరు లోని బుకింగ్ సెంటర్లను తాత్కాలికంగా నిలిపివేశారు. వర్చువల్ క్యూ దర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్‌లో భక్తులు బుక్ చేసుకోవాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు విజ్ఞప్తి చేసింది. శబరిమలలో పరిస్థితులు, టీడీబీ చేపట్టిన చర్యలపై కేరళ హైకోర్టు తీవ్ర విమర్శలు గుప్పించింది. నవంబరు 17 నుంచి శబరిమలలో దర్శనాలకు అనుమతించగా.. 48 గంటల్లోనే 2 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. దీంతో భక్తులను నియంత్రించలేక అధికారులు చేతులెత్తేశారు. క్యూలైన్‌లో ఓ మహిళా భక్తురాలు చనిపోయిన సంగతి తెలిసిందే. నిలక్కల్‌లో అర్ధరాత్రి తర్వాత స్పాట్ బుకింగ్‌లు నిలిపివేయడంతో భక్తులు నిరసనకు దిగారు. ఆకస్మిక ఆంక్షలతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు గందరగోళానికి గురయ్యారు. స్పాట్ బుకింగ్‌లపై కేరళ హైకోర్టు ఆంక్షల గురించి తెలియక నిలక్కల్, పంపా వద్ద భారీగా భక్తులు బారులు తీరారు. బుకింగ్ మొదలైన కొద్ది సమయంలో టోకెన్ల కోటా పూర్తికావడంతో టిక్కెట్ దొరక్క వందల మంది నిరాశకు గురయ్యారు. శబరిమల వెళ్లేందుకు అనుమతించకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు కొత్త నిబంధనల గురించి వివరించేందుకు సిబ్బంది నానా తంటాలు పడ్డారు. శబరిమల ఏడీఎం అరుణ్ ఎస్ నాయర్ మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చిందన్నారు.

## రోటరీక్లబ్ యువజనోత్సవాల్లో విద్యార్థులకు బహుమతులు



**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** రోటరీక్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో నరిశెట్టి కల్యాణ మండపంలో జరిగిన యువజనోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో నియోజకవర్గంలోని పలు పాఠశాలల నుంచి గెలుపొందిన 350 మందికి మొమెంటోలు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేసీపీ యూనిట్ హెడ్ వి.వెంకటరమణ మాట్లాడుతూ రోటరీక్లబ్‌తో తమకు ఎన్నో సంవత్సరాల అనుబంధం ఉందని, వారు నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం కలిగి ఉండటం గర్వంగా ఉందన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న జిల్లా 3150 అవార్డు కమిటీ ఛైర్మన్ పంగులూరి విష్ణుబాబు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. క్రీడలతో విద్యార్థుల్లో స్నేహభావం, సమయపాలనపై అవగాహన ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. విద్య, క్రీడలతోపాటు, ఆధ్యాత్మిక అంశాలపై మక్కువ కల్పించేలా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని సురేష్ మెడికల్స్ కాళంగి నాగేశ్వరరావు అన్నారు. పోటీలు నిర్వహించడానికి కృషి చేసిన కన్వీనరు ఇక్కుర్తి శంకర్, వివిధ రోటరీ క్లబ్ సభ్యులు కల్పనా మురహరిరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నృత్యం ఆహుతులను అలరించింది. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, ట్రెజరర్ యనమదల వెంకట్రామయ్య, న్యూజనరేషన్ డైరెక్టర్ అన్నపురెడ్డి నాగార్జునరెడ్డి, రోటరీ సభ్యులు, రోటరీ ఆన్స్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తిర్లిక శ్రీనివాసరావు, ఈఓ సాంబయ్యలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మాచర్లలో ఎరువుల దుకాణాల్లో తనిఖీ

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** మాచర్ల మండల వ్యవసాయాధికారి డి.పాపకుమారి మాచర్ల పట్టణంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎరువుల స్టాక్, రిజిస్టర్,



బిల్లు పుస్తకాలు, ఇన్వాయిస్ కాపీలను పరిశీలించారు. భౌతిక నిల్వలను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎమ్మార్పీ ధరలకే ఎరువుల అమ్మకాలు జరపాలన్నారు. మండలంలో ఉన్న రైతుసేవా కేంద్రాల్లో, మాచర్ల జీడీసీఎంఎస్ కేంద్రాల్లో యూరియా నిర్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ విస్తరణాధికారి ఎం.మార్కండేయులు పాల్గొన్నారు.

## అన్యాయంపై పోరాటమే పల్నాటి యుద్ధం: అసాంఘిక శక్తులే అభివృద్ధికి అవరోధాలు

### మీడియా సమావేశంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటి

**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** కారంపూడి వీరుల మహోత్సవంలో భాగంగా కోడిపోరు కోడిపోరు ఉత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిథులు నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ అలనాటి సమానత్వాన్ని తెలిపేదే వీరు మహోత్సవంలోని ఘట్టాలని పేర్కొన్నారు. ఘర్షణ వాతావరణం నుంచి అభివృద్ధి వైపు పల్నాడు పురోగమిస్తుందన్నారు. పర్యావరణ



అనుమతులు రాగానే వరికపూడిసెల పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా జల్‌జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపనతో నిర్మాణానికి అడుగులు పడతాయన్నారు. రాష్ట్ర, జాతీయ రోడ్ల అనుసంధానంతోనే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పల్నాడు జిల్లా పరిధిలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పల్నాడు శరవేగంగా ప్రగతిని సాధిస్తుందన్నారు. వైసీపీ అసాంఘిక శక్తులే పల్నాడు జిల్లా అభివృద్ధికి అవరోధాలుగా మారాయని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు అంటే సమానత్వపు చరిత్ర అన్నారు. ప్రాచీన చరిత్రను తెలిపేందుకే వీరుల ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. సీఎం నేతృత్వంలో రాయలసీమలో, ఎమ్మెల్యే జూలకంటి సారథ్యంలో మాచర్లలో ఫ్యాక్షన్ సమసిపోతుందన్నారు. జగన్‌రెడ్డి కనుసన్నల్లో గ్రామాల్లో అలజడులు సృష్టించేందుకే వైసీపీ పనిచేస్తుందన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైసీపీ అసాంఘిక శక్తితో అభివృద్ధి శూన్యమన్నారు.

**ఫ్యాక్షన్ జిల్లా కాదు... సాంస్కృతిక ఖిల్లా: ఎమ్మెల్యే జూలకంటి**

పల్నాడు జిల్లా అంటే ఫ్యాక్షన్ జిల్లా కాదని సాంస్కృతిక ఖిల్లా అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పల్నాడు ప్రాచీన వైభవానికి పునర్నిర్మాణానికి అడుగులు పడుతున్నాయన్నారు. సాంస్కృతిక సంపద కాపాడే దిశగా వీరుల ఆలయాన్ని అభివీద్ధి చేస్తామన్నారు. మాచర్ల చెన్నకేశవస్వామి ఆలయం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీర్ల దేవాలయం ప్రాంగణంలో వచ్చే ఏడాది నాటికి వసతిగృహాలను నిర్మాస్తామని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం జల్‌జీవన్ మిషన్, వరికపూడిసెలకు అనుమతులు, నిధులు, సాగర్ పర్యాటక అభివృద్ధికి, అమృత స్కీం కింద నిధులు కేటాయింపులో కృషి చేసిన ఎంపీ లావుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## పౌరుషాలకు వీర తిలకం దిద్దిన కోడిపోరు! రక్తికట్టిన చిట్టిమల్లు, సివంగి పోరాటం!

### నాలుగోరోజు ఉత్సవాల్లో ఎంపీ లావు, జూలకంటి, కొమ్మాలపాటి

**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** పల్నాటి పౌరుషాలకు కోడిపోరు వీరతిలకం దిద్దిన వేళ.. చిట్టిమల్లు, సివంగి డేగలు పోరు సలిపాయి. శనివారం వీరుల మహోత్సవం నాలుగో రోజు పురస్కరించుకుని కోడిపోరు ఘట్టంలో ముఖ్యఅతిథితులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఉత్సవాలకు వచ్చిన ముఖ్యఅతిథులుకు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్‌రెడ్డి సారథ్యంలో కూటమి పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికి.. ద్విచక్రవాహనాలను భారీ ర్యాలీ నిర్వహించారు. జయజయ ధ్వానాలు, డీజేల మోతల నడుమ పురవీధుల్లో సాగిన ర్యాలీ వీరుల దేవాలయం వరకు సాగింది. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథులను ఆలయంలోకి తోడ్కొనిపోయి కొణతాలను





చూపి, అలనాటి యుద్ధ ఘట్టాలను వివరించారు. ఆ తరువాత ఆలయం వెలుపల భాగంలో ఏర్పాటు చేసిన కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నారు. బరిలో మాచర్ల రాజనయం తరఫున పల్నాటి బ్రహ్మనాయుడు వేషధారణలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ, ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటిలు చిట్టిమల్లు కోడితో పోరుకు సిద్ధపడగా గురజాల రాజ్యం తరఫున నాగమ్మ వేణధారిణిగా ఆచారవంతునితో కలిసి సినీ నిర్మాత బండ్ల గణేష్, డాక్టర్ ఉన్న మల్లికార్జునరావు, యాగంటి మల్లికార్జునరావులు సివంగి డేగతో పోరుకు దిగారు. వీర విద్యావంతులు వీరగాథలు ఆలపిస్తుండగా, సంప్రదాయ కోడిపోరు ఆద్యంతం అలనాటి ప్రాచీన వైభవం స్ఫురింపజేసింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

**FORM NO.4**
[[See Regulation-15 (1) (b)]]
NOTICE UNDER SECTION 17 OF SECURITIZATION ACT R/W PROVISIONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMENED FROM TIME TO TIME.

**Case No. S.A No.310/2025**
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
Nelluri Vamsi Krishna Venakata Narayana
VS
IKF Finance Limited & 3 Others

To,
1. **IKF Finance Limited, Regd.,** The Authorised Officer, Office at 40-1-144, Corporate center, M.G. Road, Vijayawada, A.P.
2. **M/s Karthikeya World Rept by its Managing Partner Sri Lella Vemi Reddy,** D No.6-13-2713/1 Lane, Arundalpet, Guntur, A.P-522002.
3. **Mr Alla Ratna Reddy, S/o Venkateswara Reddy,** 6-13-27, 13/1 Lane, Arundalpet, Guntur, A.P-522002.
4. **Makkena Atchaiah S/o Lakshmaiah,** 5-6-23, Sri Sri Road, Nagarjuna Nagar, Sattenapalli, Guntur-522403.

**NOTICE**
An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security Interest Act, 2002 has been filed before this Tribunal.
Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defence in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on **01.12.2025 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant.
THE RESPONDENTS SHOULD APPEAR BEFORE THIS TRIBUNAL ON. 01.12.2025
Given under my hand and the seal of this Tribunal on this date:21.11.2025
By order of Tribunal
Signature of the Officer Authorized Person

23-11pg6exHMNWJQE 10_23-11pg6exHMNWJQE.qxd 22/Nov/25 10:45 PM Page 1



# శాంతికి బ్రాండ్ అంబాసిడర్ సత్యసాయి

### - బాబా సిద్ధాంతాల్ని సర్వవ్యాప్తం చేయాలి - ముఖ్యమంత్రి చంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**సత్యసాయి జిల్లా, నవంబర్ 22, ప్రభాత వార్త ప్రతినిధి :** భగవాన్ సత్యసాయి బాబా శాంతికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలుస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భగవాన్ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో కలిసి శనివారం ఉదయం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్య సాయిబాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారాలోకేష్‌తో పాటు ఆయా శాఖల మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాబా మహాసమాధినిదర్శించుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతియుతంగా ఉంటుందన్నారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. " అందరినీ ప్రేమించు - అందరినీ సేవించు" (లవ్ ఆల్ - సర్వ్ ఆల్), "ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి - ఎవ్వరిని నొప్పించకూడదు" (హెల్ప్ ఎవర్ - హర్ట్ నెవర్) అనేది సత్యసాయిబాబా సిద్ధాంతం అనీ , సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేది సత్య సాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలు గా అభి వర్ణించారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రా ల్లో తాగు నీటి సౌక ర్యాన్ని కల్పించారనీ, సత్యసాయి బాబాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారనీ, కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు, విరాళాలు సేకరించి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం జరిగిందన్నారు.

# భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు ఘనస్వాగతం

**పుట్టపర్తి , నవంబర్ 22, ప్రభాతవార్త :**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మధ్యాహ్నం సత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉప రాష్ట్ర పతి సి.పి.రాధాకృష్ణన్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, 13వ జాతీయ నెహ్రూ యువ కేంద్రం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషీ, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అలాగే రాష్ట్ర పతి, ఉపరాష్ట్రపతులు తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిలోకేష్‌తో పాటు మంత్రు లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, డిఐజి, ఎస్‌పి, అధికారులు వీడ్కోలు పలికారు.

## నిరుద్యోగ భృతి ఇవ్వండి - మంత్రి నారా లోకేష్ కు ఎఐవైఎఫ్ వినతి

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల వాగ్దానాల ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.3000 ఇవ్వాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని అ ఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మొజ్జడ యుగంధర్ పరుచూరి రాజేంద్ర రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్‌ను కలిసి పత్రం అందజేశారు.

## సత్యసాయి విద్యార్థులు విశిష్ట విద్యా విధానానికి ప్రతిరూపాలు : ముఖ్యమంత్రి చంద్రబాబు

**పుట్టపర్తి, నవంబర్ 22, ప్రభాత వార్త:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా యూనివర్సిటీ విద్యార్థులు బాబా విశిష్ట విద్య విధానానికి ప్రతిరూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ శతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, విలువల ఆధారిత, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా ఉన్న శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్సవానికి హాజరైనందుకు గౌరవంగా ఉందన్నారు. బోధనా మాధ్యమం క్రమశిక్షణ, ప్రేమ అనేవి విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ లాంగ్వేజీలన్నీ సేవే అని సత్య సాయి బాబా చెప్పారని, ఇప్పుడు పట్టభద్రులు అయిన వారంతా నిస్వార్థ సేవ, కరుణ నిజాయితీ అనే విలువలను ఆచరించాలన్నారు. భారతదేశం వేల సంవత్సరాలుగా తన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోందన్నారు. "వసుధైక కుటుంబకం" అనేది శాశ్వత సందేశం, మన సంస్కృతికి గుండె వంటిదన్నారు. సత్యసాయి యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్ట్స్ వంటి రంగాల్లో నైపుణ్యంతో పాటు, సామాజికంగా ఉపయోగపడే పరిశోధనలపై ఇక్కడ బలమైన ప్రాధాన్యత ఉందన్నారు. సాయి సిద్ధాంతాన్ని, సూత్రాల ద్వారా అత్యుత్తమ యువ మేధావులను తీర్చి దిద్దుతున్నారన్నారు. 21వ శతాబ్దం భారతదేశానిదనీ, అధిక జనాభా వల్ల ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం మనకు ఉందనీ, ఈ అనుకూలతలన్నీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఉపయోగపడిందన్నారు. 2047 నాటికి మనం ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తామన్నారు. దీనిని సాధించడానికి మనం భవిష్యత్తు రంగాలు అయిన ఏఐ , డేటా సెంటర్లు, క్వాంటం, ఏరో స్పేస్, డ్రోన్, అంతరిక్షం, సెమీకండక్టర్, రక్షణ రంగాలలోని పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సీఐఐ సదస్సులో రూ. 13.25 లక్షల పెట్టుబడులు తెచ్చామని, 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. డేటా సెంటర్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులను గూగుల్ పెట్టనుందనీ, వినూత్న ఆలోచనలకు వేది కగా ఆర్టీఐహెచ్ ఉందన్నారు. దేశంలో తెలు గు వాళ్లు నెంబర్1గా ఉండేలా పనిచేస్తున్నామన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జ్ఞాపిక అందిస్తున్న ఆర్.జె.రత్నాకర్



## ప్రపంచ తెలుగు మహా సభలకు సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతి నిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్వర్యంలో గుంటూరులో 2026 జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నారు. అమరావతి శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం(హైవే)లోని నందమూరి తారక రామారాలు వేదికపై జనవరి 3న ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ సభ జరుగనుంది. ఈ నేపథ్యంలో ఏపీ సిఎం చంద్రబాబు ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కలిశారు. ఈ కార్యక్రమానికి సతీసమేతంగా ముఖ్య అతిథిగా విచ్చేయాలని చంద్రబాబును కోరారు. ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారని, మాతృ భాషా వికాసం కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారని తెలుగు మహా సభల ముఖ్య సమన్వయకర్తలు పి.రామ చంద్ర రాజు,వాసిరెడ్డి విద్యాసాగర్‌లు తెలిపారు.

## అరటి మార్కెట్ ధరపై రాష్ట్రస్థాయి సమావేశం

**సచివాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త :** అరటిపంట మార్కెట్ విషయంలో వచ్చిన సంక్షోభం మీద రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ అన్ని దళారి కంపెనీ ప్రతినిధులతో అంతర్జాల సమావేశం ఏర్పాటు చేశారు.దీనికి వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా ఎస్‌కె బనానా, ఐఎన్ఐ,నోవా,శాంద్రీయా విగ్రో,బందన్ కంపెనీ ప్రతినిధులు మరియు ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.అరటిలో నాణ్యత ఉన్న పంట రూ.7.50నుంచి 8.00ల రైతుల నుండి తీసుకోవడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలపడం జరిగింది.నాణ్యత పెరిగితే దూర ప్రాంతాలకు ఎక్కువ సరుకును మార్కెట్ చేసుకోవడానికి అవకాశమందదన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో పరకామణి కేసులో రిట్‌పిటిషనర్‌కి పోలీసుభద్రత

### - నిందితుడి ఆస్తులపై సిఐడి లోతైన దర్యాప్తు

**తిరుపతి,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించే కానుకలను లెక్కించే పరకామణి భవనంనుండి 2023లో 920 అమెరికన్ డాలర్లు చోరీ కేసులో సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతూ హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసిన శ్రీనివాసులకు పోలీసు భద్రత కల్పించింది. అతను నివాసముంటున్న అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాధవనగర్‌లో ఆయన ఇంటి వద్దకు శనివారం అలిపిరి పోలీసులు వెళ్ళారు. అతనితో మాట్లాడి హైకోర్టు ఆదేశాలతో పోలీసు భద్రత విషయం తెలిపారు. అతని ఇంటి వద్ద రక్షక్, బ్లూకోల్ట్స్ పోలీసులతో నిఘా ఉంటుందని, అతని ఇంటికి ఉన్న సిసికెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. శ్రీనివాసులు ఇంటికి చేరుకుని అలిపిరి పోలీసులు సమాచారం తెలియజేశారు.

ఏదేని అనుమానాస్పద వివరాలు తెలిసినా, ఫోన్‌చేస్తే 24గంటలూ స్పందించి తగిన రక్షణ కల్పిస్తామని అలిపిరి సిఐ రామకిశోర్ సిబ్బంది ద్వారా సూచించారు. ఇప్పటికే సంచలనం కలిగించిన ఈ కేసులో కీలకఫిర్యాదిదారుడు టిటిడి పూర్వఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ అనుమానాస్పదంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగింది. అయితే తాడిపత్రి పోలీసులు హత్యకేసుగానమోదు చేయడంతో హైకోర్టు ఆందోళన చెందింది. దీంతో సాక్షులకు,రిట్‌పిటిషనర్‌కు భద్రత కల్పించాలని, ఈ కేసు విచారణ ముగిసేవరకు వారికి రక్షణ ఉండాలని ఆదేశించిన విషయం విదితమే. ఈ కేసుపై సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ బృందం లోతుగా అన్ని కోణాల్లో దర్యాప్తు సాగిస్తోంది.

# ఆర్థిక పటిష్టత ఉంటేనే సాంస్కృతిక అభివృద్ధి

### అసెంబ్లీ ప్యానెల్ స్పీకర్, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్



జ్యోతి ప్రజ్వలనతో రెండు రోజుల జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభిస్తున్న డాక్టర్ మండలి బుద్దప్రసాద్, కలెక్టర్ చిత్రంలో కలిమిశ్రీతదితరులు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాత వార్తప్రతి నిధి:** ఏ దేశమైతే ఆర్థికంగా పటి ష్టంగా ఉంటుందో అక్కడ, కళ సాంస్కృతిక రంగాలు వర్ధిల్లుతాయని ఏపీ శాసనసభ ప్యానెల్ స్పీకరు,అధికారభాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు.గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు రచయితలు కళాకారులకు పుట్టినిల్లువంటిదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువుకావడం జ్ఞాన పీఠం అవార్డు గ్రహీతలు, గాయక రత్నాలు, ఘన చరిత్ర కలిగిన ఎందరో జానపద కూచిపూడి భరతనాట్య కళాకారులు రచయితలు కవులు సినిరంగ కళాకారులు పుట్టినట్టువంటి గడ్డపై జాతీయ సాంస్కృతిక ఉ త్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కౌహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శనివారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాదు, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ  ృశతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సభలో మండలి మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రప్రంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టిటి రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కవులు రచయితలు కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు.

## టన్ను అరటి పంటకు రూ.25 వేలు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి - వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** టన్ను అరటి పంటకు కనీసం రూ.25 వేలు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఏపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ధరల పతనంపై వెంటనే సమీక్షి ంచాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గల్ఫ్, యూరప్ దేశాలకు ఎగుమతులు ఎందుకు నిలిచిపోయాయనే విషయాన్ని పరిశీ లించి, తక్షణమే ఎగుమతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నదాతను అరటి పంట ముంచుతుంటే, వారి ఆక్రందన కూటమి ప్రభుత్వానికి పట్టకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. టన్ను ధర రూ.28 వేల నుంచి రూ.వెయ్యికి పడిపోవడం పరిస్థితికి అద్దం పడుతుందని తెలిపారు.

## దేశ సేవకు అత్యున్నత మార్గం అగ్నివీర్

**విజయవాడ, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత వాయుసేనలో అగ్నివీర్ ద్వారా దేశ సేవకు అత్యున్నత మార్గం అందుబాటులో ఉందని.. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య శనివారం ఒ ప్రకటనలో పిలుపు నిచ్చారు. అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలపై ఇప్పటికే లయోలా కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించామని.. భారత వాయుసేన అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీతో కలిసి అర్హత, ఎంపిక విధానం, దేహదారుఢ్య ప్రమాణాలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు. వివిధ కళాశాలలకు చెందిన దాదాపు 2,500 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారన్నారు.

## స్టార్ హోటళ్లలోనూ పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించాలి

### ప్రభుత్వానికి హోటళ్ల అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,. నవంబరు22,ప్రభాతవార్తప్ర తినిధి:** స్టార్ కంటే మించిన హోటళ్ళలో పర్యాటక కార్యకలాపాలకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం వెసులుబాట్లు కల్పించాలని రాష్ట్ర స్టార్ హోటళ్ళ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆతిథ్య రంగానికి ప్రోత్సాహంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవడంపై అసోసియేషన్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. విదేశీ పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ప్రీమియం లిక్కర్,సీజనల్ ఎడిషనల్,అంతర్జాతీయ బ్రాండ్ కోసం సింగిల్ బాటిల్ ఇండెంట్‌లకు స్టార్ హోటళ్ళు అనుమతించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్,ప్రొహిబిషన్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీ స్వామి అధ్వర్యంలో ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు.

## రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త నిర్వహణకు రూ.603 కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు 22,ప్రభాత వార్తప్రతి నిధి:**రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త నిర్వహణకు రూ.603 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చెత్త నుంచి సంపద తయారీలో భాగంగా విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, వైఎస్ఆర్ కడప, అనంతపురం వంటి చోట్ల ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు.

## రాష్ట్ర ప్రజల సంతోషమే సిఎం చంద్రబాబు లక్ష్యం

### - సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



**కుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలనేదే సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి,ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం తమిళనాడు సరిహద్దుల్లోని కుప్పం గ్రామీణ మండలం పెద్దవంక, నాయనూరు, దాసేగానూరు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించి ప్రజలు, మహిళలనుద్దేశించి ప్రసంగించారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి పాతికేళ్లు వెనక్కు వెళ్లిందని పేర్కొన్నారు. 2014-19వ ఎధ్య రాష్ట్రానికి చాలా పరిశ్రమలు వచ్చాయని అయితే వైఎస్సార్సీ అరాచకాలతో వెనక్కు వెళ్ళిపోయాయన్నారు. వైఎస్సార్సీ పాలనలో మహిళలు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గంజాయి విచ్చల విడిగా ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలు అర్ధరాత్రి సమయంలో కూడా ధైర్యంగా ఇంటికి వెళ్తున్నారని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. 16లక్షల మందికి ఉద్యోగాల కల్పనకు మౌఖిక ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. అమరావతి.. చంద్రబాబు రాజధాని అమరావతి నగరం, వైజాగ్ నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ చేయాలనే దిశగా సిఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల నుండి తిరుచానూరుకు శ్రీవారి పాదుకలు



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అలంకరించే బంగారుపాదుకలను తిరుమల ఆలయం నుండి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి అలంకరించేందుకు తీసుకెళ్ళారు. శనివారం ఉదయం ఆలయంలో బంగారుపాదాలకు పూజలు నిర్వహించిన అనంతరం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, సివిఎస్ఒ మురళీకృష్ణ ,ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ పాదుకలను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. మొదట తిరూచానూరు పసుపుమండపం వద్దకు తీసుకెళ్ళి అక్కడ నుండి మంగళ వాయిద్యాల నడమ ఆలయానికి చేర్చారు. శనివారం రాత్రి జరిగిన పద్మావతిఅమ్మవారి గరుడవాహనసేవలో బంగారు పాదాలను అలంకరించారు.

## వైకుంఠద్వార దర్శనాలకు 27నుండి ఇ డిప్‌లో రిజిస్ట్రేషన్

### - టిటిడి వెబ్‌సైట్, వాట్సాప్,మొబైల్‌యాప్‌ద్వారా బుకింగ్

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనాలకు ఈ ఏడాది టిటిడి అమలుచేస్తున్న నూతన విధానంలో ఇ డిప్‌ద్వారా భక్తులు ఆన్‌లైన్‌లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈనెల 27వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. టిటిడి వెబ్‌సైట్‌ను ,వాట్సాప్‌ద్వారా, మొబైల్‌యాప్ ద్వారా భక్తులు వినియోగించుకుని డిసెంబర్ 30,31,జనవరి 1వతేదీల ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శనాల టోకన్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. డిప్‌కోసం తెలుగు,తమిళం, హిందీ,కన్నడ,ఆంగ్ల భాషల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.డిప్ పద్దతిలో ఎంపికయిన వారికి డిసెంబర్ 2వతేదీ సెల్‌ఫోన్‌లకు మెసేజ్ వస్తుంది. అ లింక్‌ద్వారా వైకుంఠద్వార దర్శనం టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంది. ఆ మూడురోజులు దర్శన టోకెన్లు ఉన్నవారిని మాత్రమే తిరుమలకు అనుమతించి వైకుంఠద్వార దర్శనానికి పంపుతారు. లేనిభక్తులకు నిరాశే. తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు టిటిడి అత్యధిక సమయం కేటాయించింది. గతం కంటే భిన్నంగా ఈ ఏడాది ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీ కౌంటర్‌లను రద్దుచేశారు. రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు, ప్రోటోకాల్ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శన టిక్కెట్లు జారీ చేస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. సిఫార్సులేఖలు స్వీకరించరు. తిరుపతి,తిరుమలలో ఉంటున్న స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తారు.జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు సాధారణసర్వదర్శనం అమలుచేసి వైకుంఠమ్ 2ద్వారా భక్తులను వైకుంఠద్వార దర్శనాలకు అనుమతించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీవారి అన్నప్రసాదంపై యాంకర్ శివజ్యోతి వివాదాస్పద వ్యాఖ్యలు - తప్పుపడుతున్న భక్తులు



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు ఎంతో పవిత్రంగా, రుచిగా శుచిగా తయారుచేసి అందిస్తున్న అన్నప్రసాదాలస్వీకరణ రిచ్చెస్ట్ బిక్షగాళ్ళుగా యాంకర్ శివజ్యోతి వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.ఇటీవల భర్తతో కలసి దర్శనానికి తిరుమల క్యూలైన్‌లో స్నేహితులతో కలసి వచ్చిన ఆమె శ్రీవారి ప్రసాదాలపై వ్యాఖ్యలు చేయడంవివాదాస్పదంగా మారాయి. బాధ్యతాయుతమైన స్థానంలోఉంటూ ఇలా వ్యాఖ్యానించడం ధార్మిక సంఘాలు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడి ఉండగా టిటిడి సేవకులు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఆ ప్రసాదాలు అందుకున్న శివజ్యోతి ఆమె స్నేహితుడు తిరుమలలో "కాస్ట్లీప్రసాదం అడుక్కుంటున్నాం"రిచ్చెస్ బిక్షగాళ్ళం మేమే అంటూ వ్యాఖ్యానించారు. ఈ ప్రసాదం విషయం పెద్ద దుమారం రేపుతుండటంతో భక్తులు ఆమెపై తీవ్ర ఆగ్రహం చెందారు. ఆమె దేవుని ప్రసాదాన్ని కించపరిచారని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.


# భక్తి లేకుంటే తిరుమలకు రావద్దు

### విహారయాత్రకు వచ్చినట్లు వ్యవహరించడం మంచిది కాదు

### - శివజ్యోతిపై జనసేననేత కిరణ్‌రాయల్ ఆగ్రహం

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన దేవుడని భక్తితో గాకుండా విహారయాత్రకు వచ్చినట్లు భావించడం యాంకర్ శివజ్యోతికి తగదని జనసేన నేత కిరణ్‌రాయల్ సూచించారు. కోట్లరూపాయలు సంపాదించినా దేవుని వద్ద భక్తితో ఒదిగి ఉండాలని, గర్వంతో వ్యవహరించి భక్తుల మనోభావాలు కించపరచడం మంచిదికాదని అన్నారు. శివజ్యోతి వ్యాఖ్యల దుమారంపై జనసేననేత కిరణ్‌రాయల్ మీడియాతో మాట్లాడారు. భక్తిలేకుంటే తిరుమలకు రావద్దని, భక్తుల ముసుగులో ఉన్న నాస్తికులకు టిటిడి టిక్కెట్లు జారీచేయకుండా ఉండాలన్నారు. సెలబ్రిటీలు ఏ కార్యక్రమం చేపట్టినా ముందుగా దేవుని ప్రార్థిస్తారని, మంచి జరగాలని వేడుకుంటారన్నారు. అను కున్న కార్యం దిగ్విజయమైతే దేవుళ్ళనే హేళన చేసే స్థాయికి కొందరు దిగజారుతున్నారని మండిపడ్డాడు. ఇలాంటి వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఫిక్నిక్, విహారయాత్రకు వచ్చినట్లు తిరుమలకు రావద్దని, అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని అన్నాడు. కాస్ట్లీ బిక్షగాళ్ళం అంటూ యాంకర్ శివజ్యోతి వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని, చాలా పవిత్రమైన శ్రీవారి ప్రసాదం కోటీశ్వరులు, ప్రముఖులు ప్రసా దాన్ని స్వీకరిస్తున్నారని కిరణ్‌రాయల్ గుర్తుచేశారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని వేడుకున్నట్లు సినీనిర్మాత నందమూరి రామకృష్ణ, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్‌కూన రవికుమార్ తెలిపారు. శనివారం ఉదయం వేర్వేరుగా ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒవెంకయ్యచౌదరి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'వార్త' శీనయ్య ప్రస్థానం ముగిసింది



పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి( ఫైల్)

**సూళ్లూరుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త** తడ విలేఖరిగా నాలుగు దశాబ్దాల క్రితం తన ప్రస్థానాన్ని ప్రారంభించి వార్తలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎన్నో విశ్లేషణాత్మకమైన వార్తలు, ప్రజలకు ఉపయోగపడే మంచి సమాచారాన్ని అందించి సూళ్లూరుపేట నియోజకవర్గ స్థాయిలో 'వార్త' శీనయ్యగా పేరు తెచ్చుకున్న పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి (56) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో ప్రయోగం జరిగినా, అక్కడ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించినా వాటిని విశ్లేషణాత్మకంగా ప్రజంటేషన్ చేయడంలో శీనయ్య దిట్ట. అలాగే రాజకీయపరమైన వార్తలతో పాటు సమాజంలో ఉండే సమస్యలపై కూడా మంచి వ్యాసాలు అందించేవాడు. అలాగే తనకున్న సినీ మక్కువతో సినిమాలకు సంబంధించి మంచి ఆర్టికల్స్‌ను అందజేసేవారు. ఎప్పుడు వార్తల కోసం పరితపిస్తూ నిరంతరం వార్తా శ్రామికుడిగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారు. గత 8 నెలలుగా తీవ్ర అనారోగ్యానికి గురై ఇంట్లోనే ఉంటూ వార్తలు అందించేందుకు పరితపించేవారు. అటు రాజకీయ నాయకులతో, అధికారులతో, ప్రజలతో మమేకమై తన పాత్రను సమర్ధవంతంగా పోషించిన శీనయ్య ఇక లేరన్న నిజం ఈ ప్రాంత వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**శీనయ్య మృతికి పలువురు సంతాపం :**సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో విలేఖరిగా పనిచేసి శుక్రవారం రాత్రి మృతిచెందిన పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డికి పలువురు సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోపాల్‌రెడ్డిపాలెంలోని శ్రీనివాసులురెడ్డి స్వగృహానికి వెళ్లి పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు నివాళి అర్పించారు. మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పలువురు రాజకీయ నేతలు శీనయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# ఇంధన పొదుపు , ఇంధన సామర్థ్యం పై షార్ట్ వీడియో పోటీలు



**- జెన్కో మేనేజింగ్ డైరెక్టర్, ఎపిఎస్ఇసిఎం సిఇఒ ఎస్ నాగలక్ష్మి**

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంధన సామర్థం పై ఆంధ్ర ప్రదేశ్ ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసిఎం) ఏర్పాటు చేసిన 2025 షార్ట్ వీడియో పోటీలలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు ముందుకు రావాలని, పాఠశాలలు విద్యార్థులను ప్రోత్సహించాలని ఏపీజెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలో 8వ, 9వ, 10వ తరగతి చదివే విద్యార్థులకు తమ సృజనాత్మకతను చూపడంతో పాటు సమాజానికి ప్రయోజనం చేకూర్చే ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావడానికి ఈ షార్ట్ వీడియో పోటీ ప్రత్యేకమైన అవకాశమని సిఈఓ పేర్కొన్నారు. విద్యార్థులలో ఇంధన పొదుపు పై అవగాహనను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను సమిష్టిగా ప్రోత్సహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంధన సంరక్షణ-సామర్థ్య రంగంలో దిశానిర్దేశం, బలమైన ప్రోత్సాహం అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికె. విజయానంద్ ఎస్ఈసిఎం సీఈఓ నాగలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారం వల్ల సమర్ధ ఇంధన వినియోగం , ప్రజలలో ఇంధన పొదుపు పై అవగాహన, విద్యార్థుల భాగస్వామ్యం వంటి విభాగాలలో రాష్ట్రంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేయగలుగుతోందన్నారు. ఈ షార్ట్ వీడియో పోటీ కూడా అదే దృష్టితో విద్యార్థుల్లో ఇంధన సంరక్షణపై చైతన్యం పెంపొందించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ఈ ఏడాది డిసెంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా"బ్రైట్ ఐడియాస్, బ్రైటర్ ఫ్యూచర్: ఎనర్జీ ఎఫిషియెన్సీ ఛాలెంజ్ ఫర్ స్కూల్ చిల్డ్రెన్" అనే పేరుతో ఈ పోటీని ఏపీఎస్ఈసిఎం ఏర్పాటుచేస్తుందని, ఇంధన సామర్థం, సంరక్షణ, సస్టైనబిల్ ప్రాక్టీసులు వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, ఆచరణాత్మక సూచనలను ప్రదర్శించడం ఈ పోటీ యొక్క లక్ష్యమన్నారు. చిన్న వయసులోనే ఇంధన వినియోగంపై సరైన అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యమని సిఈఓ పేర్కొన్నారు. రోజువారీ జీవనంలో విద్యుత్ ఆదా చేయడం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మకంగా తమ ఆలోచనలు తెలియజేయడానికి ఈ పోటీ ఉపయోగ పడుతుందని నాగలక్ష్మి అన్నారు. ఈ పోటీ 8, 9, 10వ తరగతి చదువుతున్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు మాత్రమే ఉంటుందన్నారు. అన్ని నామినేషన్లు సంబంధిత పాఠశాలల ద్వారా మాత్రమే పంపించాలని, ఇంధన సంరక్షణ,ఇంధన సామర్థం లేదా సుస్థిర ఆచరణలపై ఆధారపడి, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో30 సెకన్ల నుంచి 2 నిమిషాల నిడివితో, లీశ4 ఫార్మాట్‌లో ఒరిజినల్ గా చేసిన వీడియోలు మాత్రమే పంపించాలని, గతంలో సమర్పించిన వీడియోలు పరిగణలోకి తీసుకోబడవని సిఈఓ పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ 20,000, ద్వితీయ బహుమతి రూ 10,000, తృతీయ బహుమతి రూ 5,000 అలాగే 2,000 చొప్పున పది మంది పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు . విజేతలను జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవం-2025 ముగింపు వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు అందజేయడంతోపాటు ఆ కార్యక్రమంలో విద్యార్థుల వీడియోలను ప్రదర్శించడంతో పాటు ఏపీఎస్ఈసిఎం సోషల్ మీడియాలో, వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయని, వీడియోలు సమర్పించిన పాఠశాలలకు ప్రశంసాపత్రం అందజేస్తామని ఏపీ జెన్కో ఎండీ, ఎస్ఈసియం సీఈఓ శ్రీమతి నాగలక్ష్మి పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తాము రూపొందించిన వీడియోలు డిసెంబరు 5 వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోగా నామినేషన్లను తమ పాఠశాలల ద్వారా కేవలం గూగుల్ ఫారమ్ ద్వారా మాత్రమే అప్లోడ్ చేయాలని ఆమె తెలిపారు.

# విలువలతో కూడిన విద్య శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత: మంత్రి నారా లోకేష్

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్య శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44 స్నాతుకోత్సవం లో మంత్రి పాల్గొన్నారు. ప్రశాంతి నిలయం పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో పాటు గౌరవ అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన సేవా కార్యక్రమాలు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని చేరాయి. దూర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి వైద్యసేవలు అందించడంతో పాటు లక్షలాది మందికి దైవిక, ప్రేమ, ఆధ్యాత్మిక అనుభూతులు దేశం నలుమూలలా వ్యాపించాయన్నారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గారు ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరుకావడం ప్రత్యేక గౌరవంగా ఇస్తున్నామన్నారు. అణకువ, నిజాయతీ, ప్రజాసేవ పట్ల అంకితభావానికి ఆయన ప్రతిరూపం. ప్రజాసేవతో ప్రారంభమైన ఆయన ప్రయాణం ఉప రాష్ట్రపతి స్థాయి వరకు చేరడం ఇక్కడున్న ప్రతి గ్రాడ్యుయేట్ కు ప్రేరణగా నిలుస్తుంది. రాయలసీమ అనేది ధైర్యం, నిరాండబరత, త్యాగానికి ప్రతీక. ఆధ్యాత్మిక కాంతి కలిగిన పవిత్ర భూమి. ఈ నేలలోనే ప్రపంచ ఆధ్యాత్మిక కిరణం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మించారు. బాబా దర్శనం, దృష్టి, కరుణ ఈ విశ్వవిద్యాలయానికే కాదు ప్రపంచానికే మార్గనిర్దేశం. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం నిండి ఉన్నాయి. అలాంటి నేలపై ఉన్న ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇదో ఆధునిక గురుకులం. ఇవే భారత భవిష్యత్ నాయకులకు కావాల్సిన లక్షణాలు. ఈ నేల నుంచే బాబా ప్రపంచం మెచ్చుకునే విద్యా నమూనాను నిర్మించారు.నేడు భారతదేశం కీలక మార్పు దిశగా ముందడుగు వేస్తోంది. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కేవలం మేధావులనే కాకుండా స్థిరమైన, బలమైన, సేవాభావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యాసంస్థలు అవసరం.

శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అలాంటి సంస్థలలో ముందువరుసలో ఉంది. ఈ పవిత్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు. ముందుకు సాగండి ధైర్యంతో నడిపించండి, దయతో సేవ చేయండి, బలమైన భారతదేశాన్ని నిర్మించాలని, యువత రాజకీయాల్లో రావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.



స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

# జగ్గయ్యపేట మున్సిపల్ చరిత్రలో కొత్త రికార్డు

**- రూ.140 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు - ఘనంగా నాలుగు వసంతాల విజయోత్సవం**

**జగ్గయ్యపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీ చారిత్రాత్మకంగా కొత్త రికార్డును సమోదుచేసినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రకటించారు. శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నాలుగు వసంతాల విజయోత్సవ వేడుక నిర్వహించారు. చైర్మన్ రాఘవేంద్ర కేక్‌కట్‌చేసి కౌన్సిలర్లు, సిబ్బంది, మీడియాకు పంచిపెట్టారు. జగ్గయ్యపేట పట్టణంలో ఏనాడు సాధించని రికార్డును తమ కౌన్సిల్ సొంతం చేసుకున్నదని రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు జరుగటం మున్సిపాల్టీ ఉన్నంతకాలం ఒక చరిత్రంగా నిలిచిపోతుందని చైర్మన రాఘవేంద్ర సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), విజయవాడ ఎంపి కేశినేనని శివనాథ్ (చిన్ని) సహకారం, పట్టణ ప్రజల విశ్వాసం సమిష్టి కృషితో ఈ అరుదైన, అద్భుత రికార్డు సాధించినట్లు చెప్పారు. శనివారంతో తమ కౌన్సిల్‌కు నాలుగు



సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. మిగిలిన కాలంలో కూడా చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కౌన్సిలర్లు అందరూ సభలో ప్రసంగించారు. అభివృద్ధి పనులు నిర్వహించుకోవటంపట్ల ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకున్నామన్నారు. కాగా సమావేశంలో పలు ప్రాంతాల్లో ఇంకా నిర్వర్తించాల్సిన పారిశుధ్య నిర్వహణ పనుల గురించి కౌన్సిలర్లు వివరించి అధికారులు దృష్టిసారించాలని కోరారు. కాగా సమావేశంలో కమిషనర్ కృష్ణారావు, డిఇఇ ఉలిసి శివకోటేశ్వర రావు, ఏఇ హనుమంతరావు, పట్టణ ఎస్ఐ ఉన్నారు.

# భూములిచ్చిన రైతులకు అన్యాయం జరగదు

**కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి నారాయణ హామీ**

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిది:** ప్రభుత్వంపై నమ్మకంతో అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని కేంద్ర మంత్రి పెమ్మసాని, ఏపీ మున్సిపల్ మినిస్టర్ పి.నారాయణ:రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో కమిటీ సమావేశమైంది.

దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పెమ్మసాని అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారని, గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తారని కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడించారు. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారని, దీనిపై వైఎస్సార్సీపీ నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుందని, 90 శాతం రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని ఆయన వివరించారు. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశమవుతుందని పెమ్మసాని అన్నారు. త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు : రాజధాని అమరావతిలో సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. రాజధాని ప్రాంతాన్ని 16వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానం చేయడంలో సీడ్ యాక్సిస్ రోడ్డు ఎంతో కీలకమన్నారు. అయితే పెనుమాక, ఉండవల్లిలో భూసమీకరణకు కొంతమంది ముందుకు రాకపోవడంతో రోడ్డు పనులు ఆగిపోయాయన్నారు. రోడ్డు పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న ప్రాంతాలను నారాయణ పరిశీలించారు. ఇటీవల కొందరు రైతులు భూ సమీకరణకు అంగీకరించారు. దీంతో అడ్డంకులు కొంత మేర తొలిగాయి. అక్కడ పనులు చేపడుతున్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డులో కొండవీటి వాగు, గుంటూరు ఛానెల్, బకింగ్ హాం కెనాల్స్ పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు. విజయవాడ నుంచి రాజధానికి కరకట్ట మీదుగా వెళ్లే అవసరం లేకుండా త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు ఎత్తిపోతల వద్ద జరుగుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని స్పష్టం చేసారు. రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయన్నారు.



రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ దృశ్యం

# నైపుణ్య శిక్షణ కోర్సు ద్వారా దాదాపు రూ.64వేల వేతనం - ప్రభుత్వం వెల్లడి

విజయవాడ నవంబరు 22,,ప్రభాతవార్తప్రతినిధి: నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉజ్వల భవిష్యత్తు చూపించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ), డీడీయూ జీకేవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన) ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

ఇంటర్, డిగ్రీ, బీటెక్‌లో ఎన్ని మార్కులొచ్చినా ఉద్యోగం రావాలంటే ప్రతి విద్యార్థికి కనీస నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి. ప్రైవేటు సంస్థల్లో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నా ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపకాభివృద్ధి (సీడాప్) విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. ప్రొడక్షన్ ఇంజినీర్ మల్టీ స్కిల్ టెక్నీషియన్ వేర్‌హౌస్ సూపర్‌వైజర్ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (నాన్ వాయిస్) రెస్టారెంట్ కెప్టెన్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ స్పెషలిస్ట్ ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిఫెరల్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. డొమైన్ కంప్యూటర్ ఇంటర్వ్యూ సాఫ్ట్ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లిష్‌లను నేర్పిస్తారు., ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఏపీ ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్) ఛైర్మన్ దీపక్‌రెడ్డి తెలిపారు. యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. యువతకు ఉపాధిని కల్పించడమే తమ లక్ష్యంగా దాదాపు 24 సెక్టార్స్ లో శిక్షణ కోసం ఐఎస్ బీతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదం సాకారం చేసేందుకు ఐఎస్ బీతో కొన్ని కోర్సులకు ఎంవోయూ చేసుకున్నామని అన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీతోనూ గతంలో ఒప్పందం చేసుకున్నామనీ, శిక్షణలో 40 శాతం ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో రానున్న మూడు సంవత్సరాల్లో దాదాపు 22,000 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సీడాప్ ఒక నోడల్ ఏజెన్సీగా ఉండేలా సీఎం చంద్రబాబు దిశానిర్దేశంలో పని చేస్తుందని ఈ సందర్భంగా ఛైర్మన్ దీపక్‌రెడ్డి వివరించారు. శిక్షణ పొందే యువతీ,యువకులకు ప్రత్యేక వసతి సదుపాయం ఉంది. రెండు జతల ఏకరూప దుస్తులు, బూట్లు, తదితరాలు అందిస్తారు. వివిధ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. జాతీయస్థాయి స్కిల్ ఇండియా సర్టిఫికెట్ అందిస్తున్నారు. కోర్సులో చేరిన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులు నైపుణ్యాలు నేర్పిస్తారు. శిక్షణలో 90 రోజులు తరగతి గదిలో, 30 రోజులు క్షేత్రస్థాయిలో మెలకువలను నేర్పుతారు. పరిశ్రమల సందర్శనకు సైతం తీసుకెళ్తారు. భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయడంతోపాటు కౌన్సెలింగ్ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు విశాఖతోపాటు తిరుపతిలోని శ్రీసిటీ, పుణె తదితర నగరాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఆసక్తిగా కోర్సు ముగించిన అభ్యర్థికి కచ్చితంగా ఉద్యోగం చూపిస్తున్నాం. ఒక్కో విద్యార్థికి కోర్సు ఆధారంగా రూ.36,000 నుంచి రూ.64,000 వరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. శిక్షణ వ్యవధి కనీసం 90 రోజుల వరకూ ఉంటుంది.

# చంద్రబాబు రాంగ్ ట్రాక్‌లో వెళ్తున్నారు

**- అరటి, టమోటా, వరి పంటలు సాగుచేసిన రైతులు దివాళ తీస్తుంటే చంద్రబాబు మోడీ భజన చేస్తున్నాడు: సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ**



**అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాంగ్ రూట్లో వెళ్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. అడవులను కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు నక్సలైట్లను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని, అరటి, వరి, టమోటా, తదితర పంటలను సాగు చేసిన రైతులు దివాలా తీస్తుంటే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీ భజన చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. శనివారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. స్వాతంత్రం తర్వాత వచ్చిన ప్రధాన మంత్రులందరూ కలిసి దేశాన్ని అభివృద్ధి చేయడానికి 55 లక్షల కోట్లు అప్పులు చేస్తే 11 ఏళ్ల కిందట అధికారం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2వందల లక్షల కోట్లకు అప్పు సమకూర్చాడని మండిపడ్డారు. భారత్ ఎలిగిపోతుందంటూ బిజెపి దాని అనుబంధ సంస్థలు సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు 11 ఏళ్ల మోడీ పాలనంత ఏం సాధించిందో చెప్పుకోలేని దీనావస్థలో ఉన్నారన్నారు. రూపాయి విలువ నానాటికి దిగజారి పోతుంటే దేశ ప్రగతి ఎలా సాధిస్తుందని ప్రశ్నించారు. ధరలు మండిపోతున్న నిరుద్యోగ యువతీ యువకులు దీనావస్థలో ఉన్న రైతులకు కనీస మద్దతు ధర లభించకుండా నష్టాల పాలవుతున్న రైతుల గోడు వింటుంటే బాదేస్తుందుదన్నారు. మైనార్టీలపై రోజు దాడులు జరుగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆందోళన చెందారు. పుట్టపర్తిలో సినీనటి ఐశ్వర్యరాయ్ మానవత్వం అన్ని కులాలు సమానత్వంపై మాట్లాడితే బిజెపి దాని అనుబంధ సంస్థలు ట్రోల్ చేయడం సిగ్గు చేటన్నారు. సినీ దర్శకుడు రాజమౌళిని సైతం సోషల్ మీడియాలో టోల్ చేయడం ఖండించదగిన విషయం అన్నారు. అడవులను కార్పోరేట్ శక్తులకు అప్పగించడానికి నక్సల్స్‌ను హత్యలు చేస్తున్నారని, ఈ కోవలోనే హిడ్మని చంపేశారని ఆవేదన చెందారు. రామరాజ్యం కాకుండా రావణ రాజ్యంగా మారిపోయిందని ప్రజాతంత్ర వాదులంతా నక్సల్స్‌ను చంపడాన్ని ఖండించాలన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వాలు చర్చలకు పిలిచి ఎన్కౌంటర్లు చేయడం బాధాకరమన్నారు. రైతులు ఎక్కడ సుభిచితంగా ఉన్నారో చెప్పండి రైతులు ఎక్కడ సుభిక్షంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు. అరటి రైతులు మామిడి, టమోటా, ఉల్లి, వరి ధాన్యం పండించే రైతులు దివాలా తీస్తుంటే చంద్రబాబు నాయుడు మోడీ భజన చేస్తున్నారని మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ కార్మికులను పనిచేయడం లేదని చంద్రబాబు మాట్లాడటం బాగాలేదన్నారు. రాంగ్ ట్రాక్‌లో వెళ్తూ పాలన సాగిస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అనంతపురం కార్పొరేషన్‌లో దోచుకుంటున్న టిడిపి నేతలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ..అనంతపురం నగర మునిసిపల్ కార్పొరేషన్ అధికార పార్టీ నాయకులకు దోచుకొనేందుకు అడ్డాగా మారిందని, అభివృద్ధి చేయకుండా అధికారులు, అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నాయకులపై జగదీష్ మండిపడ్డారు.

# సీడాప్ ఆధ్వర్యంలో త్వరలో డిడియూజికెవై 2.0 శిక్షణా కార్యక్రమాలు

**విజయవాడ, 23,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ నిరుద్యోగ యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్ష ఆరోగ్యం, ఆటోమొబైల్, లాజిస్టిక్స్, హాస్పటాలిటీ, ఎలక్ట్రానిక్స్ సహా ప్రధాన రంగాల్లో శిక్షణ 3 నెలలపాటు ఉచిత శిక్షణ మరియు హాస్టల్ వసతి, శిక్షణ అనంతరం ఉద్యోగాల కల్పన ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలతో విస్తృత సమావేశం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్)మరిన్ని చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో గ్రామీణ యువతకు మార్కెట్ డిమాండ్ కు తగినట్టు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడమే సీడాప్ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా సీడాప్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న డీడీయూ జీకేవై 2.0 కార్యక్రమం ద్వారా 15,000 గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

# తెనాలి ట్యాంక్ బండ్‌పై గౌతులచ్చన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

**- బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు వినతి**

**గుంటూరు, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులురైతు బాంధవుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, కీ.శే.డా:సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు విగ్రహాన్ని తెనాలి ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు శనివారం తెనాలిలోని పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో పలువురు బీసీ నేతలతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యమాల నిప్పు కణిక లచ్చన్న 17 ఏండ్ల ప్రాయంలోనే స్వాతంత్రోద్యమంలో దుమికిన యువకిశోరమన్నారు. 1930లో మహాత్మా గాంధీ పిలుపునందుకొని ఉప్పు సత్యాగ్రహాన్ని,1932లో శాసనోల్లంఘన ఉద్యమం తో పాటు, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమాలలోనూ, 1942 క్విట్ ఇండియా ఉద్యమాలలోనూ వారు చురుకుగా పాల్గొన్నారన్నారు. హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు పాడిస్తూ,వారికి ఆలయ ప్రవేశం కల్పించి అంటరానితనం నిర్మూలన చేసి చూపించారన్నారు. జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి,పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను ఆనాడే గుర్తించి పోరాడిన యోధుడు వారన్నారు. బడుగుల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న తన గీత కార్మిక వర్గాల ఐక్యతను చాటుతూ గౌడ జాతిబీసీ బిడ్డల అభివృద్ధి కోసం వారు ఎనలేని సేవలు అందించారన్నారు. బడుగుల ఆరాధ్య దైవమైన డా.సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని ప్రభుత్వ వర్గాలకు శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుర్రా శ్రీను, తుళ్లూరు శ్రీనివాసరావు,కేసన స్వాములు,సిహెచ్. సురేష్, పి.అయ్యప్ప,బి.సురేష్,సిహెచ్. పసి,మన్యం సాయి పలువురు బీసీ నాయకులు.



మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చిత్రం

# బులియన్ మర్చంట్ శ్రీరాం సుబ్బారావు-సూర్యకాంతం దంపతులకు స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు ప్రదానం

**జగ్గయ్యపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు-సూర్యాకాంతం (సునీత) దంపతులు స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు సాధించారు. 75 సంవత్సరాలకు పైబడి బంగారపు ఆభరణాల వ్యాపారం కొనసాగిస్తున్న శ్రీరాం విశ్వనాథం సన్స్ శ్రీరాం సుబ్బారావు జ్యూయలరీ షోరూమ్ అధినేత సుబ్బారావు-సునీత దంపతులను ఏపి జెన్ అండ్ జ్యూవెలరీ ఫెయిర్, ఏపి బులియన్ మర్చంట్ అసోసియేషన్ సంయుక్తంగా శుక్రవారం రాత్రి విజయవాడ నోవాటెల్ హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సభలో ఈ ప్రత్యేక పురస్కారం ప్రధానంచేశారు. రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్‌కుమార్, చీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్‌జైన్, యునైటెడ్ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ సాయి చైతన్య, జిల్లా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశ్వరరావు, స్థానిక షరాబు వర్తక సంఘ ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మల్లిఖార్జునరావు సుబ్బారావు దంపతులను ఘనంగా సత్కరించారు. శ్రీరాం సుబ్బారావు తాత శ్రీరాం రాజగోపాల్, తండ్రి విశ్వనాథం, మూడో తరంలో సుబ్బారావు బంగారం వ్యాపారంలో నాణ్యత మన్నికలతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక గుర్తింపు పొందివున్నారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాడేపల్లి సోమేశ్వరరావు, ప్రతినిధులు తుమ్మేపల్లి నరేంద్రరావు ఉన్నారు.



స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు స్వీకరిస్తున్న జగ్గయ్యపేట బులియన్ వ్యాపారి శ్రీరాం సుబ్బారావు-సూర్యాకాంతం దంపతులు.

## మహిళల కబడ్డీ వరల్డ్ కప్..

# సెమీ ఫైనల్స్‌కు భారత్

### బంగ్లాదేశ్‌పై 16-51తో గెలుపు




**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించడానికి భారత్ 4/4 విజయాలతో లీగ్ దశను పూర్తి చేసింది. మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో భారత్ తమ చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను 51-16 తేడాతో ఓడించి లీగ్‌దశ రికార్డుతో సెమీఫైనల్‌కు చేరుకుంది. తద్వారా వారి అజేయ విజయాన్ని నాలుగుకు పెంచుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ అన్ని మ్యాచ్‌లలో పూర్తి నియంత్రణను కొనసాగించింది. దీంతో ఈ నెల 23న ఢాకాలోని షహీద్ సుహ్రావర్దీ ఇండోర్ స్టేడియంలో తమ సెమీఫైనల్ ఆడతారు. జర్మనీపై 63-22 తేడాతో విజయం సాధించిన తర్వాత భారత్ ఇప్పటికే అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో థాయిలాండ్ (65-20), ఉగాండా (72-15)పై మునుపటి విజయాలు సహా ఆధిపత్యాన్ని సంపాదించింది. ఆతిథ్య బంగ్లాదేశ్‌పై భారత్ తాజా విజయం టోర్నమెంట్‌లో అత్యంత స్థిరమైన, క్లినికల్ జట్టుగా స్థానాన్ని బలోపేతం చేసింది. ఈ ఫలితంతో, భారత్ 12 పాయింట్లు మరియు పోటీలో అత్యధిక పాయింట్ల తేడాతో గ్రూప్ దశను ముగించింది. బంగ్లాదేశ్, థాయిలాండ్, ఉగాండా, జర్మనీలను అధిగమించి పూల్ ఎ లో అగ్రస్థానంలో నిలిచారు. ఇదే జోరుతో 2012లో తొలిసారి గెలిచిన కిరీటాన్ని తిరిగి కాపాడుకోవడానికి ఒక అడుగు దగ్గరగా వెళ్లాలనే లక్ష్యంతో భారత్ జట్టు ఇప్పుడు నాకౌట్ దశకు సిద్ధమవుతోంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 బ్యాడ్మింటన్ టోర్నీలో చౌ టియన్ చెన్‌ను ఓడించి లక్ష్య సేన్ ఫైనల్‌కు చేరుకున్నాడు. సిడ్నీలో శనివారం జరిగిన ఈ ఓపెన్ సూపర్ 500 పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత షట్లర్ లక్ష్య, చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 6వ ర్యాంకర్ చౌ టియెన్ చెన్‌పై మూడు గేమ్‌ల విజయంతో దూసుకెళ్లాడు. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత అయిన లక్ష్య ప్రారంభ ఆటలో ఎదురైన ఎదురుదెబ్బ నుండి కోలుకుని అద్భుత ప్రదర్శనతో 86 నిమిషాల సెమీఫైనల్లో రెండవ సీడ్‌ను 17-21, 24-22, 21-16 తేడాతో ఓడించాడు. ఈ ఏడాది ప్రారంభంలో హాంకాంగ్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్న 24 ఏళ్ల ఈ యువకుడు ఈ సీజన్‌లో ఇంకా టైటిల్ గెలవలేదు. ఈ నెల 23న జరిగే సమ్మిట్ పోరులో జపాన్‌కు చెందిన యుషి తనకా లేదా చైనీస్ తైపీకి చెందిన ఐదవ సీడ్ లిన్ చున్‌యితో తలపడనున్నాడు. లక్ష్య స్థిరమైన ఆట ఆట మధ్యలో విరామంలో అతనికి 11-6 ఆధిక్యాన్ని సంపాదించిపెట్టింది. తదుపరి 19-15 వద్ద ఇద్దరూ 44షాట్ల ర్యాలీని ఆడారు. లక్ష్య తన డిఫెన్సివ్ గ్రిట్‌ను అసాధారణమైన సేవ్‌లతో ప్రదర్శించి పాయింట్‌ను స్మాష్‌తో ముగించాడు. చెన్ చేసిన సర్వీస్ లోపం లక్ష్యను 17-9కి చేర్చడంతో పాటు, ఎనిమిది మ్యాచ్ పాయింట్లను సంపాదించిపెట్టింది. చెన్ నాలుగు సేవ్ చేసాడు కానీ చివరికి షటిల్‌ను గోల్ గా మార్చాడు, లక్ష్య అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాడు.




## ఇండియన్ ఓపెన్ టైటిల్..

# ఫైనల్స్‌లో అనహాత్, జోష్నా ఢీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ 2025, ఆల్ ఇండియా ఫైనల్స్‌లో భారత్ స్క్వాష్ దిగ్గజాలు జోష్నా చినప్పతో అనాహత్ సింగ్ తలపడనున్నారు. అనహాత్, జోష్నా ఫైనల్‌కు చేరుకోవడంతో ఇండియన్ ఓపెన్-2025లో మహిళల టైటిల్‌ను భారత్ ఖాయం చేసుకుంది. పిఎస్ఎ కాంస్య ఈవెంట్ ఇప్పుడు దేశంలోని వర్ధమాన స్టార్, అత్యంత అనుభవజ్ఞురాల మధ్య పోరో జరగనుంది. టోర్నమెంట్‌లో టాప్ సీడ్ అనహాత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. జర్మనీకి చెందిన కాటెరినా టైకోవాపై క్వార్టర్ ఫైనల్ విజయాన్ని సాధించి సెమీఫైనల్స్‌లో మరో అద్భుతమైన ప్రదర్శనతో టైటిల్ రౌండ్‌కు చేరుకుంది. 16 ఏళ్ల ఈ అమ్మాయి ఈ వారమంతా అద్భుతమైన ఫామ్‌లో ఉంది, ప్రత్యర్థులను అధిగమించడానికి, ఆమె మ్యాచ్‌లలో కనీస పాయింట్లను కోల్పోవడానికి తన వేగం మరియు ఖచ్చితత్వాన్ని ఉపయోగించింది. డ్రాకు వ్యతిరేక దిశలో, అనుభవజ్ఞురాలు జోష్నా చిన్నప్ప ఫైనల్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి మరో క్లినికల్ ప్రదర్శన ఇచ్చింది. మాజీ ప్రపంచ టాప్10 క్రీడాకారిణి, గతంలో క్వార్టర్ ఫైనల్స్‌లో స్పెయిన్‌కు చెందిన సోఫియా మాటియోస్‌ను ఓడించింది. ఆమె కెరీర్‌లో చివరిలో మరొక పిఎస్ఎ టైటిల్‌ను లక్ష ్యంగా చేసుకుంటున్నందున సెమీఫైనల్ విజయం పట్టుదల, స్థిరత్వంతో సాధించింది. ఇక పురుషుల ఈవెంట్‌లో, భారత్‌కు చెందిన రమిత్ టాండన్ క్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్ యూసఫ్ సోలిమాన్‌ను ఐదు గేమ్‌లకు ఓడించి సెమీఫైనల్ బెర్తును తృటిలో కోల్పోయాడు. చివరికి సోలిమాన్ 11-5, 9-11, 3-11, 11-3, 11-5 తేడాతో విజయం సాధించి తన టైటిల్ బిడ్‌ను సజీవంగా ఉంచుకున్నాడు. మహిళల ఫైనల్ ఇప్పుడు అఖిల భారత పోటీగా నిర్ధారించబడినందున, ఇండోర్‌లో అందరి దృష్టి ఈ నెల 23న జరిగే పోరుపైకి మళ్లింది.

# సౌతాఫ్రికా వన్డేకు రోహిత్, కోహ్లీ రీ ఎంట్రీ

### శుభ్‌మన్, పాండ్యా ఔట్.. శ్రేయస్ డౌట్



**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ నెల 26న గౌహతిలో రెండో టెస్ట్ ముగియనుండగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే అంటే ఈ నెల 30న రాంచీ వేదికగా తొలి వన్డే జరగనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది. ఈ సిరీస్ ద్వారా టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి వన్డే జట్టులోకి అడుగుపెట్టనున్నారు. ఆసియా కప్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. గాయం నుంచి కోలుకున్నప్పటికీ, నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోనున్నాడు. అలాగే ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకునే మరొకరికి కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించేందుకు సిద్ధమైంది. ఈ అవకాశం మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అప్పగించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఇక వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా గాయంతో దూరమవడంతో రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. మరోపక్క రాబోయే టీ20 సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ వన్డేల నుంచి విశ్రాంతినివ్వనున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియాలో పేసర్లుగా సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణ రేసులో ఉండగా, స్పిన్నర్లుగా కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కొనసాగే అవకాశం ఉంది. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్, బ్యాకప్‌గా రిషభ్ పంత్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

అంచనా జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.

# రెండో టెస్టు తొలి రోజు భారత్‌పై ఆధిక్యంలో దక్షిణాఫ్రికా





**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆటలో దక్షిణాఫ్రికా పై చేయి సాధించింది. మొదటి రోజు ఆటముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 247 పరుగులు చేసింఇ. ప్రస్తుతం క్రీజులో ముత్తుస్వావి (25), వెర్రిన్ (1) ఉన్నారు. శనివారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రొటీస్ జట్టుకు ఓపెనర్లు మార్క్రమ్ (38), రికెల్టన్ (35) శుభారంభాన్ని అందించారు. బ్యాటర్లకు అనుకూలంగా ఉండే విధంగా పిచ్ తయారు చేయడంతో తొలి వికెట్‌ను సాధించేందుకు టీమిండియా బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. జస్ప్రిత్ బుమ్రా అద్భుతమైన బంతితో మార్క్రమ్‌ను ఔట్ చేయడంతో భారత్‌కు తొలి వికెట్ లభించింది. అనంతరం ట్రిస్టన్ స్టబ్స్ (49), కెప్టెన్ టెంబా బవుమా (41) నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను నడిపించారు. అయితే రెండో సెషన్‌లో మాత్రం భారత్ బౌలర్లు పుంజుకున్నారు. ముఖ్యంగా స్పిన్నర్లు కీలక వికెట్లు పడగొట్టారు. రికెల్టన్, స్టబ్స్, ముల్డర్‌లను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు పంపగా, బవుమాను జడ్డూ బోలాత కొట్టించాడు. భారత్ బౌలర్లలో ఇప్పటి వరకూ కుల్దీప్ మూడు వికెట్లు పడగొట్టగా, బుమ్రా, సిరాజ్, జడేజా తలో వికెట్ దక్కించుకున్నారు.



## యాషెస్ సిరీస్:

# ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్ 2025-26ను ఆస్ట్రేలియా ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా శనివారం జరిగిన తొలి టెస్టులో 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఆసిస్ చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యాన్ని కంగారులు కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించారు. లక్ష్య ఛేదనలో టీ20 తరహాలో బ్యాటింగ్ చేసిన ఆసిస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కేవలం 69 బంతుల్లో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 83 బంతులు ఎదుర్కొన్న హెడ్ 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123 పరుగులు చేశాడు. అతడితో పాటు మార్నస్ లబుషేన్ (51) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. కాగా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఇంగ్లండ్ బ్యాటర్లు తీవ్ర నిరాశపరిచారు. ఆసిస్ స్పీడ్ స్టార్ మిచెల్ స్టార్క్ (7) వికెట్లు ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలిన స్టోక్స్ సేన, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే తీరును కనబరిచింది. బోలాండ్, స్టార్క్, డాకెట్‌లు నిప్పులు చెలరేగడంతో ఇంగ్లండ్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి ఆసిస్ ముందు 205 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ ఉంచింది. అయితే తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌లో విఫలమైన ఆసిస్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసిస్ కేవలం 132 పరుగులు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను ఓడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14